


అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శుక్రవారం 14 ఏప్రిల్ 2023




































































పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ఏప్రిల్ 18 ప్రపంచ వారసత్వ దినోత్సవం ఉత్సవాల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రామప్ప దేవాలయ ప్రాంగణంలో ప్రపంచ వారసత్వ ఉత్సవాలు జరుగనున్న నేపథ్యంలో ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డీ అశోక్‌కుమార్‌తో కలసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఇలా త్రిపాఠి మాట్లాడారు. హ్యాండ్ క్రాఫ్ట్ స్టాల్స్, వెజిటేరియన్ స్టాల్స్ ఏర్పాటుకు సన్నద్ధం కావాలని ఆదేశించారు. వీఐపీ, వివిఐపిల వాహనాల పార్కింగ్‌కు వేరువేరుగా బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాలంపేట, రామప్పదేవాలయ ప్రాంగణంలో శానిటేషన్ పనులు చేపట్టాలన్నారు. మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయుటకు ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించారు. వైద్యారోగశాఖ నేతృత్వంలో మెడికల్ క్యాంపు ఏర్పాటుతోపాటు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా అందుబాటులో ఫైర్ ఇంజన్ ఉంచాలన్నారు. ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఓ ప్రసూన రాణీ, డీఆర్డిఓ నాగ పద్మజ, డీఎంహెచ్ఓ అప్పయ్య, డీపీఓ వెంకయ్య, ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేష్, విద్యుత్‌శాఖ డీఈ నాగేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎండీ అబ్దుల్ రహీం, డీపీఆర్ఓ రఫిక్, తహసిల్దార్లు ఎం సత్యనారాయణ స్వామి, మంజుల, ఎంపీడీవో ఇక్బాల్ హుస్సేన్, ఎంటిఎస్ కుమారస్వామి, సీఐ రంజిత్ కుమార్, ఎస్సై తాహజోద్దీన్ పాల్గొన్నారు.



గ్రంథాలయాలు భావితరాలకు బాటలు వేస్తాయి : బుర్ర రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రంథాలయాలు భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి, 125 అడుగుల కాంస్య విగ్రహ ఏర్పాటు ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అంబేద్కర్ జీవితం -అంబేద్కర్ ఆశయాలు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగ రమేష్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పొందాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. బహుమతుల దాతలు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి, జీఎంఆర్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ గౌతమ్ రెడ్డికి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ కొలుగూరి సంజీవరావు, మాదాసి రమేష్, గ్రంథ పాలకులు చంద్రమౌళి, శారద, సిబ్బంది రాకేష్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

- జాగృతి మహిళా జిల్లా అధ్యక్షురాలు పుర్రి స్వరూప

నవతెలంగాణ -తాడ్వాయి



గ్రామాల అభివద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జాగృతి మహిళ జిల్లా అధ్యక్షురాలు, తొలి, మలి దశ ఉద్యమ నాయకురాలు పుర్రి స్వరూప అన్నారు. గురువారం పుర్రి స్వరూప విలేకర్లతో మాట్లాడుతూ ఎనిమిదేళ్లలో, గత నలభై ఏళ్లలో జరగని అభివృద్ధి చేసి చూపామన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తుందన్నా రు. సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు, రైతుబంధు, రైతు బీమా, దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత బంధు మొదలైన సంక్షేమ పథకాలు దేశంలోని ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ ప్రభంజనమే సాగుతుందని, మళ్లీ అధికారం లోకి వస్తుందని ఆకాంక్షించారు.



జెడ్పీ చైర్మెన్ రూ.5లక్షల విరాళం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాళేశ్వర నిత్య అన్నదాన సత్రానికి పెద్దపెల్లి జిల్లా జడ్పీ చైర్మెన్ పుట్ట మధు మొదటి విడతగా 5 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. గురువారం ఆయనను మున్నూరు కాపు సంఘం మండలం అధ్యక్షుడు సాగర్ల రాజు సన్మానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మదన్న నిత్యాన్నదాన సత్రానికి గౌరవ అధ్యక్షులుగా ఉన్నందుకు సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు జక్కు రాకేష్, మున్నూరు కాపు కుల పెద్దలు పోతా వెంకటస్వామి, సర్పంచ్ శ్రీపతి బాపు, టౌన్ ప్రెసిడెంట్ రాకేష్ కారంగుల బాబురావు, తిప్పిరి రవి, మంథని నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, చల్లా తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ యూత్ ప్రెసిడెంట్ గ్రంథాలయం డైరెక్టర్ మహేష్, జవ్వాజి తిరుపతి, సూరారం సర్పంచ్ రేవల్లి రాజశేఖర్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-గణపురం

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు ఆగవని టీఎస్ పిఈ జేఏసీ చైర్మన్ జి సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్ రావు హెచ్చరించారు. గురువారం మండలంలోని ఏఎస్ఆర్ గార్డెన్ లో విద్యుత్ ఉద్యోగుల ఎనిమిదవ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి భారీ ఎత్తున ఉ ద్యోగులు, కార్మికులు, ఆర్టిజన్స్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యుత్ ఉద్యోగులకు సంబంధించిన వేతన సవరణ 2022. 1999 నుండి 2024 వరకు నియమితులైన ఉద్యోగులకు అమలు చేస్తున్నట్లుగా పాత పెన్షన్ అమలు చేయాలని ఆర్టిజన్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. విద్యుత్తు ఉద్యోగులకు రావాల్సిన వేతన సవరణ గత సం వత్సర కాలంగా అమలు చేయకపోవడం విచారకరమ న్నారు. 1999, 2004 వరకు నియమతులైన విద్యుత్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాల న్నారు. ఆర్టిజన్ కార్మికులను కూడా పిఆర్సి లో కొంత ఎక్కువ ఫిట్మెంట్ ప్రకటించి ఆదుకోవాలన్నారు. అలవెన్స్ మెడికల్ పాలసీ విద్యుత్తు ఉద్యోగుల మాదిరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం పిలిస్తే తాము చర్చలకు సిద్ధమని తెలిపారు. ఈ సమావేశంలో సుధీర్. శ్రీధర్, శ్రీనివాస్, అనిల్ కుమార్, రాధాకృష్ణ, ఆనందం సదానందం, శేషు కుమార్, అంజయ్య, సురేష్, సంతోష్. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్(సిసిపిఎల్) జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. సీసీపీఎల్ నిర్వహణ అధ్యక్షుడు చింతల మహేందర్ ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను సందర్శించి ఇరుజట్లకు టాస్ వేసి, బ్యాటింగ్ చేసి క్రీడను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా జాగ్రత్తలు పాటించి క్రీడలు ఆడాలన్నారు. టోర్నమెంట్ నిర్వహిస్తున్న సిసిపిఎల్ నిర్వహణ కమిటీని అభినందించారు. ఎంపీపీ దావు వినోద, జడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, నిర్వాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం

చిట్యాల : తెలంగాణ ప్రాంత పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి వరమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి సంబంధించిన 34 మంది లబ్దిదారులకు రూ.34లక్షల కల్యాణ లక్ష్మీ, షాధి ముబారక్ చెక్కులను 10 మంది లబ్దిదారులకు రూ. 361000 విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కల్యాణ లక్ష్మీ అందిస్తున్నారన్నారు. సంక్షేమ విషయంలో పార్టీలకతీతంగా కులమత బేధాలకు అతీతంగా అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఎంపీపీ, వినోద వీరారెడ్డి జడ్పీటీసీ గొర్రె సాగర్,సొసైటీ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు పూర్ణచంద్ర రావు, ఎంపీటీసీ పద్మా నరేందర్ లు,అధికారులు,మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

టేకుమట్ల : ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో గురువారం ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేపట్టారు. ఎమ్మెల్యే హాజరై మండలంలోని వివిధ గ్రామాల 33 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.32 లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో ఇంకా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా ఉంచాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అన్నారు. జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, తాసిల్దార్ రామారావు, ఎంపీడీవో అనిత, వైస్ ఎంపీపీ ఐలయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బడుగుబలహీన వర్గాల ఆశయ జ్యోతి శ్రీపాదరావు

- కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు





బడుగు,బలహీన వర్గాల ఆశయ జ్యోతి శ్రీపాదరావు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం మండలంలోని కొయ్యూర్, వల్లేంకుంట గ్రామాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 26వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్ హాజరై శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచి మాట్లాడారు. మంథని నియోజకవర్గానికి దుద్దిళ్ల శ్రీపాదరావు చేసిన అభివృద్ధి ప్రజల్లో చిరస్మరణీ యంగా నిలిచిపోయాయని కొనియాడారు. ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య,తిరుపతి రావు, రమేష్ రెడ్డి, సర్పంచ్‌లు రమేష్, స్వరూప బాపు, మహిళ అధ్యక్షురాలు రాజమ్మ, నాయకులు భోగే మల్లయ్య చిగురు సది పాల్గొన్నారు.

మహదేవపూర్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా మహదేవపూర్ మండలం లోని శ్రీపాద రావు విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాబోద్దీన్ అధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేశారు.. పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, జడ్పిటిసి గుడాల అరుణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలాస్ రావ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్, ఎంపీపీ కుర్సం బుచ్చక్క, ఎంపిటీసీ ఆకుతోట సుధాకర్, కుదురుపల్లి సర్పంచ్ కోటలక్ష్మీ సమ్మయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి, ఎస్టీ సెల్ అధ్యక్షులు పిట్టల చంద్రమౌళి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వామన్ రావు,శ్రీనివాస్ రెడ్డి, రామ్ మోహన్ రావు, హబీబ్ ఖాన్, శివరాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

జెడ్పీటీసీ ఆధ్వర్యంలో

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రధాని కూడలి వద్ద శ్రీపాదరావు విగ్రహానికి గురువారం జెడ్పిటిసి గుడాల అరుణశ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలమాలేసి నివాళులర్పించారు. శ్రీపాదరావు ప్రజలకుఎనలేని సేవలు చేశారని కొనియాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటరాజబాబు, మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలాస్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కటకం అశోక్, ఎంపీపీ బుచ్చక్క, ఎంపీటీసీ సుధాకర్ పాల్గొన్నారు.



భద్రత చెక్కును ఎస్పీ పంపిణీ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా పోలీస్ ఆర్మ్ రిజర్వ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ (ఏఆర్ హెచ్సి 1995,424)గా విధులు నిర్వహిస్తు అనారోగ్య కారణంగా పులిగిల్ల యాదగిరి మృతి చెందాడు. గురువారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం చేతుల మీదుగా రూ.3,85,510 భద్రతా చెక్కును పులిగిల్ల యాదగిరి భార్య నిర్మల వారి అబ్బాయికి అందజేశారు. ఓఎస్డి ములుగు, భూపాలపల్లి అశోక్ కుమార్, ఏటూరునాగారం ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ- కాటారం

బీఆర్ఎస్ లోకి వలసలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు. కాటారం మండలం దేవరంపల్లి గ్రామ పంచాయతీలో ఎంపీటీసీ బండం రాజమణి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సుమారు 100 మంది బీఆర్ఎస్ ఇన్చార్జి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సమక్షంలో చేరారు. వారికి పుట్ట మధు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్, మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, రైతు బంధు అధ్యక్షుడు కుడుదుల రాజ బాపు నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు బూపెల్లి రాజు, సబ్ డివిజన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంఛార్జి వంగల రాజేంద్ర చారి, మహిళ అధ్యక్షురాలు ఎలుబాక సుజాత, ఎస్సీ సెల్ నియోజక వర్గ అధ్యక్షుడు పంతకాని సడవలి, ఎంపీటీసీ బాసాని రవి , మహిళ సీనియర్ నాయకురాలు శ్రీలక్ష్మి చౌదరి, అర్చన, గంధం రాజేంద్ర ప్రసాద్, యూత్ అధ్యక్షుడు చల్ల లక్ష్మణ్, గ్రామ శాఖ మహిళ అధ్యక్షురాలు సమ్మక్క, నాయకులు పాల్గొన్నారు.



29, 30న మహాసభలు : రజకవృత్తిదారుల సంఘం

నవతెలంగాణ - నర్మెట్ట

ఏప్రిల్ 29, 30న జనగామ వైష్ణవి గార్డెన్స్ లో నిర్వహించే రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య కోరారు. గురువారం కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయనర మాట్లాడారు. రజక బంధు ఏర్పాటు చేయాలన,.రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. రజక వృత్తిదారులకు రూ.5 లక్షల రుణాలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన రజకులకు పెన్షన్ అందించాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి ఏదునూరి మదార్, నర్మెట్ట గ్రామ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం అంజయ్య, నాయకులు ప్రజ్ఞాపురం నరసింహులు, మల్లయ్య, శ్రీనివాస్, మల్లేష్, నర్సింలు, కనకయ్య, రాములు, రమేష్ పాల్గొన్నారు.

కామన్‌పల్లి గ్రామంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-పలిమెల

కమ్యునిటీ కాంటాక్ట్ లో భాగంగా పలిమెల మండలంలోని కామన్ పల్లి గ్రామంలో కార్డన్ సెర్చ్ ఎస్సై అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం చేపట్టారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై ఆయన మాట్లాడారు. మావోయిస్టుల దుశ్చర్యల గురించి వివరించారు. ప్రభుత్వ వ్యతిరేఖ కార్యక్రమాలు చేసే మావోయిస్టులకు సహకరించినా, ఆశ్రయం కల్పించినా నేరమని, కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఎండాకాల నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పనులకు వెళ్ళేవారు వడదెబ్బ తగలకుండా తగిన నీరు తీసుకుంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై2 శివకుమార్, సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

మానవ సంబంధాలను చాటి చెప్పిన బలగం

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని శంకరంపల్లి గ్రామంలో బుధవారం రాత్రి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనమైన బలగం సినిమాను ప్రదర్శించారు. ఈ సినిమా చూడడానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంగజాల అశోక్ మాట్లాడుతూ కుటుంబాల్లో ఆప్యాయత, ప్రేమానురాగాలు కరువైన నేటి రోజుల్లో బలగం సినిమా మానవ సంబంధాల్ని చాటి చెప్పిందని అన్నారు. మానవ సంబంధాలు నానాటికి దూరమవుతున్న తరుణంలో బలగం సినిమా ఆ విలువల్ని మళ్లీ గుర్తు చేసిందన్నారు. శంకరం పల్లి ప్రజలు భారీ సంఖ్యలో బలగం సినిమాను తిలకించడం పట్ల సర్పంచ్ అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు.

ఆక్రమిత డబల్ బెడ్ రూం ఇండ్లను కాళీ చేయించిన అధికారులు

నవతెలంగాణ - స్టేషన్ ఘన్ పూర్



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో దాదాపు 30 డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించారు. పలు అనివార్య కారణాల వల్ల వాటిని ఇప్పటివరకు పంపిణీ చెయ్యకపోవడంతో గ్రామంలోని కొందరూ పేద దళిత కుటుంబా లకు చెందిన వారు వారం కిందట వాటిని అక్రమిం చుకోని నివాసం ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకు న్న రెవెన్యూ అధికారులు పోలీసుల సహాయంతో ఆక్రమణకు గురైన డబుల్ బెడ్ రూం ఇండ్లను గురువారం అధికారులు ఖాళీ చేయించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పూల్ సింగ్ మాట్లాడుతూ ఈనెల 6న చివరి గ్రామసభ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు ఎంపిక చేసి, పంపిణీ జరిపేలోపే ఇండ్లలోకి రావడం సరైనది కాదని, ఉన్నటువంటి ఇండ్లకు అర్హత ఉన్న వారిని గుర్తించి, అన్యాయం జరగకుండా చూస్తామని పేర్కొన్నారు. ఎవరీ మాయమాటలు విన్నా అర్హులైన వారికి అన్యాయం జరిగే అవకాశం లేకపోలేదని అన్నారు. ఓపికతో ఎవరైతే అసలు లబ్ధిదారులు ఉంటారో, ఇలాంటి ముందస్తు పనులతో నిజమైన వారికి అన్యా యం జరిగే పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పటికైనా ఓపిక కలిగి తమకు సహకరిస్తే, త్వరితగతిన ఇండ్ల కేటాయింపు జరుగుతుందన్నారు. తక్షణమే ఇండ్లను ఖాళీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆలే రాఘవేందర్, హౌసింగ్ ఈఈ దామోదర రావు, ఆర్ఐ రవీందర్, ఎంపిటిసి వెంకటస్వామి, వార్డు సభ్యులు లింగస్వామి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ- ములుగు

అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, అసంపూర్తిగా ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం కాసిందేవి పెట్ సర్పంచ్ అహ్మద్ పాషా అధ్యక్షతన పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడారు. ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా ములుగు పట్టణానికి 500 డబుల్ బెడ్ రూములు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో 2016లో ములుగు పట్టణానిక 96 ఇండ్లు మంజూరు చేసినా పనులు పూర్తి కాలేదని అన్నారు. అందులో 36 ఇండ్లు మాత్రమే పూర్తయ్యాయన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని అరికట్టాలని అన్నారు. లేకుంటే కాంట్రాక్టర్ ని మర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు గండి కుమారస్వామి, శంకర్, వెంకటాపూర్ మాజీ వైస్ ప్రెసిడెంట్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు శనగరపు నరేష్, వీరు మద్దతుగా పాల్గొని అర్హులకు డబుల్ బెడ్ రూములు వచ్చేంతవరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు ముల్లుగోజు రత్న, శారద, ఝాన్సీ, విజయ, రాధా తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సౌకర్యాలు కల్పించాలి

- వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలలో ఇప్పటివరకు అరకొర వసతులతో నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగడానికి మంచినీరు వసతి సరిగ్గా లేదని కాలేజీలోని క్లాస్ రూమ్లు ఆవరణం శుభ్రతగా ఉండటం లేదని బాత్రూంలు శుభ్రపరచడం లేదని ఆరోపించారు. కళాశాల ఆవరణంలో బోర్లు ఏర్పాటు చేశారని కానీ వినియోగంలో లేవన్నారు. కళాశాల ప్రారంభించి ఏడేండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించలేదని ఆరోపించారు. కళాశాల సౌకర్యాలపై రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్, డీఈవో, స్పందించి సౌకర్యాలు కల్పించి అధ్యాపకులతో పాటు పూర్తి సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థులతో కలిసి, కలెక్టరేట్ ముట్టడితోపాటు ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడదామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కస్తూరి రమేష్, యూత్ అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నరేష్,ప్రోగ్రాం కమిటీ అధ్యక్షుడు క్రాంతి, మోహన్, రమేష్ ,ప్రసాద్, నరేందర్ ,పాల్గొన్నారు.



తెలంగాణ సాధన ఫలితాలు అందరికి అందాలి

- సామాజిక న్యాయ వేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి యాదవ్

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ సాధన ఫలితాలు ప్రతి కులానికి అందాలని సామాజిక న్యాయవేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరి రవి యాదవ్ అన్నారు. ములుగు మండలం రామయ్యపల్లి గ్రామంలో కోరే దేవేందర్ ఆధ్వర్యంలో గురువారం సామాజికన్యాయ వేదిక ములుగు జిల్లా సదస్సు కరపత్రా లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధన కోసం సకల జనులు ఉద్యమంలో పాల్గొని పోరాటం చేశారన, కానీ కొన్ని కులాలే ఎక్కువ లబ్ది పొందాయన్నారు. లబ్ది పొందని కులాల వారికి కూడా సామాజిక న్యాయం జరిగేలా పోరాటం చేయాలన్నారు. సామాజిక న్యాయవేదిక లో చేరి ఆర్థిక, రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందేలా ఫెడరేషన్ ఏర్పాటుకు నిధులు మంజూరుకు పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ రియాజ్ ఎట్టి స్వామి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మహిమగల తల్లి కారుకొండ సడాలమ్మ

- జెడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని భూపతిపూర్, అన్నారం గ్రామాల్లో జరుగు ఆదివాసీ ఇలవేల్పు అయిన కారుకొండ సడాలమ్మ జాతరకు ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి హాజరయ్యారు. సాంప్రదాయ, ఆదివాసి గిరిజన నృత్యాలతో స్థానిక భక్త జనంతో కలిసి అమ్మవారిని సాదరంగా గద్దెల వద్దకు తీసుక వచ్చారు. అనంతరం వన దేవతను దర్శించుకున్న జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి మాట్లాడుతూ మహిమ గల తల్లి కారుకొండ సడాలమ్మ అని, రానున్న రోజుల్లో ఈ జాతరకు ప్రభుత్వ గుర్తింపు లభించే విధంగా ప్రయత్నిస్తానని అన్నారు. ఆమె వెంట తాడ్వాయి మండల యువజన విభాగం అధ్యక్షుడు సురేష్, పుజారులు ఎట్టి ప్రకాష్, ఎట్టి మహేష్, ఎట్టి సమ్మయ్య, మాజీ సర్పంచ్ బడే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులు రోడ్లపై వడ్ల రాసులు పోయొద్దు : సీఐ

నవతెలంగాణ-కొడకండ్ల



యాసంగి సీజన్లో వరి పంట కోయగానే రైతులు రోడ్ల పై వడ్ల రాశులు పోయొద్దని రోడ్లపైన వడ్లను ఆరబెట్టొద్దని, అలా చేయడం వల్ల రోడ్డు ప్రమాదం జరిగే అవకాశాలున్నాయని, వడ్లు ఆరబోస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్, కొడకండ్ల ఎస్సై కొమురెల్లి అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ రైతులు వడ్లను రోడ్లపై పోయడం వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. పలువురు రైతులకు కౌన్సిలింగ్ చేశారు. ఎవరైనా సరే రోడ్ల పైన ధాన్యాన్ని ఆరబెట్టిన ధాన్యం కుప్పలు పోసిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
హనుమకొండ, వరంగల్
3
శుక్రవారం 14 ఏప్రిల్ 2023







విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన స్మశాన వాటిక, పల్లె ప్రకృతివనం, డంపింగ్‌యార్డ్, నర్సరీపనులను, గ్రామపంచా యతీల్లోని రికార్డులను గురువారం డీపీఓ కల్పన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పల్లె ప్రకృతి పనులను నిత్యం కొనసాగించాలని, వాటిపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లయ్య, ఎంపిఓ శ్రీధర్ రాజ్, కార్యదర్శి రాజేందర్ పాల్గొన్నారు.

చలివేద్రం ఏర్పాటు అభినందనీయం



నవతెలంగాణ-రాయపర్తి

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్సై బండారి రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో గుమ్మడవెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ చలివేద్రం ఏర్పాటు చేయగా ఎస్సై విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ప్రజలు దాహార్తిని తీర్చడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, పూర్ణోదయా మెడికల్ స్టోర్ శంకయ్య, ఆగ్రోస్ ఫర్టిలైజర్ నిర్వా కుడు మధుసూదన్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా చూడాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కాంటాలు, ప్యాడి క్లీనర్లు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రావద్దు అని, అధికారులు,సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. గురువారం ఐడిఓసిలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణిలతో కలిసి సంబంధిత సివిల్ సప్లై, డీఆర్‌డీఎ, డిస్ట్రిక్ కో-ఆపరేట్ ఆఫీస్, అగ్రికల్చర్, ఎఫ్‌సిఐ, మార్కెటింగ్ అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లతో యాసంగి ధాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభవాలను దష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యంవచ్చే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగా పాక్స్, ఐకేపీ ఆధ్వర్యంలో 164ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి కేంద్రంలో కావాల్సిన ఎలక్ట్రానిక్ కాంటాలు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని అన్నారు. గన్నీ సంచుల కొరత లేదని, మానిటరింగ్ చేసేందుకు సంబంధిత అధికారులను నియమించాలన్నారు. అధికారులు, సిబ్బంది సమిష్టిగా కలిసి పనిచేయాలని అన్నారు. రైతులకు ఏ రోజు కేంద్రానికి ధాన్యం తీసుకురావాలో టోకెన్లు జారీ చేయాలన్నారు. జిల్లాలోని బాయిల్డ్ రైస్‌మిల్లులకు దాన్యం తరలించేలా కొనుగోలు కేంద్రం నుంచి మిల్లులకు పంపే వెహికిల్స్‌కి జియో టాగింగ్ చేయాలన్నారు. టాబ్ ఎంట్రీలు పక్కాగా చేసేలా చూడాలన్నారు. ప్రతికొనుగోలు కేంద్రంలో షామియానా, మంచినీటి ఏర్పాట్లు తప్పని సరిగా చేయాలన్నారు. అనంతరం వరిపంటకు మద్దతుధర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లై మహేందర్, డిసిఎస్‌ఓ వసంతలక్ష్మి, ఎఫ్‌సీఎల్ డివిజనల్ మేనేజర్ ప్రకర్ వర్మా, డిపిఓ జగదీశ్వర్, డీ సివో నాగేశ్వరరావు, మార్కెటింగ్ అధికారి కే.సురేఖ, ఎఫ్‌సిఐ అధికారి, డి ఎల్ ఎంవో అనిల్‌కుమార్, అగ్రికల్చర్ అధికారి రవీందర్‌సింగ్, డీటిసిఎస్‌లు కృష్ణ, సత్యనారాయణ, రమేష్, సుమన్, డీఆర్‌డిఎ డీపీఎం ప్రకాష్, ఐకెపి,పాక్స్ అధికారులు, రైస్‌మిల్ అసోసియేషన్స్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వెన్నుదన్నుగా కేసీఆర్ సర్కారు



- నాడు ఎడారి భూములు నేడు సిరుల మగానులు
- ప్రతిగింజను కొనుగోలు చేస్తాం...
- సర్వ మతాలకు కేసీఆర్ సమాన అవకాశాలు
- రంజాన్ మాసం త్యాగానికి ప్రతిరూపం
- పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కారు వెన్నుదన్నుగా నిలుస్తుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం మండలకేంద్రంలో రైతు వేదిక వద్ద పీఏసీఎస్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి మంత్రి ప్రారంభించారు. తదుపరి ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం పంపిణీ చేసిన దుస్తులను ముస్లిం సోదరులకు అందచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వ్యవసాయరంగం అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ సాగునీటి కోసం 24 గంటలపాటు ఉచిత కరెంటు పెట్టుబడి సాయం కింద రైతుబంధు పథకం ద్వారా రెండు పంటలకు గాను ఎకరాకు రూ.10వేలు అందించే కార్యక్రమం రైతు బీమా పథకం ద్వారా వ్యవసాయ రైతులు మరణిస్తే రూ.5 లక్షల రూపాయల బీమా పథకం రైతులు పండించే ప్రతి పంటకు మద్దతుధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాల ద్వారా పంటలను కొనుగోలు చేసి రైతులకు కొండంత అండగా నికిస్తుంది అని పేర్కొన్నారు. గతంలో సాగునీరు లేక రైతులు ఇబ్బందులకు గురయ్యారు కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీడువారిన భూముల్లో సిరులు పండుతున్నాయని అన్నారు. ప్రతి వరి ధాన్యం గిజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను వచ్చే రైతులకు తాగునీరు, నిలువనీడ, టార్పాలిన్స్‌వంటి సౌకర్యాలు కల్పించాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీవత్స కోట, డిసిఓ సంజీవ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్, తహశీల్దార్ సత్యనారాయణ, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ రాంచందర్, నాయకులు బందెలా బాలరాజు, సుధాకర్, రాము, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం త్యాగానికి ప్రతిరూపం

రంజాన్ మాసం త్యాగానికి ప్రతిరూపం అని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. రంజాన్ మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు నూతన వస్త్రాలు అందజేయడం సంతోషకరమన్నారు. సర్వ మతాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సమాన అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఆర్థికపరమైన అభివద్ధిని అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. రాయపర్తి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు పెద్ద కొన్ని సంవత్సరాలుగా తనకు అండగా నిలవడం సంతోషకరమన్నారు. మండలంలో మసీదులను అభివద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

రాయపర్తి మండల కేంద్రంలో కబరిస్తాన్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండి నాయిమ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ నాయక్, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు మండల కోఆర్డినేటర్ సురేందర్ రావు, సదర్ సాహెబ్ లాయక్, భాషా మియా, అక్బర్, ఉస్మాన్, అన్వర్, అస్గర్, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమాలను జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాలోతు సాగర్



నవతెలంగాణ-వరంగల్

సామాజిక ఉద్యమాలను జయప్రదం చేయాలని సీ ఐటీయు జిల్లా అధ్యక్షుడు మాలోతు సాగర్ అన్నారు. వరంగల్ సీఐటీయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంజీఎం కూడలి నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు 10 కె వాక్ ఫర్ సోషల్ జస్టిస్ సామాజిక న్యాయం కోసం పాదయా త్రలు నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సీఐటియు జిల్లా అధ్యక్షుడు మాలోతిసాగర్ అధ్యక్షతన ఏవో శ్రీకాంత్‌కు సామాజిక పాదయాత్ర టీం వినతి పత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక న్యాయవారోత్సవాలు నిర్వహించబ డుతుందని, బీటీ రణదీవే, మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ మాసంలో ఘనంగా నిర్వహిస్తున్నమన్నారు. అందులో భాగంగానే 10 కె వాక్‌ను నిర్వహించామన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితులు, గిరిజనులు, మహిళలు, మైనా ర్టీలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, కుల వివక్షతకు వ్యతిరేకంగా కార్మికవర్గంపై బీజేపీదాడులు నిర్వహిస్తుందన్నారు. కార్మికవర్గం ఐక్యం కాకుండా దారిఅడ్డంగా ముళ్లకంచెలు వేసే విధం గా దోపిడి వర్గాలకు పెట్టుబడిదారుల ప్రయోజ నాల కోసం పాలకవర్గం కులం, మతం, ప్రాంతం, జాతి, భాష, లింగం లాంటి అంశాలను తీసుకొచ్చి కార్మిక వర్గ ఐక్యతను పాలకవర్గం విచ్ఛిన్నం చేస్తున్నదన్నారు. బీజేపీ నరేంద్ర మోడీ ప్రజా కార్మిక విధానాలకు వ్యతిరేకం గా పోరాడాలని అన్నారు.

ఆర్థిక పోరాటలతో పాటు సామాజిక అణిచివేత వివక్షతలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తేనే మతోన్మాద బీజేపీని ఓడించడం సాధ్యమవు తుందన్నారు. అందుకే సీఐటీయు శ్రేణులంతా ఈ పోరాటంలో సామాజిక ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మహబూబ్ పాషా, జన్ను ప్రకాష్, సహాయ కార్యదర్శి అక్కినపల్లి యాదగిరి, మీర్ షాజియా, రాధిక, గున్నాల ప్రభాకర్, ఓదేలు, అప్పాజీ వాణి, ఉపేందర్, యాకూబ్ పాషా, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నిరుద్యోగ మార్చ్ హాస్యాస్పదం

- విభజన హామీలు నెరవేర్చని కేంద్రాన్ని నిరుద్యోగులు నిలదీయాలి
- సీపీఐ ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశంలో చాడ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ అభివృద్ధిపట్టని బీజేపీ నాయకులు ఈ నెల 15న హనుమ కొండలో నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొం డ బాల సముద్రంలో గల సీపీఐ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ కార్యదర్శులు,ముఖ్య నాయకుల సమావేశం సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల 12 రోజుల పాటు విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ చేపట్టిన ప్రజాపోరు యాత్రలో పాల్గొన్న 200మంది నాయకులు,కార్యకర్తలకు ప్రశంసా పత్రం, మెమెంటోలను చాడ వెంకట్ రెడ్డి ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో చాడ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీపీఐ చేపట్టిన ప్రజాపోరు యాత్ర వల్లనే నేడుకేంద్రంలో, రాష్ట్రంలో విభజన హామీలపై చర్చ మొదలైందని అన్నారు. నేడుఅధికార, ప్రతిపక్ష పార్టీలు విభజన హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీ గురించి మాట్లాడే పరిస్థితి ఏర్పడిందని, ఆ క్రెడిట్ ఉమ్మడి వరంగల్ జిల్లా సిపిఐ దేనని అన్నారు. విభజన హామీలు నెరవేరితే ఈ ప్రాంత యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించేవని, తొమ్మిది ఏండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఏనాడూ వీటిపై స్పందించకుండా నిర్లక్ష్యం కనబరిచిందని అన్నారు.

ఏటా 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు ఆశ చూపిన నరేంద్ర మోడీ ఉన్న ఉద్యోగాలను తొలగించి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి తన మిత్రులైన కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారని విమర్శించారు. విభజన హామీలు నెరవేర్చని బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఏం ముఖం పెట్టుకొని నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ యువత బిజెపి నాయకుల మాటలకు మోస పోవద్దని, కులాలు, మతాల పేరుతో మనుషుల మధ్య విభేదాలు సృష్టిస్తూ, మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ప్రజాపోరు యాత్ర ను నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా సీపీఐ శ్రేణులు రానున్న రోజుల్లో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని కూడా చేపట్టి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటిగా వేలాది మందిని సమీకరించి భూ పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర ఉమ్మడి వరంగల్ జిల్లా సిపిఐ కి దక్కుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయ సారథి, నేదునూరి జ్యోతి, జిల్లాల కార్యదర్శులు మేకల రవి, కర్రె బిక్షపతి, సిహెచ్ రాజారెడ్డి, కొరిమి రాజ్‌కుమార్, తోట మల్లికార్జున రావు,జన సేవాదల్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దళితుల జీవితాల్లో వెలుగు నింపడమే మా లక్ష్యం

ఎమ్మార్పీఎస్ టిఎస్ అధ్యక్షులు రాజేష్ ఖన్నా



నవతెలంగాణ-హన్మకొండ

సమాజంలో ఎన్నో ఏళ్లుగా వెనుకబడి ఉన్న దళితుల జీవితాల్లో వెలుగు నింపడమే మా ప్రథమ లక్ష్యం అని ఎమ్మార్పీఎస్ టీస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఇళ్ళందుల రాజేశ్‌ఖన్నా అన్నారు. ఈ రోజు అంబేడ్కర్ జయంతి సందర్భంగా నవతెలంగాణతో ఆయన ముచ్చటించారు. ఖాజీపేట మండలం హన్మకొండ జిల్లాలో పుట్టి విద్యార్థి నుండి అనే ఉద్యమాల్లో పాల్గొని తెలంగాణ మలీ దశ ఉద్యమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా అనేక ఉద్యమాలు చేశానని తెలంగాణ వచ్చాక మందకష్ణ మాదిగ రాజకీయ పార్టీ స్థాపించి ఎమ్మార్పీఎస్ జెండాను పక్కనపెట్టడంతో దళితుల అభివృద్ధికి ఎమ్మార్పీఎస్ టియస్ స్థాపించి తెలంగాణ ఉద్యమంలో జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి కీలక పాత్ర పోషించిందని అన్నారు. డబ్బు చెప్పు పింఛన్ కోసం రాష్ట్రమంతటా పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. దళితులకు ఎంతో చేసామని చెబుతున్న ప్రభుత్వం ఎస్సీ కార్పోరేషన్‌కు సరైన నిధులు కేటాయించటం లేదని ఒక వేళ పేపర్ మీద కేటాయింపులు జరిగినా వాటి పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఇంకోవైపు ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఆరెళ్ళ కాలంలో ఏ నాడు దళితులు కోసం ఖర్చు చేయ లేదు. వేలకోట్ల నిధులను దారి మళ్లిస్తున్నారు. మాదిగలకు ప్రభుత్వంలో సరైన ప్రాతినిధ్యంలేదు. పదవులలో అవకాశాలు లేవు. బడ్జెట్ కేటాయింపులలో నిర్లక్ష్యం. కనుక మన హక్కులను మనం సాధించుకోవాలంటే పోరాడిక తప్పదు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, మరో వైపు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మన మీద దాడి ఏ విధంగా చూసిన దళితులే అన్యాయానికి గురవుతున్నారు. సమాజంలో దళితుల గౌరవానికి, రాజకీయ భాగస్వామ్యానికి దూరంగా ఉన్న దళితులు ఈ దేశ సంపదకు సృష్టికర్తలు. అలాంటి సృష్టికర్తలను అంటరానివాళ్ళుగా మార్చి సమాజానికి దూరం చేసింది కులవ్యవస్థ, ఇలాంటి అంతరాలు పోవాలనే లక్ష్యంతో దళితులలో ఆర్థిక పరిపుష్టిని పెంపొందించాలన్నారు.

దళిత బంధు పథకం మా పోరాట ఫలితమే

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు స్కీం తీసుకురావడానికి ప్రధాన కారణం మా పోరాటమే ఫలితమేనని అందుకే ఈ పథకాన్ని మేము స్వాగతించామని కాని ఇందులో చాలా లోపాలు ఉన్నాయని లబ్ధిదారులను రాజకీయలకు అతీతంగా ఎంపిక చేయాలని ఎమ్మెల్యేలు కాకుండా పూర్తిగా కలెక్టర్లకు పూర్తి బాధ్యత అప్పగించాలని డిమాండ్ చేశారు

రోడ్డుపై పసికందు మృతదేహం కలకలం



నవతెలంగాణ-మట్టెవాడ

రోజురోజుకు మనుషుల్లో మానవీయ విలువలు అడుగంటి పోతున్నాయి. మానవత్వం మచ్చుకైనా కనబడనటువంటి సంఘటనలు ఏదో ఒక చోట నిత్యకృత్యంలా తారస పడుతూనే ఉన్నాయి. అలాంటి సంఘటనే వరంగల్ నగరంలో కలకలం సృష్టించింది. సుమారుగా ఐదు, ఆరు నెలల పసికందు మృత దేహన్ని పేగు ముడితో సహా రోడ్డుపై విసిరి వేయడంతో గురువారం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మనసున్న మనుషులు ఇలా చేస్తారా ? అని చూపరులు ఆవేదన చెందారు. మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ములుగు రోడ్డు కు పోయే దారిలో ఉన్న గన్ను కృష్ణమూర్తికి చెందిన ఆసుపత్రి పక్క సందులో చనిపోయిన నెలలు నిండని పసికందు మృతదేహం రోడ్డుపై గమనించి స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి చుట్టుపక్కల వారిని ఆరా తీశారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అబార్షన్ చేశారా లేక నెలలు నిండని శిశువు ప్రసవం అవడం ద్వారా చనిపోయి ఉంటే బేబీని ఖననం చేయకుండా రోడ్డుపై విసిరేసి వదిలించుకున్నారా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మానవీయ విలువలు మంటకలిపే ఇలాంటి సంఘటనలు పునరావత్తం కాకుండా కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

రైతు బిడ్డగా మీ వెంటే ఉన్నా.. పరిహారం పట్టుబడి సాధించా



- రైతును కాపాడుకోవాలనే సీఎం కేసీఆర్ ప్రత్యేక ప్యాకేజీ విడుదల
- రాజకీయాలకు అతీతంగా నష్టపరిహారం అందజేత
- ఈజీఎస్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేసే వరకు కొట్లాడుడే
- చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భావోద్వేగం..

నవతెలంగాణ-నర్సంపేట

రైతు కష్టమెంటో తెల్సినోడిని..ఆపద సమయంలో మీవెంటే ఉన్నోడిని..ఆరుగాలం చమటోడ్చి పండించిన పంట చేయిజారితే ఎంతటి బాధ ఉంటోందో తెల్సినోడిని..కిందటేడాది జనవరి 11న వడగండ్ల వానకు పంటలు దెబ్బతినగా సీఎం కేసీఆర్‌ను ఒప్పించి ప్రత్యేకంగా నియోజకవర్గానికి రూ. 8.50 కోట్ల నష్ట పరిహారం పట్టుకొచ్చి మీ చేతికి అందజేస్తున్న మీ బిడ్డను నిండుమనస్సుతో ఆశీర్వదించండి.. ఇటీవల దెబ్బతిన్న పంటలను సీఎం కేసీఆర్ సందర్శించి రైతు కన్నీరును తుడ్చాడు..రైతును కాపాడుకోవాలని ఎకరాకు రూ.10 వేల నష్ట పరిహారం ప్రకటించారు. దెబ్బతిన్న 38వేలఎకరాలపై రూ.38 కోట్లు తీసుకొచ్చి మీ చేతికి అందించే పూచి నాది' అంటూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి భావోద్వేగంతో ప్రసంగించారు. గురువారం మండలంలోని మాధన్నపేట క్లస్టర్ గ్రామంలో నిర్వహించిన పంట నష్టపరిహారం చెక్కు ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓ రైతు పొలంలో పంట పండించడానికి ఎంతటి కష్టపడుతాడో చిననాటి నుంచే మా నాయనను చూసి తెల్సుకున్నానన్నారు. మిర్చి, మొక్కజొన్న, వరి పంటలపై జివో 42 ద్వారా కేంద్రంతో సంబంధం లేకుండా నష్టపరిహారం సీఎం కేసీఆర్ విడుదల చేశాడన్నారు. ఒక్క నర్సంపేట నియోజకవర్గంలోనే 17,847 ఎకరాలలో 16,257 మంది రైతులకు రూ.8.50 కోట్ల నష్టపరిహారం అందించిన ఘనత దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జివో ద్వారా మిర్చిపై ఎకరాకు రూ.5400, మొక్కజొన్నపై రూ.3340లు అందించాల్సి వచ్చిందని చెప్పారు. ఇటీవల తిరిగి పడిన వడగండ్ల వానకు భారీ స్థాయిలో మొక్కజొన్న, వరి, మిర్చి పంటలు దెబ్బతినడం విచారకరమన్నారు. పంట నష్టం, రైతు బాధేంటో చెప్పగా సీఎం కేసీఆర్ స్వయాన పర్యటించి రైతు కన్నీరును తూడ్చాడన్నారు. ప్రత్యేక ప్యాకేజి ప్రకటించి పంట ఏదైనా రూ.10 వేల నష్ట పరిహారం ప్రకటించి మరోసారి కేసీఆర్ రైతు పక్షపాతిగా నిరూపించుకున్నాడన్నారు. రైతుకు పెట్టుబడి తగ్గిండం కూలీలకు యేడాది మొత్తంగా పనిదినాలు కల్పించడానికి ఏకైకమార్గంఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని నాలుగేళ్ల క్రితం అసెంబ్లీ తీర్మాణం చేసి పంపిస్తే కేంద్రం స్పందించక పోవడం శోచనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, ఏడీఏ అవినాష్ వర్మ, ఎంపీపీ మోతె కలమ్మ, ఏవో కృష్ణ కుమార్, సర్పంచ్ మొలుగూరి చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్ రెడ్డి, ఏఈవో అశోక్, రైతు సమన్వయకర్త కడారి కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు మచ్చిక నర్సయ్య, నామాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహార చెక్కులు పంపిణీ



నల్లబెల్లి : అకాల వడగళ్ల వర్షాలతో గత సంవత్సరం జనవరిలో కురిసిన వర్షానికి ఎంతో మంది రైతులు పంట, ఆస్తి నష్టపోయి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న రైతులను ప్రత్యక్షంగా కలిసి ప్రతి రైతులకు భరోసా కల్పించి నేడు నష్టపోయిన రైతులకు (ఇన్పుట్ సబ్సిడీ) చెక్కులు పంపిణీ చేయడం సంతోషమని అన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం నాకు తెలిసి రైతులకు నష్టపరిహారం అందివ్వలేదని ఒక కేసీఆర్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం చొరవ తీసుకొని అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునీత, జెడ్పిటిసి పెద్ది స్వప్న, తహశీల్దార్ దూలం మంజుల, పిఎసిఎస్ చైర్మన్ మురళీధర్ రావు, డిహెచ్ఎస్‌ఓ శ్రీనివాసరావు, ఏడి, ఏవో పరమేశ్వర్, ఏఈఓ శ్రీకాంత్, మహేందర్, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గోనెల పద్మ నరహరి, క్లస్టర్ ఇన్చార్జిలు గందె శ్రీనివాస్ గుప్తా, కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, కొండైల్పల్లి సర్పంచ్ మోహన్‌రెడ్డి, రేలకుంట సర్పంచ్ రత్నాకర్ రెడ్డి, నందిగామ సర్పంచ్ సలేంద్ర నాగేశ్వరరావు, లేంశీంకపల్లి సర్పంచ్ లక్ష్మి సాంబయ్య, సుభాష్, మండల నాయకులు, రైతులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి బాలుడి మృతిపై విచారణ షురూ..

క్లినిక్‌ని సందర్శించిన అడిషనల్ డీఎంహెచ్‌వో

పరారీలో డాక్టర్ సముద్రాల శంకర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇటీవల మండల కేంద్రంలో వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన ఘటనపై బుధవారం జిల్లా అడిషనల్ డిఎంహెచ్‌ఓ మదన్‌మోహన్ విచారణ ప్రారంభించారు. ముందుగా హసన్‌పర్తిలోని డాక్టర్ సముద్రాల శంకర్ క్లినిక్‌ను సందర్శించారు. బాలుడికి వైద్యం అందించిన డాక్టర్ సముద్రాల శంకర్ అదుబాటులో లేకపోవడంతో స్థానికంగా ఉన్న ఆసుపత్రి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలుడికి వైద్యం అందించిన డాక్టర్ సముద్రాల శంకర్‌ను లిఖిత పూర్వకంగా వైద్యం వివరాలను అందజేసి సహకరించాలని చెప్పమని క్లినిక్‌లో అందుబాటులో ఉన్న సిబ్బందిని ఆదేశించారు. డాక్టర్ శంకర్ వచ్చిన వెంటనే తమకు ఆసుపత్రిలో అందించిన చికిత్స ఆసుపత్రిలో చేరినప్పుడు బాలుడి పరిస్థితి, వైద్య చికిత్స అందించే ముందు చేసిన వైద్య పరీక్షలు, అందించిన వైద్యం వివరాలను తమకు లిఖితపూర్వంగా అందజేయాలని ఆదేశించినట్లు సమాచారం. ఘటన జరిగి మూడురోజులైనప్పటికీ ఇప్పటి వరకు బాలుడికి అందించిన వైద్యంపై జిల్లా వైద్యాధికారులకు కనీస సమాచారం ఇవ్వకపోవడమే కాకుండా కాలయాపన వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో అడిషనల్ డీఎంహెచ్‌ఓ మదన్‌మోహన్ సిరియస్ అయ్యారు. బాలుడిమృతికి సంబంధించిన పూర్తి వివరాలను సత్వరమే అందజేయకుంటే శాఖపరమైన చర్యలు తప్పవని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆయన వెంట ఎస్‌ఓ ప్రసన్నకుమార్, స్థానిక మెడికల్ ఆఫీసర్ విజయరావు, సూపర్‌వైజర్ లచ్చు, కందుకూరి సంతోష్‌కుమార్‌లున్నారు.

పీహెచ్‌సీ ఉపకేంద్ర నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-ఖానాపురం

ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణ పనులను ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, సర్పంచ్ గొర్రె కవిత రవిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని అశోక్‌నగర్ గ్రామపంచాయతీకి రూ.20 లక్షలు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణానికి ఎన్ఎంహెచ్ నిధుల నుండి మంజూరు కావడంతో పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రత్నాకర్, ఉప సర్పంచ్ రాములు, హెల్త్ సూపర్వైజర్ రామ్మోహన్ రెడ్డి, ఏఎన్ఎం విజయ, ఆశావర్కర్ శ్రీలత,సుజాత, పంచాయతీకార్యదర్శి అభేదా బేగం పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో టీఎస్ యూటీఎఫ్ అగ్రగామి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్



నవతెలంగాణ-హన్మకొండ

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీఎస్ యుటిఎఫ్ రాజీలేని పోరాటం చేస్తూ ఈ రాష్ట్రంలో అగ్రగామిసంఘంగా ఉందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమ శేఖర్ అన్నారు. గురువారం టీఎస్ యుటిఎఫ్ పదవ ఆవిర్భావ ది నోత్సవాన్ని పురస్కరించుకొని దీన్ ద యాల్ నగర్‌లోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ పతాకావిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా మా ట్లాడుతూ హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా విద్యారంగ పరిరక్షణ కోసం టీఎస్ యుటిఎఫ్ నిరంతర పోరాటాలు, ఐక్య ఉద్యమాలు చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల అనుభవిస్తున్న అనేక సౌకర్యాల కోసం అనేక జీవోలు రావడంలో టీఎస్ యుటిఎఫ్ పోరాటాలు దాగిఉన్నాయన్నారు. ఉపాధ్యాయులకు త్వరలో బ దిలీలు, పదోన్నతులు నిర్వహించకపోతే టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోరాట కార్యక్రమాలకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా టీఎస్ యుటిఎఫ్, హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్ర ధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి, పెండెం రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు తా టికాయల కుమార్, ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, కోశాధికారులు డి కిరణ్ కుమార్, సి.సుజన్ ప్రసాద్‌రావు జిల్లా కార్యదర్శులు జి భాస్కరరావు, పి చంద్ర య్య, బి.వెంకటేశ్వరరావు, సిహెచ్.లింగారావు, జీ.కరుణాకర్, రమేష్, శ్రీనివాస్, అంజాద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల ద్వారానే హక్కుల్ని సాధించుకోవాలి

కేవీపీఎస్ బైక్ యాత్ర ముగింపు సభలో కేయూ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ




నవతెలంగాణ-హన్మకొండ

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ జిల్లా వ్యాప్త బైక్ యాత్ర గత నాలుగు రోజులుగా హనుమకొండ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు. పలు గ్రామాల గుండా కొనసాగి గురువారం అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది. ఇక్కడ ముగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ ముగింపు సమావేశానికి కెవిపిఎస్ గౌరవ అధ్యక్షులు కేయూ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ మాట్లాడుతూ తరతరాలుగా బానిసలుగా బతికిన దళితుల స్థితిగతులు తెలిసినా కెవిపిఎస్ మరింత అధ్యయనం చేసేందుకు. వారి పరిస్థితుల్ని మరింత అవగాహన చేసుకునేందుకు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దళిత వ్యతిరేక విధానాలను వారందరికీ వివరించి. భవిష్యత్తు పోరాటాలకు దళితులను సంసిద్ధం చేసేందుకు ఈ బైక్‌యాత్ర ఎంతో ఉపయోగపడుతుందని అలాంటి ప్రయత్నం ఈ మండుటెండలో కేవీపీఎస్ చేయడం అభినందనీయమని అన్నారు. పోరాటాల ద్వారానే మన హక్కుల్ని సాధించుకోవాలని.. అడుక్కుంటే బిక్షగాళ్ళం అవుతామని. అది పోరాడి సాధించుకుంటే రాజులమవుతామని.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏనాడో సూచించారని ఆ మహనీయుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ. 75 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో దళితుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా ఉందని. ఓట్ల కోసం దళితులకు ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్క ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. ముగింపు సమావేశానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి. సిఐటి జిల్లా అధ్యక్షులు టీ.ఉప్పలయ్య, రజక సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి హాజరై తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మాట్లాడారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య. ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్. జడ రమేష్. పొట్ల పెల్లి రాజు. సురేష్. బుట్ల కుమార్. చరణ్ . చెరుకు ఐలయ్య. మామిడి నాగరాజు. రేణిగుంట్ల సుమన్. రేణిగుంట్ల చందర్. బొచ్చు ప్రభాకర్. తిప్పారపు నాగరాజు. పవన్. దూడపాక మొగిలి. కొండపాక శ్రావణ్. కార్తీక్. సాయి కష్ణ బైక్ యాత్ర బందంలో పాల్గొన్నారు.

పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలి : టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ-తొర్రూరు

టీఎస్ యుటిఎఫ్ 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని టీఎస్ యుటిఎఫ్ తొర్రూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల వనరుల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకష్ణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పిఆర్సి పై వెంటనే నూతన కమిటీని నియమించాలని, వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి కె బిక్షపతి, టీఎస్ యుటిఎఫ్ తొర్రూర్ మండల అధ్యక్షులు ఈ రమేష్, ప్రధాన కార్యదర్శి డి యాకుబ్, రంజిత్, లలిత, నరసింహ స్వామి, కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

మహబూబాబాద్, వరంగల్

శుక్రవారం 14 ఏప్రిల్ 2023



మంత్రి ఎర్రబెల్లిని కలిసిన అమ్మాపురం గౌడ కులస్తులు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని అమ్మాపురం గౌడ కులస్తులు గురువారం అమ్మాపురం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి కంఠమహేశ్వర స్వామి దేవాలయం కాంపౌండ్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో అమ్మాపురం గౌడ సంఘం అధ్యక్షుడు మార్క శ్రీనివాస్ గౌడ్, పెద్ద గౌడ్ గట్టు నవీన్ కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షుడు బూరుగు వీరేష్ గౌడ్, కార్యదర్శి మాచర్ల అరవింద్ గౌడ్, కమిటీ మెంబర్లు మేరుగు ఉపేందర్ గౌడ్, బూరుగు నర్సయ్య గౌడ్, గట్టు వెంకన్న గౌడ్, జనగాం యాకయ్య గౌడ్, కులపెద్దలు బొమ్మగాని పుల్లయ్య గౌడ్ పాల్గొన్నారు.

అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేసేదెవరు ?

కోట్యానాయక్ తండా, బుద్దారం చెరువులలో భారీ తవ్వకాలు - అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు





నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని చెరువులు,కుంటలలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి.కోట్యానాయక్ తండా సమీపంలో ఉన్న తెట్ల కుంట చెరువులో ఓ రైతు పట్టా భూమి అని చెప్పుకుంటూ గత మూడు రోజులుగా రాత్రులు,పగలు జెసిబితో సుమారుగా వందకు పైగా ట్రిప్పుల మట్టిని తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్లద్వారాఅమ్ముకుంటున్నారు.గురువారం పట్టపగలు జెసిబితో చెరువులో తవ్వకాలు జరుపుతుండగా రెవెన్యూ అధికారులు రావడంతో మెల్లగా జెసిబి, ట్రాక్టర్లతో జారుకున్నట్లు తెలుస్తుంది.బుద్దారం పంచాయితీలోని తుమ్మల కుంట, ఊరకుంట చెరువులలో రెండు రోజుల క్రితం మోరం తవ్వకాలు చేపట్టి ట్రాక్టరు మట్టిని 500 -600 రూపాయలకు అమ్ముకున్నట్లు గ్రామస్థుల ద్వారా తెలుస్తుంది. మర్రిగూడెం లో ని బడాయి కుంట, పుల్లూరు పెద్ద చెరువులో, పెద్ద కిష్టాపురం సమీపంలోని చెరువులలో అర్ధరాత్రులు అక్రమంగా చెరువు మట్టి తవ్వకాలు చేపడుతున్నట్లు స్థానికుల ద్వారా తెలుస్తుంది. అర్ధరాత్రి జెసిపి తో తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్ల ద్వారా మట్టి తవ్వకాలు చేపడుతున్నట్లు స్థానికులు ద్వారా తెలుస్తుంది. ఇటీవల మండలంలో గత కొంతకాలంగా జెసిపి యజమానుదారులు ఇష్టారాజ్యంగా ట్రాక్టర్ ట్రిప్పు ను రూ.500 నుండి రూ. 600 రూపాయలకు ట్రాక్టర్లతో మట్టిని అమ్ముతూ జేబులు నింపుకుంటున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ట్రాక్టర్ మట్టికి అధికంగా ధరలు నిర్ణయించి ప్లాట్లకు నిబంధన లకు విరుద్ధంగా అర్ధరాత్రిలో జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో మట్టి తవ్వకాలు చేపడుతున్నట్లు స్థానికులు అరోపిస్తున్నారు. ఒక పక్క చెరువు లలో నీటి సామర్థ్యాన్ని పెంచడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుంటే అర్ధరాత్రి కొందరు ఆక్రమణదారులు అడ్డదారిలో నిబంధన లకు విరుద్ధంగా తవ్వకాలు చేపడుతూ జేబులు నింపుకుంటున్నారని ఆయా చెరువుఆయకట్టు రైతులు ,స్థానిక ప్రజలు అరోపిస్తున్నారు. చెరువులలో పెద్ద పెద్ద గుంతలు తవ్వి మట్టి తీయడం ద్వారా పశువులు,పిల్లలకు ప్రమాదాలు పొంచి ఉన్నాయని సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలపై నిఘా ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలని సమీపగ్రామాలకు చెందిన ప్రజలు, రైతులు కోరుతున్నారు. ఈ విషయమై తహశీల్దారు ఈ.రామును వివరణ కోరగా కొన్ని చోట్ల తవ్వకాలు జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. వెంటనే తవ్వకాలు నిలుపుదల చేయడం జరిగింది. అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడితే చర్యలు తీసుకుంటాం.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే రెడ్యా



నవతెలంగాణ- దంతాలపల్లి

దేశంలో మరే రాష్ట్రంలో లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని, మహబూబాద్ ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కవిత, ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాట్లాడారు. రైతుల కోసం అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ అమలు కావడం లేదన్నారు. పురుగు రాష్ట్రాలు సైతం తెలంగాణ పథకాలు, పాలనవైపు చూస్తున్నాయని అన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత దంతాలపల్లి నూతన మండలంగా ఏర్పడి అభివద్ధి పెరిగిందన్నారు. నిరంతరం రాష్ట్ర అభివద్ధి కోసం పరితపిస్తున్న కేసీఆర్ ను మనమంతా మరోసారి ఆశీర్వదించాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల పని చేయాలని అన్నారు. ప్రతిపక్షాల మాటలను తిప్పికొట్టాలని అన్నారు. అభివద్ధి సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రజలతో పథకాలపై చర్చిస్తూ వారి చైతన్యం తీసుకురావాలని కోరారు. సీఎం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపారని అన్నారు. 8 ఏళ్లుగా కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండని, ఇచ్చిన మాటకు కట్టుబడి బిజెపి పాలన చేసిందా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను సీఎం కేసీఆర్ ఎండగడుతున్నందుకే తెలంగాణను అటు సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

ఇదంతా చేస్తూ ఏ ముఖం పెట్టుకొని తెలంగాణలో జెండా పట్టుకుని తిరుగుతారని బిజెపి నాయకులను ఉద్దేశించి వారు ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను చిప్పికొట్టాలని అన్నారు. ఎన్నికల సమయంలో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ ఇన్చార్జి పూరణం సతీష్, జిల్లా వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, యువజన సంఘం నాయకులు రవిచంద్ర, పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాము, ఎంపీపీ ఉమా, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దర్మరపు వేణు, సర్పంచ్ లు, ఎంపీటిసి లు, డి. వేంకటేశ్వర్లు, రామకష్ణా, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనువాద సిద్ధాంతాన్ని మట్టుబెట్టేందుకు

కార్మిక వర్గం పోరాడాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వేల సంవత్సరాల నాటి బూజు పట్టిన మనువాద సిద్ధాంతాన్ని అమలులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని, మనవాద సిద్ధాంతాన్ని మట్టుబెట్టేందుకు కార్మిక వర్గం ముందుండి పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక న్యాయం కోసం పాదయాత్ర జిల్లా కేంద్రానికి చేరుకోగానే మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్ర బందానికి కుంకుమలు పెట్టి, హారతి ఇచ్చి స్వాగతం పలికారు. కెవిపిఎస్ బందం వచ్చి సంఘీభావం ప్రకటించింది, అనంతరం సహాపంక్తి భోజనాలు నిర్వహించారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన పాదయాత్ర ముగింపు సభలో సాదుల శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. బిజెపి ప్రభుత్వం మతం పేరుతో, దేశభక్తి ముసుగులో ప్రజల్లో, కార్మికుల్లో చిచ్చు పెడుతున్నదని విమర్శించారు. దళితులు, గిరిజనులు, మహిళలపై విచ్చలవిడిగా దాడులు చేస్తున్నదని తెలిపారు. జాతీయ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా తన తాబేదారులకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రైవేటుపరం చేయడం ద్వారా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలకు చెందిన వారికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు బిజెపి ప్రభుత్వం గండి కొడుతున్నదని విమర్శించారు. నూతన విద్యా విధానం పేరుతో మనవాధ సిద్ధాంతాన్ని విద్యా విధానంలో చొప్పించి అమలు చేస్తున్నదని వివరించారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవటానికి, మనువాద సిద్ధాంతాన్ని మట్టుపెట్టేందుకు కార్మికవర్గం ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక పోరాటాలు విస్తతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, కేవిపియస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రాంమూర్తి ప్రసంగించారు. సిఐటియు జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, కందునూరి శ్రీనివాస్, గుగులోత్ సరోజ, చింతా మౌనిక, పోతుగంటి మల్లయ్య, వల్లాల వెంకన్న, తోట శ్రీను, వెలిశాల సుధాకర్, దాసరి మల్లేశం,తోటపుష్ప,హేమ,కాంతి, లాలు, స్నేహబిందు, రుజన్య, ఉప్పలయ్య, అప్పిరెడ్డి, శారద తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని బేరువాడ నిరుపేద కుటుంబానికి చెందిన ఉదయమ్మకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఛైర్మెన్, గోపా డివిజన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకులు చిలు వేరు సమ్మయ్యగౌడ్ 50 కేజీల బియ్యం అందించారు. ఇటీవల రామాచారి అనే వ్యక్తి మృతిచెందగా గురువారం బాధిత కుటుంబాన్ని సర్పంచ్ ముదిగిరి సాంబయ్యతోకలిసి సమ్మయ్య పరామర్శించి బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్, బేరువాడ ఎంపీటీసీ బోడ కవిత రాజేందర్, ఉపసర్పంచ్ బానోత్ రాజమన్న భీముడు, మాజీ ఎంపీటీసీ ఈసం లక్ష్మీనారాయణ, కొండబోయిన రామ్మూర్తి, సామల నర్సయ్య, శాగంటి రాములు, రాసూరి వీరమల్లు, చిట్టెమల్ల మురళి, లింగ య్య, లింగాల నరేష్, ముదిగిరి సూరయ్య, జూకంటి రమేషు, గుగులోత్ మంజి, తుప్పతి కుమారస్వామి, బోడశ్రీను, చందు, ఈసం ఎర్రయ్య, స్వప్న, రామచంద్రు లు పాల్గొన్నారు.

పెన్షన్ బిక్ష కాదు ఇది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు

నవతెలంగాణ-గూడూరు

పెన్షన్ బిక్ష కాదని రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని టిఎస్ సిపిఎస్ఈయూ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోనబోయిన రవిచంద్ర అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణలో పెన్షన్ కాన్స్టిట్యూషనల్ రైట్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను, గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రంలో ఉన్నటువంటి 1,70,000 సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం పిఎఫ్ఆర్డీఏ చట్టని రద్దు చేయాలని కోరారు. జిల్లాలోని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ జిల్లా కేంద్రంలో ఈనెల 16న నిర్వహించే పెన్షన్ కాన్స్టిట్యూషనల్ రైట్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈసం ఆదినారాయణ, సోమ రవి, శ్రీనివాస్, నరసయ్య, రవీందర్, స్వామినాథన్, మనోహర్, రాజు, మమత, షైనాబి తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులను తరిమికొట్టాలి : మంత్రి ఎర్రబెల్లి

కేసీఆర్ తోనే రాష్ట్రంలో పండుగలకు గుర్తింపు

అన్నదాతలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-పెద్దవంగర

దేశం నుండి మతోన్మాద శక్తులను తరిమికొట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పలు కార్యక్రమాల ప్రారంభోత్సవానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఎంపీపీ ఈదురు రాజేశ్వరిఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్‌తో కలిసి ముస్లిం సోదరులకు రంజాన్ కానుకల పంపిణీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనమాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులకు ఆధ్యంపోసే బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. హిందూ, ముస్లింను రెచ్చగొట్టడుతు రాజకీయం చేయడంలో బీజేపీ దిట్ట అని ఎద్దేవా చేశారు. దేశంలో బీజేపీ సృష్టించే మత విద్వేషాలను తిప్పికొట్టడం కేసీఆర్ కే సాధ్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందన్నారు.





సీఎం కేసీఆర్‌తో రాష్ట్రంలోని అన్ని మతాల పండగలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని కొనియాడారు. రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్టవ ప్రార్థనలు శాంతి, సామరస్యానికి వేదికలు కావాలన్నారు. సీఎం కెసిఆర్ తరచూ చెప్పే, తెలంగాణకే తల మానికమైన 'గంగ జమునా తెహజీబ్ 'మరింతగా పరిఢవిల్లాలని ఆకాంక్షించారు. తెలంగాణ వచ్చాక ప్రభుత్వమే ప్రజల పండుగలు నిర్వహించే గొప్ప సంస్కతిని కేసీఆర్ మొదలు పెట్టారన్నా రు. ముస్లింల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. మైనార్టీల సంక్షేమానికి 2008 నుండి 2014 మధ్యకాలంలో 812 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, గత ఎనిమిదేళ్ళ కాలంలో తెలంగాణ ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని చెప్పారు. యాసంగిలో రైతులుపండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం 7వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత వాన కాలంలో కోటి ట న్నుల వరి ధాన్యాన్ని సేకరించామని, రాష్ట్రంలో 24లక్షల టన్నుల నుండి కోటి41 లక్షల టన్నులకు వరి ధాన్యం ఉత్పత్తి పెరిగిందన్నారు. రాష్ట్రంలో 3 లక్షల ఎకరాల నుండి 65 లక్షల ఎకరాలకు వరి సాగు విస్తీర్ణం పెరిగిందని చెప్పారు. గత 8 ఏళ్లల్లో కోటి 7 లక్షల కోట్ల రూపాయలను వరి ధాన్యం సేకరణ కోసం పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. ఈ యాసంగిలో 15 కోట్ల రూపాయలతో వరి ధాన్యాన్ని సేకరిస్తున్నామని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోల్ల కేంద్రాల్లోనే విక్రయించాలనిరైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నా రు.

కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, నెహ్రూనాయక్, సోమ నర్సింహారెడ్డి, ఆర్డీవోరమేష్, తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీఓ వేణు గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ ఎదునూరు శ్రీనివాస్, మం డల కో ఆప్షన్ సభ్యులు ఎండీ ముజీబ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ షర్ఫుద్దీన్, సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, శ్రీరాం సంజయ్‌కుమార్, సుధాకర్, బొమ్మన బోయిన రాజు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక వివక్ష, అణిచివేతలపై ఐక్యంగా పోరాడాలి

బయ్యారం నుండి సామాజిక న్యాయ పాదయాత్ర ప్రారంభం : సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవ తెలంగాణ-బయ్యారం



దేశంలో సాగుతున్న సామాజిక వివక్షత, అణిచివేతల పై కార్మికవర్గం ఐక్యంగా ప్రతిఘటించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ పాదయాత్రను ప్రారంభించారు. మొదటగా బస్టాండ్ సెంటర్‌లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకులరాజు, కుంటఉపేందర్‌లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో కుంట ఉపేందర్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలకు బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని విమర్శించారు. కుల వివక్షత, అణచివేత, దోపిడీ, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా మహనీయులు బిటి రణదీవే, జ్యోతిబాపూలే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కషి చేశారని ఆయన కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రభుత్వ రంగ సంస్థలు నెలకొల్పాలని, బిటి రణదీవే ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని పోరాడారని తెలిపారు. పాలకులు మహనీయులకు నివాళులర్పించడం అంటే బయ్యారంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమని నెలకొల్పినప్పుడే మహనీయుల ఆశయాలను గౌరవించినట్టు అని తెలియజేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కరోనా కాలంలో దీపాలు వెలిగించడం, ఆర్పటం, చప్పట్లు కొట్టడం, ఆవు మూత్రంతో స్నానం చేయడం లాంటి పిలుపులు మూఢ నమ్మకాలకు పెంచి పోషించడమేనని తెలిపారు.

రానున్న కాలంలో కార్మిక వర్గం దోపిడీ, అణిచివేతలకు వ్యతిరేకంగా ఆర్థిక, సామాజిక పోరాటాలను జమిలీగా నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండా రాజన్న జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా, మండల నాయకులు కందునూరి శ్రీనివాస్, సమ్మెట రాజమౌళి, కుమ్మరి కుంట్ల నాగన్న, చింత మౌనిక, గూగులోత్ సరోజ, పోతుగంటి మల్లయ్య, వల్లాల వెంకన్న, వెన్ను మోహన్, ఆకుల వసంత, గొగ్గెల కష్ణకుమారి, జంపాల శ్రీను, గుగులోత్ రూన్సీ, మల్లికాంబ, సరిత, ఉపేంద్ర, ఐలయ్య, వెంకన్న, తోట పుష్ప, స్నేహబిందు, రుజన్య, దాసరి మల్లేశం, కొండా ఉప్పలయ్య, బండ్ల అప్పిరెడ్డి, వెలిశాల సుధాకర్, తోట శ్రీను కెవిపిఎస్ మండల కార్యదర్శి నిడికొండ చంటి తదితరులు పాల్గొన్నారు.

ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలి

మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపడుతున్న భవనాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అగ్ని ప్రమాదాల ఘటనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న భవనాలను గుర్తించి వాటిపై తీసుకోవాల్సిన చర్యలు, అక్రమ వ్యాపారాల నిర్వహణ కార్యాచరణ పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఫైర్ సేఫ్టీ పై అధ్యాయనం చేయాలన్నారు. వాణిజ్య భవనాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, అపార్ట్మెంట్ రోజువారిగా ఎనిమల్ బర్త్ కేర్ సెంటర్కు కుక్కలను తరలించి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేపిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్‌ఆఫీసర్లు రాజయ్య, పట్టాభి, కిరణ్, కనకరాజు, రాంబాయి, వెంకన్న, సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్, శ్రీకాంత్, జవాన్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలం మట్టేవాడ గ్రామంలో రెండు రోజుల క్రితం ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన వాసం వర్షిత్ కుమార్ కుటుంబాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ గురువారం పరామర్శించి ఐదు వేల ఆర్థిక సాయం అందజేశారు వారి కుటుంబాన్ని ఓదార్చారు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు తీగల సాగర్‌రావును పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పి కో ఆప్షన్ ఎం.డి.ఖాసీం, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణ్ రావు , సర్పంచ్ సంధ్య సూర్యనారాయణ, యాళ్ల మురళీధర్‌రెడ్డి, యాకుబ్‌పాషా, నాయకులు ఉన్నారు.

గిరిజన కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలి

నవతెలంగాణ-బయ్యారం

చీమలపాడులో జరిగిన టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా జరిగిన సంఘటనలో మృతి చెందిన గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం కుటుంబానికి ఒకరికి ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని, అదే విధంగా గాయాలపాలై వైద్యం పొందుతున్న వారికి మెరుగైన వైద్యం, ఘటనలో మతి చెందిన కుటుంబాలను అన్ని విధాలుగా ప్రభుత్వం, టిఆర్ఎస్ పార్టీ ఆదుకోవాలని మాజీ ఎంపీపీ గుగులోతు కిషన్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీమలపాడు, స్టేషన్ చీమలపాడు, గేట్ రేలకాయలపల్లిలో మృతి చెందిన అజ్మీర మంగు, బానోతు రమేష్, ధర్మసోతు లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం కంటి తుడుపు చర్యగా అభివర్ణించారు.

ముస్లింల జీవితాల్లో వెలుగు నింపిన కేసీఆర్

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వా త ముస్లింల జీవితంలో ముఖ్య మంత్రి కేసీఆర్ వెలుగు నింపారని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా గురువారం మహబూబాబాద్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో పేద ముస్లింలకు ఎమ్మెల్యే శంకర్ నాయక్ రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణి చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు తర్వాత సీఎం కెసిఆర్ పాలనలో ముస్లిం సోదరుల జీవితాల్లో అనేక మార్పులు వచ్చాయి అన్నారు. ప్రతి పేదముస్లిం కడుపునిండా తిని కొత్త బట్టలు కట్టుకొని సంతోషంగా ఉండాలనే తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మానుకోట పట్ట ణంలో గత ఎన్నికల్లో ప్రతి ముస్లిం సోదరి సోదరీమణుల ఓట్లు కసితో నాకు వేసి గెలిపించారు అన్నారు అదేనమ్మకాన్ని ఇప్పటి వరకు నిలుపుకున్న అని అన్నారు. మానుకోట నియోజకవర్గంలో దర్గాలు మసీదుల నిర్మాణాలు మరమ్మతులకు నిధులు కేటాయించామని తెలిపారు ముస్లిమ్స్ స్మశాన వాటిక అభివద్ధి చేశామని వర్ఫ్ బోర్డు భూములను కాపాడమని తెలిపారు దేశంలో ముస్లింలకు షాదీ ముబారక్ అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. నాకు నా కుటుంబానికి ముస్లిం సోదరులు నా చిన్ననాటి నుండే సహాయంగ ఉంటున్నారన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడపాలనే పార్టీలను మనం తరిమి కొట్టాలి అని పిలుపునిచ్చారు. అన్నం పెట్టె వారు ఎవరో గుర్తించి వారికీ అండగాఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి , వైస్ చైర్మన్ ఎం.డి.ఫరీద ఉన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తొర్రూరు మండలంలోని పెద్దమంగ్యా తండాలో బీఆర్ ఎస్ కార్యకర్త జాటోత్ హేమ్లా మతి చెందడంతో గురువారం ఆయన మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద బీమా వర్తించేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని,పార్టీ అండగా ఉంటుందని అన్నారు. మంత్రి వెంట తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళ శ్రీనివాస్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, సర్పంచ్ జాటోత్ శారదరమేష్, జాటోత్ బిక్కు,టీకునాయక్, యూత్ నాయకులు జాటోత్ యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలసదనం బాలికల విద్యాభివృద్ధికి కృషి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న బాల సాధనం లోని బాలికల విద్యాభివద్ధికి కషి చేస్తున్నట్లు బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ డాక్టర్ నాగమణి అన్నారు బాల సదనంలోని 11 మంది బాలికలను గురువారం గుమ్ముడుర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చేర్పించారు వారికి నోట్ బుక్స్, పెన్సిల్లు పెన్నులు పంపిణీచేశారు నాగవాణి మాట్లాడారు మహబూబాబాద్ జిల్లాలోని ఆర్థికంగా లేదా తల్లి ,తండ్రి లేని నిరుపేద పిల్లలకు చదువుతోపాటు ఆశ్రయం కల్పిస్తామని, వారికి ,పౌష్టిక ఆహారం అందచేస్తాని తెలిపారు పిల్లలు ఉంటే జిల్లా బాలల పరిరక్షణ విభాగం లేదా చైల్డ్ లైన్ 1098 ద్వారా మాకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి మెంబర్స్అశోక్ బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ లక్ష్మీ, సంరక్షణ అధికారి వీరన్న కౌన్సిలర్ రమేష్ , చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్ పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ హాలియా నాయక్, బాలాజీ కుమార్, సత్యవతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ పార్లర్ మెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి నేటికీ 55 రోజులు విజయవంతంగా జరుగుతుందని వనాకర్ రెడ్డి తెలియచేశారు. గురువారం మండల కేంద్రంలోని 10 వార్డ్ లో మూడు రోజులుగా కంటి వెలుగు శిభిరంజరుగుతుందని 663మందికి గాను 276 మందికి పరీక్షలు నిర్వహించారు. వారిలో దగ్గరి చూపు లేనివారికి 70 మందికి కంటి అద్దాలు ఇవ్వడం జరిగింది. దగ్గరి చూపు, దూరపు చూపు లేనివారికి 24 మందికి కంటి అద్దాలు ఆర్డర్ చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో సిహెచ్‌ట విజయకుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ యాకయ్య, సుధాకర్, డాక్టర్ సబితారాని, భాస్కర్, మేరీ, శ్రీలత, అనురాధ, మహేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సరీలో ప్రతి మొక్కను జాగ్రత్తగా పెంచాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



లక్ష్యానికి అనుగుణంగా నర్స రీలో ప్రతి మొక్కను జాగ్రత్తగా పెంచాలని ఎంపీడీవో సింగారపు కుమార్, తహసిల్దార్ నాగేంద్రప్రసాద్ అన్నారు. మండలం లోని కర్కాల గ్రామంలో ఏర్పాటు చేసిన హరితహారం గ్రామపంచాయతీ నర్సరీని తాసిల్దార్ నాగేంద్రప్రసాద్ తో కలిసి పరిశీలించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ తీవ్రమైన ఎండలు సమీపిస్తున్న వేళ నర్సరీలోని మొక్కలకు నీడను కల్పించాలని,మొక్కలు పచ్చదనాన్ని పొందడం కోసం జీవామతాన్ని నర్సరీలలో తయారు చేసి మొక్కలపై పిచికారి చేయాలని వారు తెలిపారు. నర్సరీకి ముఖ్య అతిథి గా విచ్చేసిన తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్‌కి ఎంపీడీవో సింగారపు కుమార్ చేతుల మీదుగా నిమ్మగడ్డి మొక్కను అందించి నర్సరీకి స్వాగతం తెలపడం జరిగింది. అంతకుముందు కర్కాల గ్రామంలోని ఉపాధి హామీ కూలీలతో ఏపీఓ పార్థసారధి సమావేశం ఏర్పాటు చేసి తీవ్రమైన ఎండలు ఉన్నందున కూలీలు ఉదయం ఏడు గంటలకు పని ప్రదేశానికి వెళ్లి 11 గంటలకు తిరిగి ఇంటికి చేరుకునేలా ప్రతిరోజు కనీసం నాలుగు గంటల పనిచేసి రోజువారి ఉపాధి కూలీ 272 రూపాయలు పొందాలని ఏపీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎండి గౌస్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకిషన్,ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్ర సరిత, వన సేవక్ తదితరులు పాల్గొన్నారు.







కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సంగెం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తిమ్మాపురం సర్పంచ్ గన్ను శారదసంపత్ అన్నారు. గురువారం మండలంలోని తిమ్మాపురం లోని కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కంటిసమస్యలున్నవారు గ్రామంలో నిర్వహిస్తున్న కంటివైద్యశిబిరానికి వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుక్కమల్లయ్య,వార్డు సభ్యులు మెంతుల శ్రీనివాస్, పోశాల రాజేష్, పంచాయితీ కార్యదర్శి సుంకరి శ్రావణి, జూనియర్ డాక్టర్లు,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రామాలయం హుండీలోని నగదు చోరీ....

ఖానాపురం : శ్రీ కోదండ రామాలయంలోని హుండీని పగులగొట్టి నగదు చోరీ చేసిన ఘటన మండల కేంద్రంలోని రంగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాలు ప్రకారం బుధవారం రాత్రి గుర్తు తెలియని కొందరు దొంగలు రామాలయంలో చొరబడి హుండీని పలగగొట్టి అందులోని నగదు దొంగలించారని తెలిపారు. గ్రామస్తులు అందించిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం లతో రంగంలోకి దిగి విచారణ చేస్తున్నారని, దొంగతనానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని వారు తెలిపారు. ఎస్ఐకి ఫిర్యాదు ఇచ్చిన వారిలో ఉప సర్పంచ్ మమతా బలరాం, బందారపు శ్రీనివాస్, ఎర్రబెల్లి నరసింహారావు, పొద్దుటూరి వాసుదేవ్, కందిక యాకయ్య, గోక చిన్న నరసయ్య, నరసయ్య, పోలీస్ సిబ్బంది అడప కుమార్ స్వామి కష్ణంరాజు, శ్రీను తదితరులు ఉన్నారు.

అన్నదాతకి ఎంత కష్టం ఎంత కష్టం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతన్నకు సరైన గిట్టుబాటు ధర లేక, ఒక ట్రాక్టర్ కొత్తిమీర లోడును రోడ్డుపైన వేసి ఆవేదనతో వెళ్లిపోయాడు. కరీంనగర్- వరంగల్ రాష్ట్ర రహదారి ఆనుకుని ట్రాక్టర్ లోడు కొత్తిమీరను రోడ్డు పక్కన పడవేసి వెళ్లిపోయాడు. ఏ రైతు తెలియదు కానీ, జనం విరగబడి కొత్తిమీరను తీసుకెళ్లారు. ఏదేమైనా రైతు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక పడవేసి పోయారని ,అక్కడున్న ప్రజలు అనుకుంటున్నారు.

డాక్టర్ శోభారాణి యాది సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మట్టెవాడ



పీడిత ప్రజల గొంతుక డాక్టర్ కందాళ శోభారాణి 'యాది' సభను జయప్రదం చేయండని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు పిలుపు నిచ్చారు. పీడిత ప్రజల పక్షాన పనిచేసిన రచయిత్రి కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కందాల శోభారాణి సంతాపసభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం నగరంలోని ఖిలా వరంగల్ పడమరకోట చమన్ సెంటర్లోని అమరవీరుల స్థూపం వద్ద వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మైదం పాణి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు గంద్రాతి హరిబాబు, ఏఐఎఫ్టియు జిల్లా నాయకులు బైరబోయిన ఐలయ్య, ఎండి అక్బర్, కుమారస్వామి, రాజేష్, వెంకట్, సాబిన్, కారి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పరకాల

చలో వరంగల్ నిరుద్యోగ పోస్టర్‌ను గురువారం రోజు పరకాల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నిరుద్యోగుల బాధలను ప్రభుత్వానికి తెలిపేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు ఏప్రిల్ 15న ఛలో వరంగల్ నిరుద్యోగ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గ పాలక్ దేవూనూరి మేఘనాథ్,పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ఉపాధ్యక్షులు సంగా పురుషోత్తం, నాగేల్లి రంజిత్,36 బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్, పైండ్ల రంజిత్, మెంతుల సురేష్,నరేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కొత్తవాడలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ నగరం లోని కొత్తవాడ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భవన్ లో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హన్మకొండ లోని అభయ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ వైద్యం గౌతం, డాక్టర్ వైష్ణవి, మస్నా వైద్యులు మెగా ఉచిత ఆరోగ్య శిబిరం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించి రోగులకు వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. చిప్ప వెంకటేశ్వర్లు అసోసియేషన్ ఆఫ్ అలయెన్స్ ఇంటర్ నేషనల్ క్లబ్ 192 వరంగల్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్-1 ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరంలో బీపీ, షుగర్ టెస్ట్ లు చేసి 500 మంది నిరుపేదల కు 10 రోజులకు సరిపడ మందులు ఉచితంగా అంద చేశారు. ఈ కార్యక్రమంలో కుసుమ లింగమూర్తి, పెండెం మానస, గాదె రాధిక, గజ్జెల ఓంకార్, క్లబ్ అధ్యక్షులు పరికిపండ్ల రాంబాబు, తాటిపాముల స్రవంతి, దస్తగిరి, పోరండ్ల సతీష్, ఎలుగం చిన్న కొమురయ్య, అడేపు రవీందర్, వడ్నాల నరేందర్, అడిగొప్పుల సంపత్ పాల్గొన్నారు.

మోసపోయి గోస పడొద్దు : బీజేపీ

నవతెలంగాణ-ఆత్మకూర్

విద్యార్థుల ప్రాణ త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో 2014 నుండి ఇప్పటివరకు నిరుద్యోగ భృతి పారదర్శకమైన ఉద్యోగాల ప్రక్రియ జరపకుండా కల్లిబొల్లి మాటలతో విద్యార్థులను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్ మాటలతో మరోసారి నిరుద్యోగులు, విద్యార్థులు మరోసారి మోసపోయి గోస పడవద్దని బిజెపి పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో నిరుద్యోగ మార్చ్ వాల్ పోస్టర్‌ను విజయచందర్ రెడ్డి విడుదల చేసి మాట్లాడారు. ఈ నెల 15న కాకతీయ యూనివర్సిటీ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు జరిగే నిరుద్యోగ మార్చ్ లో పార్టీలకతీతంగా విద్యార్థిని నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి,వరంగల్ జిల్లా కార్యదర్శి మోలుగురి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా కార్యదర్శి రవి, బీజేవైఎం కన్వీనర్ ఊగ సాయి, మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు,కార్యదర్శి శివప్రసాద్ ఓబీసీ మండల అధ్యక్షులు వెల్దె సదానందం,మండల నాయకులు బయ్య పైడి పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంకు ఆహ్వానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

19వ డివిజన్ పరిధిలోని కాశిబుగ్గ, భగత్ సింగ్ నగర్ లలో గురువారం స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనానికి రావలసిందిగా ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఆహ్వానించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజలకు అందిస్తున్న అభివద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి మరోసారి బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఈటెల ఉమా మహేందర్ నాయకులు గోరంట్ల మనోహర్, వేముల నాగరాజు, మర్రి చందర్, లేదళ్ళ వేణు గోపాల్, వంగరి శ్రవణ్, జంగాలపల్లి రాజు, రేవుడి కిరణ్, మామిడి ముత్తయ్య, బ్రహ్మచారి, పల్లకొండహరి పాల్గొన్నారు.

గోడపత్రికలు కరపత్రాలు ఆవిష్కరణ

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ఏప్రిల్ 14 నుండి 20వ తారీకు వరకు జరగనున్న అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గోడపత్రికలు కరపత్రములు ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో ఎం.భగవాన్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి కే.జయపాల్ రెడ్డి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి ఎ.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరూరి

నవతెలంగాణ-మట్టెవాడ

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ జక్కలొద్దిలో అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఎంపీ సంతోష్ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ విశేష కృషి చేశారని తెలిపారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవే త్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహా నా యకుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరి స్తూ వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ ఈదురు అరుణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రైతుల కోసం కేసీఆర్ చేసినంత ఎవరు చేయలేదు

జిల్లాలో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

రైతులకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసినంతగా దేశంలో ఇప్పటివరకు ఎవరు చేయలేదని రైతునురాజును చేయాలని సీఎం ఆశిస్తున్నారు సీఎం కు మన ప్రభుత్వానికి మనం అంతా అండగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు గురువారం మండలంలోని కర్కాల గ్రామంలో మహబూబాబాద్ జిల్లాలో మొట్ట మొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం చే ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల కాలంలో ధాన్యం కొనుగోలు లేదు. కేసీఆర్ సీఎం అయ్యాకే ధాన్యం కొనుగోలు జరుగుతున్నది. రైతుల కోసం మాత్రమే సీఎం వేల కోట్లు ఖర్చుచేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. రైతులకు పంటల కోసం ఎదురు పెట్టుబడి పెడుతున్న ప్రభుత్వం సీఎం కెసిఆర్‌ది అని అన్నారు .రాష్ట్రంలో ఈ యాసంగి లో 7వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం అని. గత వానా కాలంలో కోటి టన్నుల వరి ధాన్యాన్ని సేకరించడం జరిగింది. రాష్ట్రంలో 24లక్షల టన్నుల నుండి కోటి 41 లక్షల టన్నులకు వరిధాన్యం ఉత్పత్తి పెరిగింది. రాష్ట్రంలో 3 లక్షల ఎకరాల నుండి 65 లక్షల ఎకరాలకు వరి సాగు విస్తీర్ణం పెరిగింది. గత 8 ఏళ్ళల్లో కోటి 7 లక్షల కోట్ల రూపాయలను వరి ధాన్యం సేకరణ కోసం పెట్టుబడి పెట్టడం జరిగింది.

ఈ యాసంగి లో 15 కోట్ల రూపాయలతో వరి ధాన్యం సేకరణ చేస్తున్నాం. ఈ యాసంగి వారి ధాన్యం మద్దతు ధరను ఏ గ్రేడ్ ధాన్యానికి 2 వేల 60 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2 వేల 40 రూపాయలు నిర్ణయించడం జరిగింది.అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వివరించారు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని లబ్ధి పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. మంచి చెడులను పరిశీలించాలి. విశ్లేషించుకోవాలని మంత్రి ఎర్రబెల్లి అన్నారు.

జిల్లా కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ఎటువంటి కటింగ్ లేకుండా చూసుకోవాలని ధాన్యాన్ని తూర్పారపెట్టి తీసుకురావాలని రైతులకు సూచించారు గతంలో రవాణాకు తీవ్రఇబ్బందులు జరిగిందని ఇప్పుడు అలాంటి సమస్య లేకుండా కొనుగోలు సెంటర్లకే రవాణా బాధ్యతలు అప్పగిస్తామని కలెక్టర్ తెలిపారు. కర్కాల గ్రామానికి ఎంఆర్‌ఆర్ గ్రాంటు కింద రూ.9 లక్షలతో బ్రిడ్జిని మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో అడిషనల్ కలెక్టర్, డేవిడ్, పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీఫ్లోర్ మంగళపల్లి శ్రీనివాస్, సర్పంచ్ సెగం సురేఖ, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ మల్లయ్య లు, అధికారులు, పిఎసిఎస్ సీఈవో వెలుగు మురళి వ్యవసాయ అధికారి శత్రు నాయక్ కుమార్ యాదవ్ రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.

సాగు నీరందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

కరువు కాటకాలతో మెట్ట ప్రాంతంగా ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గం దేవాదుల నీటితో సస్యశ్యామలంగా మార్చిన ఘనత కేసీఆర్ అని హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని కోతులను రాజరాజేశ్వరి గార్డెన్లో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుడిశాల సమ్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్యఅతిథి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. అభివృద్ధి చేయని వారు, చేయలేని వారు కూడా మాట్లాడటం విడ్డూరం అన్నారు. దేశాన్ని ఆర్థికంగా ఆదుకునే మొదటి 5 రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రానికి ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. నాలుగు లైన్ల రోడ్డును తీసుకొచ్చిన ఘనత మాజీ ఎంపీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ దేనన్నారు. వెనుకబడిన హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వా నిదన్నారు. రైతుబంధు ,రైతు బీమా ,24 గంటల ఉచిత కరెంటు, ఆసరా పెన్షన్ల ద్వారా సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. రైతుబంధు ద్వారా రైతుల అకౌంట్లో 520 కోట్ల రూపాయలు జమ చేయ డం జరిగిందన్నారు. 638 మంది రైతు కుటుంబా లకు రైతుబీమాను అందజేయడం జరిగిందని అన్నా రు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 48 వేల మందికి ఆసరా పెన్షన్లను అందజేయడం జరుగు తుందన్నారు. 66,800మందికి రైతుబంధు ద్వారా నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలో డబ్బులు జమ చేయడం జరుగుతుంది.హుస్నాబాద్ నియోజకవ ర్గంలో 14 సబ్‌స్టేషన్లను మంజూరు చేయించుకో వడం జరిగిందని అన్నారు. హుస్నాబాద్ నియోజక వర్గం విద్యాహబ్‌గా మారిందని అన్నారు.నాడు తెలంగాణ కోసం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ,వైస్ చైర్మన్ శేషగిరి, రైతుబంధు మండల కన్వీనర్ పోరెడ్డి రవీందర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గొల్లే మహేందర్, తదితరులు ఉన్నారు.

బాధితులకు రూ.1కోటి పరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ-బయ్యారం

ముందస్తు ప్రణాళిక లేకుండా, ఆత్మీయ సభల నిర్వహణకు అనుమతులు లేకుండా, బాణాసంచా కాల్చడానికి అనుమతులు లేకుండా, నివాస గహాల నడుమ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించి పలువురు మతికి కారణమైన వైరా నియోజకవర్గం చీమలపాడు ఘటనలోని బాధిత కుటుంబాలకు రూ. కోటి పరిహారం చెల్లించాలని, బాధిత కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఇవ్వాలని సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండు వేసవిలో నివాస గహాల నడుమ భారీ జన సమీకరణ జరిపి బాణాసంచా పేల్చటం అధికార తర్పణానికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు . ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ఇలాంటి సభ నిర్వహించిన వైరా శాసనసభ్యులు వెంటనే రాజీనామా సమర్పించాలని, అనుమతి లేని సభకు హాజరైన ఇతర ప్రజా ప్రతినిధుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా అధికార యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

చీమలపాడు ఘటనకు ప్రభుత్వానిదే బాధ్యత

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడులో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన ఘటనకు కేసిఆర్ ప్రభుత్వం బాధ్యత వహించాలనీ అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆత్మీయ సమ్మేళనం పేరుతో మీటింగ్ ఏర్పాటు చేసి ముందుచూపు లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో యువకులు అతి ఉత్సాహంతో పేల్చిన బాంబులు పక్కనే ఉన్న గుడిసె పై పడి మొత్తం కాలిపోయే క్రమంలో అందులో ఉన్న గ్యాస్ పేలి 15 మందికి పైగా చదగాత్రులయ్యారని ఇద్దరు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ మరణించిన కుటుంబానికి కోటి రూపాయలు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, గాయపడిన వారికి 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని, స్వల్పంగా గాయపడిన వారికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని గాయాల పాలైన వారికి వైద్య సదుపాయం ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి పర్మిషన్ తీసుకోని ఆత్మీయ సమ్మేళనం సభలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

గిరిజన విద్యార్థి జయశ్రీకి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

జయశ్రీని అభినందించిన తహశీల్దార్ జిఎన్ ప్రసాద్

నవతెలంగాణ-తొర్రూరు



తొరూరు సోషల్ వెల్ఫేర్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలలో ప్రవేశాలకు సంబంధించిన సి ఓ ఈ సెట్ 2023 ఫలితాలలో. ట్రైబల్ వెల్ఫేర్ సిఓఈ సెట్ 2023కు సంబంధించి 13,573 విద్యార్థులు హాజరవగా 1140 విద్యార్థులు అర్హత సాధించగా బైపీసీ కేటగిరిలో 117 మార్కులతో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకును బానోతు జయశ్రీ పొందారని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం ఈదులకుంట తండకి చెందిన బానోతు జయశ్రీ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకును కైవసం చేసుకున్న సందర్భంగా తొర్రూరు మండల ఇన్చార్జి తాహసిల్దారు ప్రసాద్, జయశ్రీని అభినందించారు. ఈ సందర్భంగా గురువారం తాహసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యను అభ్యసించడానికి మెరుగైన వసతులు కల్పిస్తున్నాయని వీటిని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థి మీద 1,20,000 ఖర్చు చేస్తున్నాయని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులు అనేక స్థాయిలలో ఉంటున్నారని వారు తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోతు సురేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తొర్రూరు మండలం అధ్యక్షులు సుంచు సంతోష్, సి వై ఎస్ ఎస్ తొర్రూరు మండల కోఆర్డినేటర్ ధరావత్ హరీష్, విద్యార్థిని తండ్రి తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో జిజ్ఞాస

హనుమకొండ చౌరస్తా : సామ జగన్ మోహన్ స్మారక భవన్ లో ఈ రోజు అనగా గురువారం రోజున నాఆయుర్ అన్వేషణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏబీవీపీ తెలంగాణ ప్రాంత ప్రముఖ డాక్టర్ మాసడి బాబురావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జిజ్ఞాస కోకన్వీనర్ పోరెడ్డి శ్రీజరెడ్డి, డాక్టర్ విజయ్ గణేష్వర్ రెడ్డి, డాక్టర్ భాస్కర్ రావు, వైద్య రామకృష్ణ విశ్వనాథ, జిజ్ఞాస నేషనల్ కో కన్వీనర్ డాక్టర్ రాజేష్ పాల్గొన్నారు. డాక్టర్ రంజిత్, డాక్టర్ అఖిల్, హరీష్, రోహిత్, పాల్గొన్నారు.

ర్యాలీకి సంపూర్ణ పీఆర్‌టీయూ మద్దతు

నవతెలంగాణ-చెన్నారావుపేట

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 16న అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న పెన్షన్ కాన్సిట్యూషనల్ రైట్ ర్యాలీకి, పిఆర్‌టియు టి ఎస్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, గురువారం మండల కేంద్రంలో ర్యాలీకి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌సిపిఎస్ ఈ యు రాష్ట్ర సహాధ్యక్షులు సోనబోయిన రవిచంద్ర, జిల్లా బాధ్యులు నీలం రమేష్, పాత శ్యాం ప్రసాద్, శీలం మల్లయ్య, మండల బాధ్యులు బానోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నెక్కొండ



ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయా లని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని దీక్షకుంట ముదిగొండ బంజరపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్నటువంటి కూలీలందరూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏర్పాటుచేసిన పోస్ట్‌కార్డు ఉద్యమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతుందన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని అమలు చేయాలని, ఎటువంటి షరతులు లేకుండా ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న ప్రతి ఒక్క కూలికి చట్ట ప్రకారం కనీస రోజు వారి కూలీని అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ మండల పార్టీ అధ్యక్షుడుసంఘానికి సూరయ్య ఎంపీటీసీలు సర్పంచులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

పేద ముస్లింలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లింలకు గురువారం వెంకట్రామ జంక్షన్ సమీపంలోని దయానంద కాలనీలో మహమ్మద్ సులేమాన్ సహకారంతో పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈసందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ సులేమాన్ ప్రతి సంవత్సరం చేస్తున్న విధంగానే ఈ సంవత్సరం కూడా పేదముస్లింలకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీ యమన్నారు. ఆర్థికంగా ఉన్నవారు పేదలకు సహాయం చేస్తే అల్లా ఆశీస్సులు ఉంటాయన్నారు. పేదముస్లింలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకు సులేమాన్‌ను ఆదర్శంగా తీసుకొని ఇతర దాతలు కూడా ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూచన రవీందర్, సందెల లాజర్, చంద్రమౌళి, నయీమా జహీరా, ఇనుముల విజయలు పాల్గొన్నారు.



గీత కార్మికులు ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

గీత కార్మికులు ఆర్థికంగా ఎదిగి ఎదగాలని నర్సంపేట ఎక్సైజ్ ఎస్సై రాధాకృష్ణ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని గీత కార్మిక సంఘం ఆవరణలో చెన్నారావుపేట నుంచి విడిపోతున్న రంగాపురం గీత కార్మిక సొసైటీ రిజిస్ట్రేషన్ లో భాగంగా గీత కార్మికుల సర్వసభ్య సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నాళ్లుగా చెన్నారావుపేట గీత కార్మిక సంఘంలో విలీనంగా ఉన్న రంగపురం గ్రామం ఈ రోజుతో నూతన సొసైటీగా ఆవిర్భావం చెందడం హర్షనీయమన్నారు. నేటి నుంచి రెండు సొసైటీలు విడివిడిగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తాయని అన్నారు .అలాగే సంఘములు నూతన సభ్యతలకు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల గీత కార్మికులు తమ దరఖాస్తులను అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అధికారులు అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాసు, కో అసిస్టెంట్ ఎస్ఐ సోమశేఖర్,గౌడ సంఘం అధ్యక్షులు జోరు వీరయ్యగౌడ్, మాచర్ల కొమ్మాలు ,కార్యదర్శి దొంతి సంతోష్ గౌడ్, కొయ్యడి శీను, డైరెక్టర్లు గొడిశాల సురేందర్ గౌడ్ ,మాచర్ల ఎల్ల గౌడ్, సంకటి చంద్రమౌళి ,ననుమాస నరసయ్య, బండి శంకర్, గోపగాని ప్రభాకర్, కందుల ఉపేందర్ ,రాజారాం, బత్తిని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలోనే బీసీలకు సముచిత న్యాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

తొమ్మిదేళ్లలో బీసీలను అన్ని రంగాలలో కేసిఆర్ ప్రభుత్వమే అణచివేసిందని, పల్లె పల్లెకు ఓబీసీ, ఇంటి ఇంటికి బిజెపి అనే కార్యక్రమ వాల్ పోస్టర్‌ను జాతీయ ఓబీసీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, మాజీ శాసనసభ్యులు బీజేపీ రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు మామిడాల రమేష్, జిల్లానాయకులు వనపర్తి మల్లయ్య ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరిం చారు. అనంతరం ఇంటి ఇంటికి వెళ్లి కలపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శేకర్ , సీనియర్, జిల్లా ఉపాధ్యక్షురాలు బానోతు వీరమ్మ ,శక్తి కేంద్ర ఇన్చార్జులు కొండ్లే లక్ష్మీ నరసయ్య , బ్రహ్మాచారి, మండ కార్తీక్,రమేష్,సుధాకర్, రమ్యకైక, గోపాల్, భూత అధ్యక్షులు ప్రవీణ్, వెంకటేశ్వర్లు బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా వెంకన్న మాదిగ

నవతెలంగాణ-సుబేదారి



49వ డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా అనపర్తి వెంకన్న మాదిగ ను నియమించడం జరిగింది. గురువారం ఎమ్మార్పీఎస్ ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు జన్ను సంజీవ్ ఆధ్వర్యంలో 49వ డివిజన్ కమిటీ వేయడం జరిగింది .డివిజన్ అధ్యక్షులుగా అనపర్తి వెంకన్న మాదిగ ను డివిజన్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్‌ఖన్నా నియమకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

గుడిసెవాసులకు పట్టాలందించడమే ధ్యేయం

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-వరంగల్

గుడిసేవాసులకు పట్టాలు అందించడమే తమ ధ్యేయం అని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బల్దియా పరిధి 12వ డివిజన్ కేఎల్ మహీంద్రా నగర్ లో జీవో 58,59 అమలుకై గుడిసేవాసుల కోసం మొట్ట మొదటి ఉచిత దరఖాస్తు కేంద్రం ను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గుడిసే వాసులు పూర్తి వివరాలతో దరఖాస్తు కేంద్రానికి వెళ్లాలని ఎమ్మెల్యే సూచించా రు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కావాటి కవిత,డివిజన్ అధ్యక్షులు సోల రాజు, 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్,జీవో 58,59 నిర్వహణ బాధ్యులు మర్రి శ్రీనివాస్,ఆర్టీవో మెంబెర్ గోరంట్ల మనోహర్,యూత్ నాయకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

దళిత కాలనీకి విద్యుత్ సరఫరా చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని దళిత కాలనీలో విద్యుత్ అధికారులు కాలనీవాసులను విద్యుత్ మీటర్లు బిగించుకోవాలని వేధిస్తూ కరెంటు సరఫరా నిలిపివేయడం అన్యాయమని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకుడు మారపల్లి కట్టయ్య , బిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్‌లు అన్నారు. గతంలో కాలనీవాసులు మీటర్లు బిగించుకోవాలని అధికారులు అక్రమ కనెక్షన్లు తొలగించి విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో కాలనీవాసులందరూ రాత్రి వేళలో విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడించగా, అధికారులు ఎట్టకేలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించారని తెలిపారు. మరల ప్రతి ఇంటికి మీటర్లు బిగించుకోవాలని అధికారులు కాలనీకి సరఫరా నిలిపివేశారని మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వంలో దళితుల నుండి కరెంట్ బిల్లులు వసూలు చేయడానికి 100యూనిట్లు సబ్సిడీ ఇస్తున్నామని మాయ మాటలు చెబుతూ మీటర్లు పెట్టుకోవాలని వేధించడం దురదష్టకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి దళితకాలనీవాసులు ఆగ్రహానికి గురికాకుండా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

నేడే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-దామెర

హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించనున్నట్లు రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బిల్ల రమణారెడ్డి తెలిపారు. మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీసీ వర్గాలు ఐక్యతతో పోరాడాలి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గంలోని బీసీ వర్గాలందరూ ఐక్యతతో ఏకతాటిపై నిలిచి బీసీ వర్గ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ యాదవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆ సంఘం మండల అధ్యక్షులు మాచర్ల సదానందం అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం జరుగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గం లో 90శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే ఉన్నారని, అగ్రవర్ణాలలో వెలుమాలు 0.5శాతం, రెడ్డి కులస్తులు ఐదు శాతం, ఉంటే ఇతర అగ్రవర్ణాలు 4.5శాతం మాత్రమే ఉన్నారని గుర్తు చేశారు. అత్యధిక జనాభా కలిగిన బీసీ వర్గ ప్రజలందరూ ఐక్యతతో ఉండి జనరల్ స్థానం నుండి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అన్నారు. నియోజకవ ర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పరిస్థితి అధ్వానంగా మారిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాక, సొంత ఇల్లు లేక నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంగెం మండలం చింతలపల్లి వద్ద టెక్స్టైల్ పార్క్ ప్రారంభమైతే ఉద్యోగాలు వస్తాయని ఆశతో యువత ఎదురు చూస్తుంటే, పార్కు పూర్తిస్థాయిలో నిర్మాణం కాకపోవడం బాధాకరమని అన్నారు.

ఇప్పటికైనా బీసీల అందరూ ఏకమై బీసీ అభ్యర్థికి సహాయ సహకారాలు అందించి గెలుపునకు కషిచేసి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు దుబాసి కష్ణమూర్తి, కొమ్ముల పరమేశ్వర్, అంకేశ్వరపు కుమారస్వామి పాల్గొన్నారు.

ప్రజల్లో వ్యతిరేకత రావడం వల్లే అంబేద్కర్ పేరు

నవతెలంగాణ-కాశిబుగ్గ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేసి కొత్త రాజ్యాంగాన్ని రాయాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ వాక్యాలపై ప్రజల్లో వ్యతిరేకత రావడం వల్లనే నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టారని బిజెపి సీనియర్ నాయకుడు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గురువారం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మార్టిన్ లూథర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసి రాజు ఆధ్వర్యంలో అండర్ రైల్వే బ్రిడ్జి నుండి కాశిబుగ్గలోని అంబేద్కర్ విగ్రహం వరకు బిజెపి శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో శుద్ధిచేసి క్షీరాభిషేకం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషాల పిలుపుమేరకు అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కుసుమ సతీష్, వన్నాల వెంకట రమణ, సముద్రాల పరమేశ్వర్, సతీష్‌షా, బాకం హరిశంకర్, కనుకుంట్ల రంజిత్, గొర్రె కోటి, వీరస్వామి, అజయ్, అనిల్, సుబ్రమణ్యం, రాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మట్టెవాడ

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మనందరి వాడు అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడని భారత దేశంలో నివసించే ప్రతి పౌరునికి అన్ని హక్కులు రాజ్యాంగ ద్వారా కల్పించిన రూపకర్త అని ఆయన అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఉదయం 11 గంటలకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టిఏ జంక్షన్ నుండి అండర్ బ్రిడ్జి వరకు నిర్వహించే బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



అరుణిమల ఆకాంక్షల
నవతెలంగాణ



16న గవిచర్ల మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-సంగెం

మండలంలోని గవిచర్ల ఆదర్శ పాఠశాలలో ఏప్రిల్ 16న ఆదివారం రోజు ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రెహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రవేశానికి ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆన్లైన్ సెంటర్,మీసేవలో http://telanganams.cgg.gov.in సైట్ ద్వారా తమ హాల్ టికెట్స్ ను డౌన్లోడ్ చేసుకొని గవిచర్ల మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రానికి 1గంట ముందు ఉండాలని తెలిపారు.పరీక్ష సమయం 6వ తరగతి ఉదయం10 నుండి 12గంటల వరకు,7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మధ్యానం 2 గంటల నుండి 4గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు.

మృతుల కుటుంబాలకు నాగూర్ల పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన జన్ను మైనర్ బాబు, తూర్పాటి సమ్మయ్య తల్లి తూర్పాటి సమ్మక్క, నడికూడ మండల కేంద్రానికి చెందిన తాళ్ళ మీనయ్య తండ్రి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి పరామర్శించారు. ఈ పరామర్శలో ఆయన వెంట ఉప సర్పంచ్ నాగుర్ల ధర్మారావు, నాయకులు వరికేల కిషన్‌రావు, నాగుర్ల బాపూరావు, సూరావు శివరావు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తాళ్ళ శ్యామ్ రాజ్, వైస్ చైర్మన్ గోనెల రమేష్, ప్రధాన కార్యదర్శి తాళ్ళ వంశీ, మోడీ మోహన్ రావు, కొడేపాక మొగిలి, సతీష్, యాకుబ్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-రాయపర్తి

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని సర్పంచ్ కునుసోత్ సరిత సజ్జన్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని వాంకుడోత్ తండాలో రెండవ విడత కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయగా సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కీర్తి అభిలాష్, ఉప సర్పంచ్ లకావత్ శ్రీనివాస్, వార్డ్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన వారందరికీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు

నవతెలంగాణ-సంగెం

డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన నిర్వాసితులకు అక్కడే నిర్మాణం చేసిన డబుల్ బెడ్రూం ఇండ్లలో కేటాయిస్తామని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గురువారం ఓరుగల్లు ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఖీలా వరంగల్ మండలం దూపకుంట శివారులో తమ ఇండ్ల స్థలాల్లో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో తమకు ఇండ్లను కేటాయించాలని వినతపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా దూపకుంట శివారులో నిర్మాణమైన డబుల్ బెడ్ రూంలలో ఇండ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షులు ఈసంపల్లి సంజీవ,నాయకులు అప్ప రవి తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

సంగెం మండలం లోని ఆశాలపల్లి కి చెందిన బొల్ల బోయిన కష్ణ ఇటీవల మతి చెందగా మండలం లోని ఏనుగల్ కు చెందిన ఎంపిటిసి కోల మల్లయ్య, ఏనుగల్ మాజీ సర్పంచ్ బుక్క కుమారస్వామి,మతుని బావ ఏ నుగల్ 12 వ వార్డు సభ్యులు తొర్రి లక్ష్మణ్ వనజ లు గురువారం దశదిన కర్మకు హాజరై కష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం మతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమం లో ఏనుగల్ టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాసాని వెంకట్, ఉపసర్పంచ్ పెండ్లి రమేష్,మాజీ గుండారపు సతీష్ రావు, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్ వర్మ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నల్లపు దేవేందర్, కానుగంటి రవి, గంధం దేవేందర్, దుడ్డు వెంకటేశ్వర్లు, మరియు వార్డు సభ్యులు ధోని దేవేందర్, ఎర్ర నాగుల రమేష్, దుడ్డు మహేందర్, మరియు జంగిలి కేదారి, ముద్రబోయిన హరీష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్‌పురం,టి.సోమారం,ప్రభుత్వ పాఠశాలలో ఈనెల16 ఆదివారం నుండి ఉదయం 9 గంటలకు సీనియర్ విభాగంలో స్త్రీ, పురుషులు వరంగల్ జిల్లా స్థాయి షఉటింగ్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తు న్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు రాపాక నాగయ్య, ఉపాధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీలకు వచ్చే క్రీడాకారులు ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకురావాలని అసోసియేషన్ కార్యదర్శి రమేష్ తెలియజేశారు. ఆసక్తి గల క్రీడాకారులు 9959895593, 8185081685, 8500311875 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషికి సీపీఆర్ ఎంతో ముఖ్యం

యూపీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ ప్రభుదాస్



నవతెలంగాణ-హసన్‌పర్తి

గుండెపోటుకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషికి సీపీఆర్ ఎంతో ముఖ్యమని యూపీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ ప్రభుదాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం ఎంపీడీఓ రామక్రిష్ణ ఆధ్యక్షతన అంగన్‌వాడీ టీచర్లకు, ఉపాధి హామీ, పోలీసు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి సీపీఆర్‌పైఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభుదాస్ సీపీఆర్ ఏవిధంగా చేయాలో చేసి చూపించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికి సీపీఆర్ పనివిధానంపై శిక్షణనిచ్చారు. ప్రతి ఒక్కరు సీపీఆర్ విధానం నేర్చుకోవడం వల్ల ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఎక్కడైన గుండెపోటుకు గురైనప్పుడు తక్షణం సీపీఆర్ విధానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషికి ప్రాథమిక చికిత్స అందించి సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించి బ్రతికించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన సీపీఆర్ చేయాలంటే ఒక్కొసర్కిల్‌కు 30సార్లు బ్రీతింగ్ పుష్షప్ చేస్తూ ఒక్కో సర్కిల్‌లో మనిషికి కావాల్సిన ఆక్సీజన్‌ను నోటి ద్వారా అందించే ప్రయత్నం చేయాలన్నారు. ప్రతి ఐదు సర్కిల్స్‌లో బ్రీతింగ్ సరిగా అందేలా నోటి ద్వారా గాలిని ఊదుతూ ప్రాథమిక చికిత్స అందించి 108వాహనం ద్వారా సమీపంలోని ఆసుపత్రికి తరలించి గుండెపోటు బాధితులను కాపాడవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దేశిని విజయ్‌కుమార్, ఏఎస్సై జనార్ధన్, సూపరింటెండెంట్ సునిల్, సీనియర్ అసిస్టెంట్ సత్యానారాయణ, ఏపీఓ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కంటి అద్దాల ఆలస్యంతో ప్రజల ఇబ్బందులు

నవతెలంగాణ-దంతాలపల్లి

తెలంగాణలో అంధత్వ నిర్వహణకు కంటి వెలుగు చేపడుతున్నామని సర్కార్ చెబుతున్న మాటలకు. క్షేత్రస్థాయిలో వాస్తవికతకు పొంతన కుదరడం లేదు కంటి వెలుగులో సర్కారు కేవలం దగ్గరి చూపుసమస్య ఉన్న రోగులపై మాత్రమే దృష్టి సారించింది. ప్రస్తుతం ఉమ్మడి నరసింహులపేట,దంతాలపల్లి మండలల్లో 39 గ్రామపంచాయతీలో 25 సెంటర్లో గ్రామపంచాయతీలో జరుగుతున్న కంటి వెలుగు కేంద్రాల్లోనూ కేవలం ఈ సమస్యకు సంబంధించిన రోగులకు మాత్రమే అద్దాలు సరఫరా చేస్తున్నారు. దూరపు చూపు సమస్య ఉన్నవారితో పాటు తల నొప్పి ఇతర కంటి సమస్యలకు ఈ కేంద్రాల్లో చికిత్స లభించడం లేదు. వ్యయప్రయాసలకు వచ్చి ఈ కేంద్రాలకు చేరుతున్న వద్ధులకు నిరుత్సాహం తప్పడం లేదు. అయితే కంటి వెలుగులో దూరపు చూపు సమస్య ఉన్నవారికి కూడా అద్దాలు సరఫరా చేస్తామని మండల వైద్యాధికారి చందన తెలిపారు. కేవలం దగ్గరి చూపునకు మాత్రమే చికిత్స చేస్తున్నారన్నది అవాస్తవమని అన్నారు. దూరం చూపునకు సంబంధించి ఆర్డర్ తీసుకొని అద్దాలు చేయిస్తున్నామని వివరించారు. తెలంగాణ సర్కార్ రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం జనవరి 18వ తేదీన ప్రారంభించింది. 100రోజుల పని దినాల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. మండలంలో ఇప్పటివరకు 27714 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో దగ్గర చూపునకు సంబంధించి 2968 మందికి అద్దాలు సరఫరా చేశారు. అయితే దూరపు చూపు ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులు మొత్తం 1304 మందిని గుర్తించారు. 1304 మందికి అద్దాలు ఆర్డర్లతో సరఫరా చేశారు.23442 మందికి ఎలాంటి సమస్యలు లేవని నిర్ధారించారు.

స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



హెచ్‌ఆర్ఎంఎస్ పై ప్రతీ ఒక్కరికీ అవగాహన ఉండాలి
అనుమానితులపై నిఘా ఉంచాలి
సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించాలి
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-మరిపెడ

పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, హెచ్‌ఆర్ఎంఎస్ పై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. గురువారం ఆయన మరిపెడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సాధారణ తనిఖీలు నిర్వహించారు. రికార్డ్స్, స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్‌హెచ్‌వో, మెన్‌రెస్ట్‌రూమ్, లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. తొలుత ఆయనకు పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ప్రాపర్ యూనిఫామ్ మెంటేనేన్స్ కిట్ సర్వీస్ బుక్ ను పరిశీలించారు. అదే విధంగా కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్ లో రికార్డ్స్ భద్రపరచుట, 5ఎస్ అమలు తీరును, రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ తనిఖీ చేశారు. కొత్త పోలీస్ స్టేషన్ నిర్మాణం పై అధికారులను ఆరాతీశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కషి చేయాలని సూచించారు. స్టాఫ్‌కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.

డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట తొర్రూరు డీఎస్పీ ఏ రఘు, ఎస్ హెచ్వో డి.పవన్ కుమార్, ఎస్ఐ పి.మొగిలి, మహిళా ఎస్.ఐ జె.ఝాన్సి, సీసీ చంద్రకాంత్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వేసవిలోనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి : టీఎస్ యూటీఎఫ్









నవతెలంగాణ- దంతాలపల్లి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) పదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దంతాలపల్లి మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణంలో దంతాలపల్లి,నర్సింహులపేట మండల అధ్యక్షులు కొండ యాకయ్య ఈ. మల్లయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కొండ నాగమల్లయ్య పాల్గొని టీఎస్ యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి కొరకు టీఎస్ యుటిఎఫ్ నిరంతర పోరాటాలు చేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో అదే విధంగా ప్రభుత్వ విద్యారంగం అభివద్ధిలో టీఎస్ యుటిఎఫ్ సంఘం పాత్రే గొప్పది అని కొనియాడారు. బదిలీలపై హైకోర్టులో నడుస్తున్న కేసు జూన్ 13 కు వాయిదా పడటం విచారకరం. కేసు వాయిదాను ముందుకు జరిపే విధంగా విద్యాశాఖ అధికారులు ప్రయత్నం చేయాలని తద్వారా వేసవి సెలవుల్లోనే బదిలీలు, పదోన్నతులు జరిగేటందుకు చర్యలు తీసుకోవాలి. ఒకవేళ అది సాధ్యం కాని పక్షంలో తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతులు అయినా కల్పించాలని కోరుతున్నామన్నరు. ఎనిమిదేళ్ళుగా పదోన్నతులు లేక అర్హులైన ఉపాధ్యాయులు నష్టపోతున్నారు. పాఠశాలల్లో ఖాళీల వలన విద్యార్థులకు నష్టం జరుగుతున్నది. పదోన్నతులు ఇస్తేనే నియామకాలకు ఖాళీలపై స్పష్టత వస్తుంది. కనుక వేసవి సెలవుల్లో బదిలీలు, పదోన్నతులు పూర్తి చేసి ప్రత్యక్ష నియామకాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఉడుగుల వెంకటేశ్వర్లు, పార్వతి రాథోడ్,కొమ్మనబోయిన వంశీకష్ణ, బిల్లీ కృష్ణ, పాండుల .యాకయ్య ,అందే చిరంజీవి, బండారి సోమయ్య, కె.రామారావు, కె .శ్రీనివాస్, రజిత, గణేష్, నరేష్, నరసింహులు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : టీఎస్ యుటిఎఫ్ పదవ ఆవిర్భావ వేడుకలను గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జండా ఆవిష్కరించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తేజావత్ రవీందర్, సభ్యులు కాక నరసయ్య, స్వామినాథన్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లను వెంటనే చేపట్టి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని టిఎస్ యూటిఎఫ్ మండల అధ్యక్షుడు మాచర్ల సుందర్ కుమార్ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. టిఎస్ యూటిఎఫ్10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఆర్.వి ప్రసాద్ సంఘం జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయ పోస్ట్ లు ఖాళీగా ఉండటం వలన ప్రభుత్వ విద్యా గాడి తప్పు తుందని వెంటనే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి వచ్చే విద్య సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యల పై రాజీలేని పోరాటాలు చేయడం లో టిఎస్ యూటిఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని సంఘం బలోపేతానికి కషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుగులోత్ భద్రునాయక్, మండల కార్యదర్శి వి.భాస్కర్,నాయకులు తులసీదాస్, ఏ. సుజాత, డి .లక్ష్మీదేవి,ఎం రికీ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ : టీఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మల్కం వీరస్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమామే లక్ష్యంగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పహ తో మూడు మూల స్తంభాలుగా ఆవిర్భవించి ఆ నాటినుండి నేటివరకు ఉపాధ్యాయులు, విద్యారంగ శ్రేయస్సుకు అనునిత్యం పోరాడుతూ మనందరికీ ఎన్నో విజయాలను అందిస్తున్న సంఘం టీఎస్ యుటిఎఫ్ అని కొనియాడారు. లక్ష్యాల సాధనలో, అకుంఠిత దీక్షతో పనిచేస్తున్న మన గొప్ప నాయకత్వం ఇటువంటి సంఘంలో సభ్యులుగా ఉండటం మనందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు తురస శ్రీరాములు, టీఎస్ యూటీఎఫ్ బాధ్యులు సువర్ణపాక సుబ్బారావు, కొమురయ్య,వట్టం సాయిలు,సువర్ణపాక సమ్మయ్య, జయసుధ, పూజెం రామచందర్ పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమించి నిర్మించిన ఇంటిని తొలగించాలి



ప్రశ్నిస్తే దాడులు చేయిస్తున్న ఇంటెలిజెన్సీ పోలీసు
తమకు న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

పబ్లిక్ రోడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మించుకోవడమే కాకుండా తమకు దారి లేదంటూ ఇంటెలిజెన్స్ విభాగంలో పని చేసే ఓ కానిస్టేబుల్ ఇబ్బంది పెడుతున్నారని బాధితులు కన్నీరుపెట్టుకున్నారు. బాధితులు జంజిరాల అమరనాథ్, స్వాతి బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్ ఆర్టీఏ ఆఫీసు వెనక తమ ఇల్లు ఉందన్నారు. మా ఇంటికి పడమర వైపున ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసే పోలీస్ కానిస్టేబుల్ చెన్నూరి దేవేందర్ ఇల్లు నిర్మించుకున్నాడన్నారు. అయితే ఇంటికి పడమర వైపు 30 ఫీట్ల రోడ్డు ఉందని, ఆ రోడ్డును దేవేందర్ సైతం తను ఇల్లు నిర్మించుకునే క్రమంలో కార్పొరేషన్ కు సమర్పించిన ప్లాన్ కాపీలో కూడా చూపించారని చెప్పారు. దేవేందర్ మాత్రం 30 ఫీట్ల రోడ్డులో సుమారు 12 ఫీట్ల రోడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా పబ్లిక్ రోడ్డును అక్రమంగా రిజిస్ట్రేషన్ సైతం చేయించాడని చెప్పారు. ఈ విషయమై తాము కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేశామని, వారు పట్టించుకోకపోతే లోకాయుక్తకు సైతం వెళ్లామన్నారు. లోకాయుక్త అధికారులు మున్సిపల్ కమిషనర్‌కు చెన్నూరి దేవేందర్ అక్రమనిర్మాణంపై అమరనాథ్ చేసిన ఫిర్యాదుపై విచారణ జరపాలంటూ ఆదేశాలు జారీచేశారని చెప్పారు.అయితే నోటీసులతో సరిపెట్టిన అధికారులు నేటి వరకు చెన్నూరు దేవేందర్ నిర్మించిన అక్రమ నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఎన్నిసార్లు కార్యాలయం చుట్టుతిరిగినా పట్టించుకోలేదని కన్నీరు పెట్టుకున్నారు. దాడులుచేస్తున్నాడు.తమకు పడమర వైపు రోడ్డు ఉందనడంతో పాటు అక్రమ నిర్మాణంపై అధికారులకు ఫిర్యాదు చేయడంతో కక్ష పెంచుకొని కానిస్టేబుల్ దేవేందర్ తమపై దాడులకు సైతం దిగాడని బాధితులు జంజిరాల అమరనాథ్-స్వాతి రోదించారు. తమపై దాడులు కూడా చేస్తే ఎంజీఎంలో చికిత్స సైతం పొందినట్లు వెల్లడించారు. సదరు కానిస్టేబుల్ అక్రమ నిర్మాణం, దాడుల విషయమై బుధవారం సీపీని కలుస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉప సర్పంచ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన సర్పంచ్‌పై విచారణ

మాజీ ఉపసర్పంచ్‌పై అసభ్య పదజాలంతో సర్పంచ్ దూషణ - కోపోద్రిక్తులై సర్పంచ్... కాలర్ పట్టిన మాజీ ఉప సర్పంచ్ సావిత్రి

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఇస్లావత్ తండా ఉపసర్పంచ్ పీర్యా సంతకాన్ని ఫోర్జరీ చేసి స్థానిక సర్పంచ్ ఇస్లావత్ రమేశ్ డబ్బులు డ్రా చేశారని వరంగల్ డీపీవో కల్పనకు పిర్యాదు చేయగా గురువారం ఎంపీవో పాక శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్యాలయం లో విచారణ చేపట్టారు. ఎంపీవో శ్రీనివాస్ సర్పంచి, ఉపసర్పంచి, సెక్రటరీల వాంగ్మూలం నమోదు చేసుకుంటున్న క్రమంలో సర్పంచ్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ సావిత్రిని అసభ్య పదజాలంతో దూషించాడు. దీంతో ఆమె ఆవేశంతో రమేష్ గల్లాపట్టుకుని నిలదీసింది. వారిని సముదాయించి ఎంపీవో ఎంక్వైరీ పూర్తి చేశారు. ఫిబ్రవరి, మార్చి నెలలో రూ.81వేలు, 95వేలు రెండు చెక్కులు సర్పంచి రమేష్.ఉపసర్పంచ్ పీర్యా సంతకాన్ని ఫోర్జరీ చేసి డ్రా చేశారని తేలిందని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తానని అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం సర్పంచ్ , ఉపసర్పంచ్ వర్గీయులు జీపీ ఆఫీస్ బయట ఒకరినొకరు దూషించుకుంటూ కొట్టుకున్నారు.

పాత కక్ష్యలతోనే నాపై ఆరోపణలు : సర్పంచ్ ఇస్లావత్ రమేష్



గతంలో పలు ఆరోపణల తో పదవి నుంచి తొలగిన మాజీ ఉప సర్పంచ్ సావిత్రి నాపై పాత కక్ష్య సాధింపు చర్యలకుదిగి నాపై దాడిగి దిగారు. అధికారులు విచారణ జరిపి రుజువు కావడం తోనే తీసుకునే చర్యలకు బాధ్యత వహిస్తానని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్



నవతెలంగాణ-పెద్దవంగర

బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆపార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి బలమైన కేడర్ ఉందని, పార్టీ సంస్థాగత నిర్మాణంపై నాయకులు దష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మాయ మాటలతో మభ్యపెడుతుందని విమర్శించారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ను సాగనంపాలని, అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కమిటీ వివరాలను ఆయన ప్రకటించారు. మండల పట్టణ అధ్యక్షుడిగా అనపురం శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడిగా రంగు మురళి, ప్రధాన కార్యదర్శిగా పొడిశెట్టి సైదులు, ఓరిగంటి సతీష్, వేముల యాకన్న, కోశాధికారిగా ఇస్లావత్ రవి, మహిళా అధ్యక్షురాలుగా చిలుక దేవేంద్ర, మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఈదురు సైదులు, ఉపాధ్యక్షులుగా గద్దల స్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా బానోత్ సీతారాం నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ జాను, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా కాలేటి కరుణాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

16న ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

సిపిఎస్ రద్దు కై ఏప్రిల్ 16న జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య శ్రీకాంత్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కోదండరామ స్వామి ఫంక్షన్ హాల్లో టిఎస్‌సిపిఎస్‌ఈయు మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో టిఎస్‌సిపిఎస్‌ఈయు రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య శ్రీకాంత్ నాయక్ మాట్లాడుత నూతన పెన్షన్ ఉద్యోగాలకు శాపంగామారిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ తో ఏప్రిల్ 16వ తారీఖున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీను జయప్రదం చేయాలని ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌సిపిఎస్‌ఈయు జిల్లా నాయకులు భానోత్ రవీందర్, కారణ్ సింగ్, గంగావత్ శ్రీను, సురేష్, నాగేశ్వరరావు, గుగులోత్ రవీందర్, టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రంగన్న, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలీసు బ్యూరో చైర్మన్ ఆశోదా భాస్కర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బిర్రు యాకయ్య జాతీయ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి యాకన్నలు ప్రభుత్వం డిమాండ్ చేశారు మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగాన్ని కొన్నేళ్లుగా కష్టపడి రాసి మన దేశానికి అన్ని విధాలుగా అన్ని రంగాలుగా అన్ని వర్గాల అభివద్ధి కోసం రచించిన రాజ్యాంగమే నేడు మనం వాడుతున్నామని అన్నారు దేశాలలో ఎక్కడ లేని విధంగా ఇంత పెద్ద రాజ్యాంగాన్ని రాసిన ఘనత అంబేద్కర్ అని అన్నారు అలాంటి గొప్ప వ్యక్తి వేడుకను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని అన్నారు ఆనాడు ఆ రాజ్యాంగం రాయడం వల్ల మనదేశ ప్రజలం ఈరోజు ఆది వర్గాలకు రిజర్వేషన్లకు ఆ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయి అంటే ఆయన రాసిన రాజ్యాంగం అని అన్నారు ప్రజాసంఘాల నేతలు రాజకీయ పార్టీలతో కలుపుకొని అధికారికంగా నిర్వహించడం కోసం కషి చేయాలని అన్నారు.

కుటుంబాలను కలిపే అద్భుత చిత్రం 'బలగం'

నవతెలంగాణ-పెద్దవంగర

అడుగంటి పోతున్న సంస్కృతి సాంప్రదాయాలను నిలబెడుతూ, వీడిపోయిన కుటుంబాలను కలిపే అద్భుత చిత్రం 'బలగం' అని చిన్నవంగర గ్రామ ప్రముఖులు మెట్టు సౌజన్య నగేష్, జలగం శేఖర్, యాసారపు క్రిష్ణ అన్నారు. గురువారం గ్రామస్తులకు 'బలగం' సినిమా ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి సమాజంలో మనుషుల మధ్య చెదిరిపోతున్న అనుబంధాలు, ఆప్యాయతలను తెలుపుతూ మనుషుల విలువలను గుర్తుచేసే సినిమా 'బలగం' అని కొనియాడారు. వీడిపోయిన బంధాలను సైతం మరల కలుపుతూ కుటుంబ సభ్యులను ఏకతాటిపైకి ఈ సినిమా ద్వారా తీసుకురావడం హర్షించదగ్గ విషయం అన్నారు. గ్రామాల్లో సుదీర్ఘకాలంగా విడిపోయిన బంధాలను బలపరుస్తున్న 'బలగం' సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఇకనైనా ప్రతి కుటుంబం కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు. సినిమా చూస్తూ ప్రతి ఒక్కరూ కన్నీటి పర్యంతమయ్యారు. సినిమాను వీక్షించిన వారిలో పబ్బతి సంతోష్, ముస్కు మహేందర్, యాసారపు రవి, వడిచెర్ల కుమార్, శివరాత్రి సోమనర్సు, శివరాత్రి యాకయ్య, కనుకుంట్ల మహేష్, ఓరుగంటి సందీప్, గ్రామస్తులు ఉన్నారు.

మహాఅన్నదాన కార్యక్రమానికి చేయూత

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తపేట, గంధంపల్లి గ్రామంలో ఏప్రిల్ 14 వ తారీఖున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ, జయంతి సందర్భంగా కొత్తపేట, గంధంపల్లి అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఇల్లందుకు చెందిన మణి జనరల్ హాస్పిటల్ యజమాని బచ్చలకూరి కర్ణాకర్ క్వింటా బియ్యం గురువారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ బచ్చలకూరి కర్ణాకర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుపేద కుటుంబాలకు తనవంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తూ ఎంతో మందికి అండగా నిలుస్తున్నాడని, అందులో భాగమే మహా అన్నదాన కార్యక్రమానికి క్వింటా బియ్యం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాత గణేష్, వార్డు మెంబరు పుల్లూరి సుధాకర్, దళితరత్న పుల్లూరి బాలరాజు, వేంపల్లి ఉదయ్, రమేష్, తుడుం రాజేష్, పల్లెపంగు ఉపేందర్, నారపంగు రాంబాబు, వందుల శ్రీను, మాతంగి ఉపేందర్, కస్తాల నవీన్, పుల్లూరి రంజిత్, ప్రశాంత్, ఇనుపనూరి ప్రసాద్, బైగళ్ల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట దర్గాలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-కాజీపేట

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని చారిత్రాత్మక కాజీపేట దర్గా నందుగల అఫ్జల్ బీయాబాని దర్గాలో, దర్గా పీఠాధిపతి కుసుర్ పాషా ఆధ్వర్యంలో సర్వమత పెద్దలతో కూడిన ఇఫ్తార్ విందు గురువారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విఫ్ దాస్యం వినయ్‌భాస్కర్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్,తూర్పు శాసన సభ్యులు నన్నపనేని నరేందర్,శాసన మండలి సభ్యులు బస్వరాజ్ సారయ్య హాజరై ఇఫ్తార్ విందు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతికగా కాజీపేట దర్గా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు మతాలకు సమాన న్యాయం కల్పిస్తుంది అన్నారు. కాజీపేట ఏసీపి శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



7

జయశంకర్-భూపాలపల్లి, ములుగు

శుక్రవారం 14 ఏప్రిల్ 2023

నేడు సత్యాగ్రహ దీక్ష సభ : ఎమ్మెల్యే

నవతెలంగాణ - ములుగు

నేడు మంచిర్యాలలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సత్యాగ్రహ దీక్ష సభకు ములుగు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క ప్రకటనలో కోరారు. రాహుల్ గాంధీ పై బీజేపీ మోపిన తప్పుడు కేసులను వ్యతిరేకిస్తూ నేడు మంచిర్యాలలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నిర్వహించే సత్యాగ్రహ సభలో పాల్గొని మద్దతు తెలుపాలని కోరారు.

స్పాన్సర్‌షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా ఇన్‌చార్జి సంక్షేమ అధికారి టి శైలజ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మిషన్ వాత్సల్య పథకం ద్వారా అమలు చేస్తున్న స్పాన్సర్ షిప్ పథకానికి జిల్లాలోని అనాథ, పాక్షిక అనాథ, పేదరకం, అనారోగ్యంతో బాధ పడుతున్న బాలలు ఆర్థిక చేయూతను పొందేందుకు, విద్య, వైద్య, అభివృద్ధి అవసరాల కోసం దరఖాస్తులు చేసుకో వాలని జిల్లా ఇన్‌చార్జి సంక్షేమాధికారి టి శైలజ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఆరు సంవత్సరాల పై బడి పద్దెనిమిది సంవత్సరాల లోపు బాలలు మాత్రమే ఈ పథకం ద్వారా లబ్ది పొందేందుకు అర్హులని అన్నారు. స్పాన్సర్‌షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు ఫారంతో పాటు బాలల స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, తల్లి/తండ్రి/సంరక్షకుల ఆధార్ కార్డ్, తల్లి/తండ్రి/తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రం, కులం, ఆదాయం, నివాసం, బ్యాంక్ ఖాతా మొదలైన వివరాలతో దరఖాస్తు ఫారాన్ని స్థానిక అంగన్వాడీ టీచర్‌కు అందచేయాలన్నారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, బాల సదనాల్లో ఉంటూ విద్యానభ్యసించే వారు ఈ పథకం ద్వారా లబ్ది పొందుటకు అనర్హులని తెలిపారు. ఇంటి వద్ద నుండి ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యానభ్యసించే వారు మాత్రమే అర్హులు అని తెలిపారు. ఈ దరఖాస్తులను స్థానిక అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్, సీడీపీఓలు ధృవీకరించి జిల్లా బాలల పరిరక్షణ విభాగం కార్యాలయంలో అందజేస్తారని తెలిపారు. వాటిని పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తారని అన్నారు. ఎంపికైన బాలలకు నెలకు రూ.4వేల చొప్పున అందించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు స్థానిక అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్, సీడీపీఓ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయాల్లో సంప్రదించాలని డీడబ్ల్యూఓ తెలిపారు.

మార్చురీ ఏర్పాటు చేయాలి : 'చల్లా'

నవతెలంగాణ - కాటారం

ఐదు మండలాలకు కూడలి అయిన కాటారం లో పోస్ట్ మార్టం మార్చురీ గది ఏర్పాటు చేయాలని కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి కోరారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును హైదరాబాద్ లో కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రి స్పందిస్తూ వీలైనంత త్వరలో మార్చురీ నిర్మానానికి నిధులు విడుదల చేయనున్నట్లు హామీ ఇచ్చారని చల్ల నారాయణరెడ్డి తెలిపారు.

16న మోడల్ స్కూల్ అడ్మిషన్స్ ఎంట్రన్స్ పరీక్ష

నవతెలంగాణ-గణపురం

ఈనెల 16న మోడల్ పాఠశాలలో అడ్మిషన్స్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు. 7వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇదివరకే అప్లై చేసుకున్న విద్యార్థులు telanganams.cgg.gov.in వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకుని సకాలంలో పరీక్షకు హాజరు కావాలని కోరారు.

వికలాంగులకు బస్ పాసులు పంపిణీ

నవతెలంగాణ - కాటారం

అర్హులైన వికలాంగులకు బస్ పాసులు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమాదేవి తెలిపారు. వికలాంగులకు అందుబాటులో బస్సు పాసులను అందజేసేందుకు కాటారం మండల కేంద్రంలో మంథని వైపునకు, మహదేవపూర్ వైపునకు గల రెండు బస్సు స్టేషన్లలో గురు, శుక్రవారాలలో ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేసి పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. సదరం సర్టిఫికెట్లు కలిగిన వికలాంగులు కాటారంలోనే ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో ఆర్టీసీకి చెందిన ఉద్యోగులు అందించే బస్సు పాసులను తీసుకోవాలని కోరారు.

అంబేద్కర్ అహింసా విప్లవ యోధుడు

డాక్టర్ ఎల్ లక్ష్మీనారాయణ నాయక్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో లబ్ధి చేకూరేలా రాజ్యాంగ రచన చేయలేదని, అభివద్ధి చెందిన వర్గాలకు, అణగారిన వర్గాలకు దారి చూపిన మార్గదర్శకుడని పీసీసీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్ అన్నారు. 132వ అంబేద్కర్ జయంతి సందర్భంగా గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అంబేద్కర్ ను దళిత వర్గాలకు, గిరిజన వర్గాలకు మాత్రమే పరిమితం చేసేలా అభివృద్ధి చెందిన వర్గాలకు చెందిన నాయకులు, పాలక వర్గాలు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను మొక్కుబడిగా నిర్వహిస్తున్నారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే ఉన్నత వర్గాలకు కూడా లబ్ధి చేకూరిందనే విషయాన్ని గమనించక పోవడం బాధాకరమన్నారు. ఆర్థిక దోపిడీ కానీ, సామాజిక దోపిడీ కానీ, మానసిక అణిచివేత నుండి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేయడం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమైందన్నారు. అంటరానితనం, అస్పృశ్యత, అణచివేత దోపిడీ తదితర సామాజిక రుగ్మతలకు పరిష్కారం చూపి అభివృద్ధి చెందిన వర్గాలకు-అణగారిన వర్గాలకు మార్గ నిర్దేశం చేసిన మార్గదర్శకుడు అంబేద్కర్ అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని జాతీయ పండుగగా నిర్వహించుకోవాలని కోరారు.

నేడు కొమ్మూరి ఆధ్వర్యంలో ఇఫ్తార్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

పిసిసి సభ్యులు, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నేటి సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్ధిపేట రోడ్డులోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పల్లె పల్లెకు ఓబీసీ బిజేపీ కార్యక్రమం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు దొంగల రాజేందర్ అధ్వర్యంలో గురువారం పల్లె పల్లెకు ఓబీసీ మోర్చ గడప గడపకు బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గడప గడపకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బీసీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో మంత్రివర్గంలో మొదటిసారి 27 మందికి బిసిలకు స్థానం కల్పించారన్నారు. ఓబిసి విద్యార్థులకు సైనిక్ నవోదయ, కేంద్ర విశ్వవిద్యాలయంలో 27 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం బీసీలను రాజకీయ లబ్ది కోసమే వాడుకుంటున్నాడని అన్నారు. రాష్ట్రంలో ఇంత వరకు బిసి కార్పొరేషన్ రుణాలు ఇవ్వడం లేదన్నారు. బీసీలకు రాష్ట్ర బడ్జెట్లో తక్కువ కేటాయించి వారి అభివద్ధిని కాలరాస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా, అభివద్ధి పథంలో నడిపించకుంటే వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు రాజకీయ సమాధి కడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బట్టు రవి, దళిత మోర్చ రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మాధసు మొగిలి, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, బీజేపీ నాయకులు బొద్దుల మొగిలి, గిస సంపత్, సోమ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే సర్వం వ్యాపారం....



రోడ్డు విస్తరణ లక్ష్యానికి తూట్లు పట్టించుకోని పంచాయతీ అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి

దిన దినం అభివృద్ధి చెందుతున్న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సీఎం కేసీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించి రోడ్ల విస్తరణకు శ్రీకారం చుట్టారు. పాలకుర్తి చౌరస్తా నుండి నాలుగు వైపులా నాలుగు కిలోమీటర్లు రోడ్ల విస్తరణకు రూ.21కోట్ల24 లక్షలు మంజూరు చేయించడంతో నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు, అండర్ డ్రైనేజీ, సెంటర్ లైటింగ్, రోడ్డు డివైడర్ పనులను ప్రతిష్టాత్మకంగా పూర్తి చేశారు. రోడ్డు విస్తరణ జరిగినప్పటికీ వ్యాపారం, వాహనాల నిలుపుదల రోడ్లపైనే ఉండడంతో విస్తరణ చేసిన రోడ్డు ఇరుకుగా మారింది. వ్యాపారంతో పాటు వాహనాల నిలుపుదల నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. రోడ్డు విస్తరణతో నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో మార్పు తీసుకురావాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కలలు కన్నప్పటికీ రోడ్డు విస్తరణ లక్ష్యానికి తూట్లు పడ్డాయి. ప్రతిష్టాత్మకంగా రోడ్డు విస్తరణ జరిగినప్పటికీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా పాలకుర్తి రోడ్డు విస్తరణ తయారయింది. పాలకుర్తి చౌరస్తా వాహనదారులతో రద్దీగా ఉన్నప్పటికీ వాహనాల పార్కింగ్ కు కష్టతరంగా మారింది. ఫుట్ పాత్ లపై వాహనాల పార్కింగ్ చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా యదేచ్ఛగా వ్యాపారం చేసుకోవడంతో వాహనాలన్నీ రోడ్డుపైనే పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. డ్రైనేజీ దాటి వ్యాపారం చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ పంచాయతీ అధికారులు ఫుట్ పాత్ వద్ద ఏర్పాటుచేసిన తెల్ల గీత దాటి రావద్దని ఆంక్షలు ఇవ్వడం పట్ల సర్వత్ర అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన షాపులన్నింటినీ తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్డు విస్తరణ జరిగినప్పటికీ వ్యాపారం కోసం రోడ్డునే ఆక్రమించుకోవడం గమనహారం. పాలకుర్తి చౌరస్తా తో పాటు నాలుగు వైపులా నాలుగు కిలోమీటర్ల మేర సుందరంగా అభివద్ధి చేసినప్పటికీ రోడ్డు ఆక్రమణకు గురికావడం విశేషం.

గుత్తేదారుతో ఈఎంసి అధికారులు కుమ్మక్కు : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఈఎంసి,ఇరిగేషన్ అధికారులు మల్లారం పేద్దపల్లి జిల్లా చిన్న ఓదాల మానేరుపై నిర్మాణం చేపట్టిన చెక్ డ్యామ్ గుత్తేదారుతో కుమ్మకై మండలంలోని మల్లారం చిన చెరువు మట్టిని దొడ్డిదారిన తరలిస్తున్నారని ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు ఆరోపించారు. గురు వారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఈఎంసి అధి కారులకు చిత్తశుద్ధి ఉంటే పేద్దపల్లి జిల్లాకు నాలుగు చెక్ డ్యాప్ లు మంజూరు చేసి, మల్హర్ మండలానికి ఒక చెక్ డ్యామ్ కూడా మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా చెక్ డ్యామ్‌కు భూపాలపల్లి జిల్లా చెరువు మట్టిని తరలించడానికి గుత్తేదారుకు అనుమతులు ఇచ్చిన అధికారులు భూపాలపల్లి జిల్లాకు మొండి చేయి చూపడం సిగ్గు చేటన్నారు. రైతులకు సేంద్రియ ఎరువులా పనిచేసే మట్టిని తరలించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు.ఇప్పటికైనా అక్రమ మట్టి రవాణా అపకుంటే అడ్డుకుంటామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనగామ బాపు, విజయగిరి సమ్మయ్య,చిన మల్లయ్య, పోచయ్య, రాజయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

'కుసుమ జగదీష్'కు పరామర్శ

నవతెలంగాణ - ములుగు



కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్‌ను గురువారం శాసన మండలి మాజీ విప్ బొడకుంటి వేంకటేశ్వర్లు, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సాంబారి సమ్మ రావు కలిసి పరామర్శించారు. అరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, అదికార ప్రతినిధి ముడుతన పెళ్లి మోహన్,బల్గురి నవీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆర్థికసాయం

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం కాశిందేవిపేట గ్రామం రాంనగర్ తండాకు చెందిన భట్టు సమ్మక్క అనారోగ్యంతో మరణించింది. గురువారం సమ్మక్క పార్థివ దేహనికీ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.2500 ఆర్థిక సాయం మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బట్టు రాములు, రాజేందర్, రాజు,రాములు, గోపాల్, భిక్ష పతి పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : జెడ్పీటీసీ

నవతెలంగాణ-చిట్యాల



కంటి వెలుగు శిబిలాన్ని సద్వినియం చేసుకోవాలని జడ్పిటిసి సాగర్ అన్నారు. గురువారం మండలంలోని పసిగడ్డ తండా గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పిటిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుల నివారణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్య రజిత రాజు నాయక్, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



చలో వరంగల్ విజయవంతం చేయాలి

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి కోరారు గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య కళాశాల సంఘమిత్ర డిగ్రీ కళాశాల లో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగ మార్చ్ చలో వరంగల్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ టిఎస్పిఎస్ లీకేజీ బాధ్యులైన మంత్రి కేటీఆర్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపుమేరకు ఏప్రిల్15 న వరంగల్ లో నిరుద్యోగ మార్చ్ ర్యాలీ ఉంటుందని తెలిపారు.ఈ ర్యాలీ కాకతీయ యూనివర్సిటీ హానుమకొండ నుండి అంబేద్కర్ విగ్రహం పబ్లిక్ గార్డెన్ వరకు కొనసాగుతుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా నిరుద్యోగులు విద్యార్థులు మేధావులు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కన్నం యుగెందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కోరే సుధాకర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు కడారి మాలతి, మీడియా సెల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంఆర్డిఎస్ కేంద్రంలో పెళ్లిరోజు వేడుకలు

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని చెవిటి, మూగ విద్యార్థుల ఆశ్రమం(హెచ్ఎంఆర్డిఎ)స్ లో గురువారం భూపాల పల్లి ఏరియా కేటికే ఓ సి-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్-సంధ్యలు దివ్యాంగ విద్యార్థుల సమక్షంలో వివాహ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులతో సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం పిల్లలకి భోజనం,పళ్ళు,టవల్స్ పంపిణీ చేశారు. హెచ్ఎమ్ఆర్డిఎస్ యాజమాన్యం విజ్ఞప్తి మేరకు పిల్లల వేసవి ఉపశమనం కొరకు ఎయిర్ కూలర్ ని వారు బహూకరించారు. ఈ కార్యక్రమంలో వారి కుమారుడు అభిలాష్ ,కుమార్తె డాక్టర్ అలేఖ్య ,అల్లుడు డాక్టర్ రాము ,ఓవర్మెన్ అబ్దుల్ అలీమ్ ,రమేష్ ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీఓ-68ని పటిష్టంగా అమలు చేయాలి

ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్షక సతీష్ డిమాండ్

నవతెలంగాణ - ములుగు



ఏజెన్సీ ప్రాంతంలో జీఓ 68ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా హాస్పిటల్ డిసిహెచ్ఓ డాక్టర్ జగదీష్‌కు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం మెమోరాండం అందించారు.ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులకు సర్వహక్కులు కల్పించినప్పటికీ 5వ ఏజెన్సీ ప్రాంతంలో జీఓ ఎంఎస్ నెంబర్ 68 ప్రకారం వైద్య, ఆరోగ్య శాఖలలో ఉద్యోగ అవకాశాలు 100 శాతం కల్పించాల్సి ఉండగా ఆదివాసి యువతి, యువకులతో ఎందుకు ఉద్యోగ నియమకాలు జరపలేదని అధికారులను ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతానికి 1970 సంవత్సరం తర్వాత మైదాన ప్రాంతం నుండి ఏజెన్సీ ప్రాంతాలకు వలసలు వస్తున్న గిరినేతరులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆదివాసుల హక్కులు, చట్టాలను, జీఓలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళా సంక్షేమ పరిషత్ ములుగు ప్రధాన కార్యదర్శి చేల శమంతకమణి, ఏటూరు నాగారం డివిజన్ అధ్యక్షులు టింగ బుచ్చయ్య, ఏటూరునాగారం మండల అధ్యక్షురాలు పాయం భారతి,ఉపాధ్యక్షురాలు సోలం అరుణకుమారి, యాలం రామలక్ష్మి, బండ రమ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-మంగపేట



ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటీఎఫ్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని చుంచుపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జెండాను సంఘం సీనియర్ కార్యకర్త జడ్పిహెచ్ఎస్ రాజుపేట ప్రధానో పాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గొప్ప సమ్మారావు మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలుగా బదిలీలు, పదోన్నతులు లేక ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం కోర్టు కేసు విషయంలో జోక్యం చేసుకొని బదిలీలు, పదోన్నతులను వేసవి సెలవుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పొడెం సమ్మయ్య, జిల్లా కార్యదర్శి ములుకాల వెంకటస్వామి, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గుండం పురుషోత్తం, సతీష్ కుమార్, ఉపాధ్యాయులు తల్లడి నాగేశ్వరరావు, శాంతకుమారి, పి.భాగ్యలక్ష్మి విజయ, సంధ్య గంగాభవాని, నర్సింగరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను తొలగించాలి : వీరయ్య

నతెలంగాణ-మంగపేట

1950 డిసెంబర్ 7న రాష్ట్రపతి గెజిట్ ప్రకారం ఏజన్సీ ఏరియా, ప్రాంతముగా గుర్తించబడ్డ మంగపేట మండలంలో గిరిజనేతరులు నిర్మి స్తున్న అక్రమ నిర్మాణాలను తొలగిం చాలని మన్యసీమ(డోలుదెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గంపోనిగూడెం గిరిజన గ్రామంలో బీసీ మేర కులానికి చెందిన ఇంటి స్థలాన్ని దళిత కులానికి చెందిన పగిడిపల్లి వెంకటేశ్వర్లు గిరిజన చట్టాలను వ్యతిరేకిస్తూ దౌర్జన్యంగా లాక్కొని షెడ్డు నిర్మించారని ప్రకటనలో ఆరోపించారు. మంగపేట మండలం ఏజన్సీ ఏరియా కనుక ఇక్కడ గిరిజనేతరులకు ఇల్ల స్థలాలు, ప్రభుత్వ భూములు అసైన్డ్ చేయడం కుదరదని నిభంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవన నిర్మాణాలను ఆపాలని ఎల్టీఆర్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని వీరయ్య పేర్కొన్నారు. మండలంలో అధికారులు ఎల్టీఆర్, 1/59, 1/70, పెసా చట్టాలను గౌరవించాలని విస్తత స్టాండింగ్ ఆర్డర్ లను కచ్చితంగా పాటించాలంటూ తహసీల్దార్‌కు ఆదేశాలున్నాయన్నారు. మండలంలో గిరిజన చట్టాలను, గిరిజనుల ఉద్యోగ ఉపాది అవకాశాలను అడ్డుకుంటూ అభివద్ధి నిరోదకులుగా మారిన గిరిజనేతరులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రకటనలో కోరారు.

సత్యాగ్రహ దీక్ష విజయవంతం చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా నేడు శుక్రవారం మంచిర్యాల జిల్లాలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే,టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, తెలంగాణ ఇంచార్జి మణిక్ రావు ఠాక్రే ,ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరవుతున్నారని, దీక్షను విజయవంతం చేయాలని కాంగ్రెస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, ఎంపీపీ మల్హర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కొయ్యూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని దీక్షను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సర్పంచ్ లు రమేష్,స్వరూప బాపు, ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, తిరుపతి రావు, రమేష్ రెడ్డి,మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, నాయకులు భోగే మల్లయ్య, చిగురి సదయ్య, రాజ సమ్మయ్య, విజయగిరి సమ్మయ్య, లక్ష్మీ రాజు, చంద్రగిరి అశోక్ పాల్గొన్నారు.

ప్రజా సేవలో యువత ముందుండాలి : బీజేవైఎం

నవతెలంగాణ- తాడ్వాయి

ప్రజాసేవలో యువత ముందుండాలని బీజేవైఎం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మాదరి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. గురువారం పలు సంక్షేమ కార్యక్రమాల్లో పాలొని శ్రీకాంత్ మాట్లాడారు. అధికార దర్పంతో ప్రవర్తించిన ఎందరో కాలగర్భంలో కలిసిపోయారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని ఆత్మహత్యలపై సిబిఐ దర్యాప్తు చేయించాలని సూచించారు. ఈసారి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి బిజెపి కార్యకర్త, బీజేవైఎం కార్యకర్త లు కంకణ బద్ధులై కృషి చేయాలని కోరారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ కార్యం ఇస్తారు యోజన కింద పార్టీ, దాని పథకాల గురించి ప్రతి ఇంట్లో ప్రచారం చేయాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ స్వరాజ్ యోజన కింద ఆయుష్మాన్ భారత్, అభియాన్ కిసాన్ కళ్యాణ్ మరియు కౌశల్ వికాస్ యోజన తదితర సంక్షేమ పథకాలను కేంద్రం పేద ప్రజల గురించి ప్రవేశపెట్టిందన్నారు. పేద ప్రజల సంక్షేమం గురించి బీజేవైఎం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.

'చేపలు పట్టే హక్కు గంగపుత్రులకే ఇవ్వాలి'

నవతెలంగాణ-గణపురం



చెరువుల్లో చేపలు పట్టే హక్కు గంగపుత్రులకే ఇవ్వాలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజేష్ కన్నా, జిల్లా ఉపాధ్యక్షులు సేగ్గం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంపటి భువన సుందర్ కోరారు. గురువారం మత్య శాఖ కార్యాలయం లో జిల్లా మత్య శాఖ అధికారి అవినాష్‌కు వినతి పత్రం అందించారు. తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా మాట్లాడుతూ.. గంగపుత్ర గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభ సాక్షిగా చేపల చెరువుల్లో చేపల వేటపై మొదటి హక్కు సంప్రదాయ మత్స్య కారులు బెస్త గంగపుత్రలదేనని స్పష్టం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వాల తరపున మత్స్యకార సంక్షేమ పథకాల్లో భాగంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న మత్స్య సహకార సంఘాలు, మహిళా మత్స్య సంఘాలు మార్కెటింగ్ సొసైటీలు ఇతర సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో గంగపుత్రలకే ప్రాధాన్యత కల్పించాలన్నారు.

కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలుగా 'శానం నిర్మల'

నవతెలంగాణ-మంగపేట



కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలుగా తిమ్మంపేటకు చెందిన శానం నిర్మలను నియమించినట్లు కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మీ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మండల పార్టీ ఇంచార్జ్ గుమ్మడి సోమయ్యలతో హాజరై మాట్లాడారు. ఏఐసీసీ మహిళా కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండలంలో మహిళా కాంగ్రెస్ నూతన కమిటీని నియమించినట్లు తెలిపారు. మండల మహిళా నాయ కులు, కార్యకర్తల అభిప్రారం మేరకు మహిళా అధ్యక్షురాలుగా తిమ్మంపేటకు చెందిన శానం నిర్మల, ఉపాధ్యక్షురాలుగా తక్కలపల్లి లక్ష్మి, కొమరం సుశీల, ప్రధానకార్యదర్శిగా జి చింత చంద్రావతి, కోశాధికారిగా బేత తిరుపతమ్మ కార్యదర్శిగా జి సయ్యద్ రేష్మ, సహాయకార్యదర్శిగా చదలవాడ లక్ష్మి, ప్రచార కార్యదర్శిగా ఈసం సరితను ఏకగ్రీవంగా నియమించినట్లు తెలిపారు. బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు హిదాయతుల్లా, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-గణపురం



అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో గురువారం గణపురంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. వ్యాసరచన కార్యక్రమం అనంతరం గ్రంథాలయ పాలకుడు ఆదిమూల మురళీధర్. బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ కనబరిచేందుకే ఈ వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రోబెల్ మోడల్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు పబ్బుశంకర్. రమేష్, తదితరులు పాల్గొన్నారు

నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలి

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్

నవతెలంగాణ-గణపురం

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 15న వరంగల్ లో జరిగే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమం విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం టిఎస్పిఎస్సీ పేపర్ లీక్ వల్ల లక్షలాది మంది రోడ్డున పడ్డారని అన్నారు. ఆర్థికంగా మానసికంగా నిరుద్యోగులు ఇబ్బందులకు గురవుతూ తీవ్ర నష్టానికి గురవుతున్నారని అన్నారు. టిఎస్పిఎస్సి పేపర్ లీక్ సంఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరారు. పేపర్ల లీక్ సంఘటనకు బాధ్యులైన మంత్రి కేటీఆర్‌ను భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన యువతకు లక్ష రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. యువత పేరు చెప్పుకొని రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం దోచుకుని తింటుందని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ యువత బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

నిరుద్యోగ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి అధ్యర్యంలో మిలియన్ మార్చ్ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి పాల్గొని వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాల తో ఆడుకుంటున్నారని, గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చి లీక్ చేసి ముఖ్యమంత్రి కుటుంబం పైసలు దండుకుంటున్నారన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ పదవ తరగతి పేపర్ లీక్ చేసాడని చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికలలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రూప్ 1 ఉద్యోగం పరీక్ష వ్రాసి నష్టపోయిన ప్రతి అభ్యర్థికి రూ.లక్ష పరిహారం ఇవ్వాలన్నారు. 15న వరంగల్ కాకతీయ క్రాస్ నుండు అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే నిరుద్యోగ మార్చ్ ర్యాలీన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతుల నిషిధర్ రెడ్డి. కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు పొలసాని తిరుపతి రావు. మండల ప్రధాన కార్యదర్శి పెండల రాజు కూరాకుల మల్లయ్య.చల్ల విక్రమ్. కిరణ్. రాకేష్. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





సింగరేణిలో బీఎంఎస్ జెండా ఎగరవేస్తాం : బీఎంఎస్

నవతెలంగాణ- కోల్ బెల్ట్

రానున్న సింగరేణి ఎన్నికలలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బి ఎం ఎస్) కాషాయ జెండా ఎగరడం ఖాయమని, టిబి జి ఎకేస్ అవినీతికి గోరి కట్టడం తథ్యమని ఆ సంఘం భూపాల పల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ అన్నారు. గురువారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని కేటికే 5వ గనిలో పర్యటించిన ఆయన కార్మికులతో మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు బిఆర్ఎస్- టీబీజీకేఎస్ లు ఏం న్యాయం చేశారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. సింగరేణికి నూతన బొగ్గు బాయిలు రాకుండా అడ్డుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని నిలదీశారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్ ను సింగరేణి అప్పగిస్తే ఎవరి బినామీగా మారిందో, కోయగూడెం బొగ్గు బ్లాక్ లో వేసిన టెండర్ ఎవరి బినామో, లిక్కర్ స్కామ్ అరవింద్ శరత్ చంద్ర



ఎవరి బినామో, వారికి కోయగూడెం బొగ్గు బ్లాక్ ఎలా వచ్చిందో అందరికి తెలుసునని, కార్మికులు, మేధావులు, లోకమంతా గమనిస్తున్నారని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఒరిస్సా లోని బొగ్గు బ్లాక్ కుల టెండర్లలో పాల్గొనటానికి 25 లక్షలు పెట్టి ఐదు టెండర్ ఫాములు కొంటె దానిని నిలువరించింది ఎవరో కార్మికులకు బిఆర్ఎస్- టీబీజీకేఎస సమాధానం చెప్పి తీరాలన్నారు. వారసత్వ ఉద్యోగాల పేరుతో టీబీజీకేస్ చేస్తున్న దందా, మెడికల్ బోర్డు లో జరుగుతున్న అవినీతి, కోల్ ఇండియాలో వలె సింగరేణి కార్మికులకు ఐటీ మాఫీ చేయకపోవడం, కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు రోజు వేతనం 935 రూపాయలు అయితే సింగరేణిలో 435 రూపాయలు కట్టిస్తూ శ్రమ దోపిడీ చేయడం, సింగరేణి కార్మికులు అహర్నిశలు శ్రమించి ఉత్పత్తి చేసిన బొగ్గు ట్రాన్స్కో, జెన్కో లకు సరపరా చేస్తే తిరిగి సంస్థకు డబ్బు చెల్లించకపోవడం, 2002లో సింగరేణిలో జాయింట్ యాక్షన్ కమిటీ పేరుతో 17 రోజు సమ్మె చేసి పోరాడి సాధించుకున్న 12/3 అగ్రిమెంట్ (కోల్ ఆక్టివిటి)బొగ్గు వెలికి తీసే పనులు పర్మినెంట్ కార్మికులే చేయాలనే అగ్రిమెంట్ ని విస్మరిస్తూ సింగరేణి బొగ్గు గనుల్లో ప్రైవేటు కాంట్రాక్టు వారితో బొగ్గు వెలికితీతకు అనుమతి ఎవరి పాపమని అన్నారు. పాపం పండే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. కార్మికులు అదును చూసి వాత పెడతారని బీఆర్ ఎస్- టిబిజికేఎస్లను హెచ్చరించారు. అనంతరం ఆయనకు నిరంతరం కార్మికులు గనుల్లో ఎదుర్కొంటున్న సమస్యలు ఏకరవు పెట్టారు. గనుల్లో అధికారుల నిర్లక్ష్యం వల్లే ఉత్పత్తిలో వెనుకబాటు జరుగుతుందని, యంత్రాలకు స్పేర్స్ (విడిబాగాలు) అందుబాటులో ఉండడం లేదని, బొగ్గు నింపటానికి ఖాళీలు సరిపడా లేవని అన్నారు. డిస్ట్రిక్ పని స్థలాల్లో పనులు మెరుగుపర్చడం లేదని, తదితర కార్మిక సమస్యలు పట్టించుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి బ్రాంచి నాయకులు,పని రమేష్ పిట్ కార్యదర్శి, నాయకులు అన్నం శ్రీనివాస్, దేవేందర్ , ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ -మహాముత్తారం

ఐకేపీ వీవోఏలను సెర్ప ఉద్యోగులుగా గుర్తించాలని వ్యకాస జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ అన్నారు. ఐకేపి వివోఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని కోరారు. గురువారం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని అన్నారు. 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య బీమా సౌకర్యం అర్హులైన వివో ఎ లను సిసిలుగా ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. సెర్ప్ నుండి ఐడి కార్డులు, గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని అన్నారు. వివోఏలు చేస్తున్న భవిష్యత్ పోరాటాలకు పూర్తి అండ దండలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జాడి వెంకటయ్య, సకినాల మల్లయ్య, మీర్జా నాజ్మ బేగం, పుష్పలత, గోస్కుల సత్యం, గాదసారయ్య, మల్లేష్, సాగర్, తొట్ల రాజేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



ధర్మరావుపేటలో బలగం చిత్ర ప్రదర్శన

నవతెలంగాణ-గణపురం

మండలం లోని ధర్మారావుపేట గ్రామంలో శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శన జరిగింది. గ్రామ ప్రజలు వారి కుటుంబాల బంధాలు ఒకరికి ఒకరు గుర్తు చేసుకుంటూ పాత జ్ఞాపకాలు నెమరువేసుకోవడం జరిగిందని కమిటీ నిర్వాహకులు ఆకుల సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మాట్ల ప్రేమ్ కుమార్, రౌతు అశోక్ మంతుర్తి భద్రయ్య ను గ్రామ ప్రజలు అభినందించారు.



కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ నాయకుడి చేరిక

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ సహకార సంఘం డైరెక్టర్ మోగురం పల్లి శంకరయ్య కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీ లో కండువా కప్పి పార్టీలోకి సీతక్క ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాము కుంట్ల భద్రయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు బొచ్చు అశోక్, పిఎసిఎస్ డైరెక్టర్ కొండల్ రెడ్డి,ఉప్ప సర్పంచ్ సాదు రాజు,మాజీ మండల అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్స్ అందజేత

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో ములుగు మండలంలోని వివిధ గ్రామాల నుండి కొత్తగూడ, గోవిందరావుపేట,వెంకటాపూర్, మంగపేట మండలాల నుండి విచ్చేసిన నిరుద్యోగ యువతకు గ్రూప్-2, గ్రూప్-4 స్టడీ మెటీరియల్స్ సుమారు 150 మందికి ప్రజా సేవకులు భూక్య దేవ్ సింగ్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవ్ సింగ్ మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో పుట్టిన ప్రతి బిడ్డకు సేవ చేయడానికి నా జీవితాన్ని అంకితం చేస్తానని అన్నారు. స్వార్థ రాజకీయాల కోసం వచ్చే నాయకులకు చదువుకున్న విద్యార్థులు బుద్ధి చెప్పాలని అన్నారు. నియోజకవర్గ ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు తన ఉద్యోగ జీవితానికి త్యాగం చేసి విద్యార్థులకు, యువకులకు, నిరుద్యోగులకు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకొచ్చానన్నారు. సేవా కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు తాను ఎమ్మెల్యేగా గెలుస్తే ప్రభుత్వ గౌరవితనాన్ని పేదల చదువుల కోసమే కేటాయిస్తానన్నారు. సొంత ఖర్చులతో ప్రతి నిరుద్యోగికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకుల కోసం అన్ని మండల కేంద్రాలలో ప్రత్యేక కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి ఉచిత శిక్షణ అందిస్తానని అన్నారు. కాగా రానున్న రోజులలో ఎమ్మెల్యేగా గెలుపొందాలని విద్యార్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి,రాజ్ కుమార్,దేవేందర్,సురేష్, రమేష్,వేణు,లతోపాటు దాదాపు 150 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు.



పీఆర్‌సీ కమిటీని ప్రకటించాలి : యూటీఎఫ్

నవతెలంగాణ-పాలకుర్తి

ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పిఆర్సి కమిటీని వెంటనే ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ మహిళ విభాగం ఉపాధ్యక్షు రాలు హేమలత కోరారు. యుటిఎఫ్ మండల అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య అధ్యక్షా టిఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ పెండింగ్ డీఎలు వెంటనే విడుదల చేయాలని, కోర్టు తుది తీర్పుకు లోబడి బదిలీలు, ప్రమోషన్లు, ఈ వేసవి సెలవులలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, ఆడిట్ కమిటీ సభ్యులు సాగ నరసయ్య, అకాడమిక్ సెల్ కన్వీనర్ తోట వెంకట్, మండల ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్, గంధసిరి ప్రసాద్, వై విజయరాణి,ఆర్ సరస్వతి, తమ్మి మధు, కష్ణవేణి,వీణ,సునీత, రాంప్రసాద్, నేతి కొండయ్య మరియ జత్రుత, తదితరులు పాల్గొన్నారు.



17న నిరుద్యోగ నిరాహార దీక్ష

వైయస్సార్ టీపి పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ విజయ్ నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 17న వైయస్సార్ టిపి ఆధ్వర్యంలో హైదరాబాదులో నిరుద్యోగ నిరాహార దీక్షను ఏర్పాటు చేశామని ఆ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ లాకావత్తు విజయ్ నాయక్ అన్నారు. గురువారం పాలకుర్తి మండల కేంద్రంలో ఆయన టి సేవ్ లోగో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ నాయక్ మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. టిఎస్పిఎస్సి చైర్మన్, కార్యదర్శి, బోర్డ్ సభ్యులు నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలి, లేదంటే రాష్ట్ర ప్రభుత్వం వారిని తొలగించి కొత్తవారిని నియమించిన తర్వాతే నియామకాలు చేపట్టాలని అన్నారు. ఉద్యోగ క్యాలెండరు ప్రకటించి నియమకాలు చేపట్టాలని.టీఎస్పీఎస్సీలో రిజిస్టర్ అయిన 33 లక్షల విద్యార్థిని, విద్యార్థులు లక్ష రూపాయల చొప్పున భతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఖాళీల మీద శ్వేత పత్రం విడుదల చేయాలని. కారకులైన వారిని కఠినంగా చుట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈనెల 17 న నిర్వహించే నిరుద్యోగ నిరాహార దీక్షకు ప్రతిపక్ష పార్టీలు, మేధావులు ప్రజాసంఘాలు విద్యార్థి సంఘాలు తెలంగాణ ఉద్యమకారులు ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజా నాయక్, భాస్కర్, సుమన్, వెంకటేష్, శ్రీనివాస్ యాదవ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



వృత్తి రక్షణకై నిరంతర పోరాటాలు చేయాలి

ఈనెల 29,30న రజక జిల్లా మహాసభలు

రజక వత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

రజక వత్తి రక్షణకై నిరంతర పోరాటాలు అవసరమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారపు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని రజక కమ్యూనిటీ భవనంలో నాయకులు పొన్న బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశానికి వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రజక వృత్తిదారుల సంఘం 23 సంవత్సరాలు పూర్తి చేసుకుని సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నదని, వృత్తిని కాపాడే క్రమంలో అనేక పోరాటాలు నిర్వహించిన రజక సోదరులు, పోరాటాల గడ్డ ఐలమ్మ స్ఫూర్తితో అనేక పోరాటాలు జరిపామని తెలిపారు. జిల్లా కేంద్రంలో రజక వృత్తి దారుల సమస్యల పరిష్కారానికి సంఘటితమై సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను ఈనెల 29,30 న జిల్లా కేంద్రంలో వైష్ణవి గార్డెన్ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. గతంలో రజకుల ఐక్య పోరాటాల ఫలితంగా అనేక విజయాలు సాధించి, ఉపాధి పేరిట అభివద్ధిలో ఉన్నామని అన్నారు. రాష్ట్ర మహాసభలకు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రజక వత్తిదారుల సంఘం నాయకులుఅక్కెనపల్లి అంజయ్య, పొన్న బిక్షపతి, పొన్న శ్రీనివాస్, ఉపేందర్, పొన్న రమేష్, రాజు, మచ్చ బిక్షపతి, సారంగపాణి, యాదగిరి, శివ, తదితరులు పాల్గొన్నారు.

మరో రైతాంగ పోరాటానికి సిద్ధం కావాలి

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-జనగామ



కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మరో రైతాంగ పోరాటానికి సిద్ధంకావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఎఐకెఎస్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అఖిల భారత కిసాన్ సభ జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రాష్ట్రంలో జిల్లాలో ప్రతి గ్రామంలో రైతు సంఘం జెండాలు ఆవిష్కరణ జరుగుతున్నాయని అన్నారు. 1936 ఏప్రిల్ 11న రాష్ట్రాల వారిగా ఉన్న సంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి దేశ వ్యాపిత పోరాటాలకు నాంది పలుకుతూ ఎఐకెఎస్ ఆవిర్భావించిందన్నారు. ఆ స్ఫూర్తితోనే జాతీయోద్యమంలో అనేక పోరాటాలు జరిగాయని అన్నారు. నాటి జమీందారీ విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించిందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, పశ్చిమబెంగాల్ లో తెభాగ పోరాటం, కేరళలో పున్నప్ర వాయిలార్ పోరాటం, మహారాష్ట్ర లో వర్లీ ఆదివాసీ పోరాటం వంటి చారిత్రాత్మక రైతు ఉద్యమాలకు అఖిల భారత కిసాన్ సభ నాయకత్వం వహించిందన్నారు. జాతీయోద్యమం తర్వాత ఈరోజు చారిత్రాత్మకమైన ఉద్యమం ఆ తరహాలో ఇప్పుడు మళ్ళీ జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి 3 వ్యవసాయ చట్టాలను వెనక్కి కొట్టగలిగిందని అన్నారు. ఇప్పుడు మలిదశ ఉద్యమానికి రైతాంగం సన్నద్ధం అవుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు కనీస మద్దతు ధరల చట్టం, రుణ మాఫీలపై ఇప్పటి దాక స్పష్టమైన నిర్ణయం ప్రకటించలేదని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లును మేము రైతు సంఘాలతో మాట్లాడకుండా పార్లమెంట్‌లో ప్రవేశపెట్ట మని చెప్పారని గుర్తు చేశారు. రైతు సంఘాలతో మాట్లాడకుండానే పార్లమెంట్‌లో విద్యుత్ సవరణ బిల్లును పెట్టారని అన్నారు. మరో వైపు సహకార వ్యవస్థ అనేది రైతాంగానికి గుండె కాయలాగా దేశంలో ఉందని అన్నారు. దానిని నిర్వీర్యం చేస్తూ వచ్చారని అన్నారు. రాష్ట్రాల పరిధిలో ఉన్నా దానికి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి అమిత్‌షాను మంత్రిగా చేసి రాష్ట్రాల పరిధిలో ఉన్న సహకార వ్యవస్థను తన గుప్పిట్లోకి తీసుకుంటుందని అన్నారు. ఎఐకెఎస్ ఆవిర్భావ స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంగ బీరయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జోగు ప్రకాష్, రాములు కోయల్ కార్ సాయి ప్రకాష్, కోయల్ కార్ కష్ణ అంజయ్య, వెంకటేష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ ,విద్యారంగ దిక్సూచి యుటిఎఫ్

నవతెలంగాణ-జనగామ

విద్యారంగ వికాసం, ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయంగా అధ్యయనం , అధ్యాపనం, సామాజిక స్పహ లక్ష్యాలుగా నిబద్ధతతతో రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దిక్సూచిగా పనిచేస్తుందని సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అన్నారు. ఐ యుటిఎఫ్ సంఘ 10 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయం లోగురువారం సంఘ సీనియర్ నాయకులు చల్లా శ్రీనివాస్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు. అనంతరం సంఘ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అనంతరం విద్యావిధానంలో మార్పుల కొరకు అనేక ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ ప్రభుత్వం సరైన రీతిలో స్పందించలేదని అన్నారు. నాణ్యమైన విద్య ,ఉచిత విద్య ఓసం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. విద్య ,వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని ,యూనివర్సిటలో ఖాళీలు భర్తీ చేసి ఉన్నత విద్యను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులు వెంటనే చేపట్టి ఖాళీలను డీఎస్సీ ద్వారా భర్తీచేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులను సన్నద్ధం చేస్తూ,ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి సంఘం నిరంతరం పాటుపడుతుందని అన్నారు. అనేక సమస్యలకు పరిష్కారం చూపుతూ విద్యా ,ఉపాధ్యాయులకు నష్టం చేసే సందర్భంలో ప్రభుత్వాన్ని సైతం నిలదీస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మదూరి వెంకటేష్ ,జిల్లా కమిటి సభ్యులు నాగరాజు,శ్రీనివాస్,కనకయ్య ,కష్ణ ,మహేష్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



నగదు బదిలీ చేపట్టాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

గొర్రెల పంపిణీకి బదులు నగదు బదిలీ చేపట్టాలని ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్యకు గురువారం వినతి పత్రం అందించారు. నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్, స్టేషన్ ఘనపూర్, జాఫర్ ఘడ్, రఘునాథ్ పల్లి, లింగాల ఘనపూర్ మండలాల్లోని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమిటి సభ్యులు, మండల అధ్యక్షులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను కలిసి తమ సమస్యలపై సీఎం కేసీఆర్ దష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు మోటే దేవేందర్, సాదం రమేష్ మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం రెండోవిడుత గొర్రెల పంపిణీ ప్రారంభం చేయడానికి సన్నాహాలు చేయడం అభిందనీయమన్నారు. గొల్లకురుమల ఆర్థికాభివృద్ధికి పంపిణీలో భాగంగా యూనిట్లలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. మధ్యదళారుల చేతిలో మోసపోకుండా ఉండాలంటే అక్రమాలకు తావులేకుండా లబ్దిదారులకు నగదు బదిలీ ప్రవేశపెట్టి గొల్లకురుమలకు నచ్చిన గొర్రెలు ఇష్టమొచ్చిన చోట కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండా వెంకటయ్య మేకల మల్లేష్, ఎక్కాల రాజబీరయ్య జపర్ గడ్ మండల కార్యదర్శి గొలుసుల కుమారస్వామి, జిల్లా కమిటి సభ్యులు బొల్ల రాజ్ కుమార్, చిల్పూర్ మండల అధ్యక్షులు బుయ్య రాజశేఖర్, కార్యదర్శి ఆవుల ప్రభాకర్, రఘునాథ్ పల్లి మండల కార్యదర్శి గద్ద రాజు, చిల్పూర్ మండల ఉపాధ్యక్షులు ఆపారదాపు రాజు, తదితరులు పాల్గొన్నారు.



బలియన్ వాలా బాగ్ దుర్ఘటనను విద్యార్థుల స్మరణ

నవతెలంగాణ - ములుగు

బరిగలపల్లి మండల ప్రజా పరిషత్‌లో ప్రధానోపాధ్యాయులు కొత్త పల్లి పోషన్న , సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్‌ల ఆధ్వర్యంలో గురువారం జలియన్ వాలా బాగ్ దుర్ఘటన ను స్మరించుకునే కార్యక్రమం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరిగ లత నర్సింగరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అంబేద్కర్ ని స్మరించుకుని నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోషన్న మాట్లాడుతూ 1919, ఎప్రిల్-13న జలియన్ వాలా బాగ్‌లో బ్రిటిష్ ప్రభుత్వం కాల్పులు జరిపిన దుర్ఘటన కారణంగా అనేక మంది అమాయకులు మరణించడం జరిగిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే నేడు ప్రజలు స్వేచ్ఛా, స్వాతంత్ర్యంతో హక్కులను సాధించుకుం టున్నామన్నారు. వారి 132 వ జయంతి సందర్భంగా మహణీయుల స్ఫూర్తితో భవిష్యత్‌లో రాణించాలన్నారు.అనంతరం సర్పంచ్ నర్సింగరావు మాట్లాడుతూ చరిత్రలో జరిగిన అనేక సంఘటనలు, దేశ నాయకుల చరిత్ర లను విద్యార్థులకు గుర్తు చేసుకునే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయులన్నారు. పదవీ విరమణ చేసిన ఆర్మీ సోల్జర్ వీరబోయిన రాజేందర్ పాల్గొని, ఇలా విద్యార్థుల కు దేశ నాయకుల జీవిత ఘట్టాలన చరిత్ర లో జరిగిన సంఘటనలను బోధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో,వైనాల గీత, ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు పవన్, అఖిల్, సురెందర్, రాజులు పాల్గొన్నారు.



తెలంగాణ పల్లెలకు 19 అవార్డులు

నవతెలంగాణ-దేవరుప్పుల

తెలంగాణ పల్లెలకు 19 జాతీయ అవార్డులు రావడం హర్షదాయకమని స్వరాష్ట్రంలో అభివృద్ధి చేసి చూపామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బస్వ సావిత్రి అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ హయంలోనే ప్రతి నెల గ్రామపంచాయతీల అభివద్ధి కోసం ప్రత్యేక నిధుల విడుదల,పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలు మారాయని,కేంద్రం నుండి రూపాయి ఇవ్వకపోయినా తెలంగాణకు 19 అవార్డులు ఎంపీపీ లు,ఎంపీటీసీలు,సర్పంచ్ లు, కార్యదర్శులు కీలక పాత్ర పోషించారని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి,జెడ్పి సీఈవో వసంత ,జడ్పిటిసి పల్లా భార్గవి సుందర్ రామిరెడ్డి,ఎంపీడీవో తాటి సురేష్ ,తాసిల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ట్రాక్టర్ బోల్తా యువకుడు మృతి

నవతెలంగాణ-మంగపేట

ట్రాక్టర్ ఇంజన్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం లోని మల్లూరులో గురువారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... మల్లూరు మెట్టుగుడెం కు చెందిన సాంబశివరావు గ్రామం లోని నవీన్ కు చెందిన ట్రాక్టర్ ఇంజన్ తీసుకొని ఇసుక లోడు తో దిగబడిన మరో ట్రాక్టర్‌ను లాగడానికి వెళ్తున్న క్రమంలో గ్రామంలోని చిడెం ముకుందం ఇంటి సమీపంలో బోల్తా పడింది. ఈ ఘటనలో సాంబశివరావు తీవ్రంగా గాయపడగా ట్రాక్టర్‌పై ఉన్న మరో బాబు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడ్డ సాంబ శివరావుని ఏటురునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి వైద్య అందిస్తుండగా మృతిచెందాడని తెలిపారు.

ఆంధ్రాలో ప్రమాదవశాత్తు మండల వాసి మృతి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఆంధ్రప్రదేశ్‌లో వరి కోత పనులపై మండలంలోని బస్సు రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కుక్క సావు ఆంజనేయులు(45) ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన ఆంధ్ర ప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం గొల్లపూడి గ్రామంలో చోటు చేసుకుంది. అక్కడ ఏజెంట్ కృష్ణ రావు ఇంటిలో గ్రామానికి చెందిన ముగ్గురుతో కలిసి ఉంటూ పరిసర గ్రామాల్లో వరి కోత మిషన్ నడుపుకుంటూ జీవిస్తున్నాడు. గురువారం బట్టలు ఉతుక్కునేందుకు సమీపంలోని ఎన్ఎస్పి సాగర్ కాలువ వద్దకెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడి మృతి చెందాడి. అతని మృతి పట్ల ఎటువంటి అనుమానాలు లేవని తన తమ్ముడి మృతదేహాన్ని అప్పగించాలని అక్కడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఘటనపై అక్కడి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రహదారులపై వరి ధాన్యం ఆరబోయొద్దు

నవతెలంగాణ-దేవరుప్పుల



వరి ధాన్యాన్ని ఆరబెట్టడానికి అందుబాటులో ఉన్న తార్ రోడ్డు, సిసి రోడ్డు లేదా జాతీయ రహదారులపై ఆరబోయొద్దని పాలకుర్తి సిఐ విశ్వేశర్ అన్నారు. గురువారం రైతులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. నిర్దేశించిన ప్రదేశం చూసుకొని కల్లాలను ఏర్పరచుకొని ఆ స్థలంలోనే ధాన్యాన్ని ఆరబోసుకోవాలని సూచించారు. వరి ధాన్యాన్ని రోడ్డు మీద ఆరబోయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి చాలా మంది వ్యక్తులు చనిపోయి సంబంధిత కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు గతంలో చూసామన్నారు. రైతులు పోలీసులు సూచనలను పాటించాలన్నారు.


'అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి'

బీఎస్పీ నాయకుడు కనుగురి వెంకటి

నవతెలంగాణ-పలిమెల



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం నుండి నూతనంగా ఏర్పడిన పలిమల మండలం లో 8 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఒక్క పంచాయితీలో కూడా మహనీయుడు అంబేద్కర్ విగ్రహం లేకపోవడం తో దళిత బహుజన అణగారిన వర్గాల యువత ఆ మహనీయుని జయంతి వేడుకల్లో ఎలా పాల్గొనాలో అర్ధం కాక సతమతం అవుతున్నారు . ఈక్రమంలో పలిమెల మండలానికి వెంటనే అంబేద్కర్ విగ్రహాన్ని ఎర్పాటు చేయాలని బీఎస్పీ నాయకుడు కనుగురి వెంకటి గురువారం కోరారు. మన హక్కుల కోసం రాత్రి పగలు నిద్ర హారాలు మాని అంటరానితనాన్ని రూపుమాపాలనే ఉద్దేశంతో రాజ్యాంగాన్ని రాసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. తన అస్తిత్వాన్ని వదిలి బార్య పిల్లలని కూడా లెక్క చెయ్యకుండా అన్ని కులాల హక్కుల గురించి కోట్లాడిన యోధుడు అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని, దేశ అభివృద్ధి కోసం పాటుపడిన నాయకుని విగ్రహాన్ని మండలంలో పర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.





అన్నారంలో శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో గురువారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య వేమునూరుసర్పంచి వేమునూరు రమాదేవి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్‌తో పాటు వార్డ్ మెంబర్లు, దళిత, గిరిజన ప్రజా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



అధికారమే లక్ష్యంగా పార్టీ కోసం పని చేయాలి

- ఏఐసీసీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

యూత్ కాంగ్రెస్ శ్రేణులు అధికారమే లక్ష్యంగా పార్టీ కోసం పని చేయాలనీ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భానోతు రవిచందర్ అధ్వర్యంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపు మేరకు ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు యూత్ జోడో బూత్ జోడో వన్ బూత్‌పై గురువారం యూత్ ప్రోగ్రాం ఇన్‌చార్జి రమేష్‌బాబు హాజరై యూత్ కాంగ్రెస్ నాయకులకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడారు. 1200మంది విద్యార్థుల త్యాగాల పునాదులపై గద్దె నెక్కినకేసీఆర్ ఒక్క ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. తెలంగాణ లో లీకేజీ పాలన కొనసాగుతుందని, లీకేజీ వెనుకాల ఉన్న వారిని కటినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో రోడ్లు,రైల్వే, ఎల్ఐసి వంటి అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్ని మోడి మిత్రులైన ఆదాని ,అంబానీలకు కట్టబెడుతున్నారన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ లో మోడీన ప్రశ్నిస్తే కక్ష సాధింపు చర్యలు చేపట్టారన్నారు. రాహుల్ గాంధీకి అండగా యూత్ కాంగ్రెస్ నాయకులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.

ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

వెంకటాపూర్ మండలంలోని పాలంపేటకు చెందిన బొమ్మ పూర్ణ చందర్ కు మంజూరైన రూ.60వేల విలువైన చెక్కును, రామాంజాపూర్ గ్రామానికి చెందిన గాదె నర్సయ్యకు రూ.12500, జవహర్ నగర్ గ్రామానికి చెందిన జమునకు రూ. 25000 చెక్కు, విరగాని సదానందంకు రూ.22500 చెక్కును ఎమ్మెల్యే సీతక్క తన క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట కిసాన్ సెల్ జిల్లాఅధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానో త్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్‌వాన్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు,సర్పంచ్ గండి కల్పన కుమార్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఈసర్ ఖాన్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేవంత్ యాదవ్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు కోటి,జిల్లా అధికార ప్రతినిధి వంశీ కృష్ణ, మాజీ జెడ్పీటీసీ బోళ్ల దేవేందర్, మాజీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ సాదు రాజు, తదితరులు ఉన్నారు.



బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ కొనసాగించాలి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతి ప్రక్రియను వెంటనే కొనసాగించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు రమేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పదవ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రఘుపతిరెడ్డి ఉద్యమ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ఐక్య ఉద్యమాలకు నాంది పలికిందని, ఉద్యోగ- ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్య వేదిక ఏర్పాటులో కీలక పాత్ర పోషించి పీఆర్సీ సాధన కోసం ఉద్యమం చేసిందని అన్నారు. మెరుగైన వేతన స్కేలు కోసం ప్రయత్నించిందని గుర్తు చేశారు. పండిట్-పిఈటీల పోస్టుల అప్‌గ్రేడేషన్ కొరకు ,ఉపాధ్యాయులకు పదోన్నతులు, పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం నిరంతరం పోరాటం చేస్తున్నదని అన్నారు. జీవో 317 అమలులో జరిగిన లోటుపాట్లను సరి చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పు కారణంగా ఉపాధ్యాయుల బదిలీలు- పదోన్నతుల ప్రక్రియ ఆగిపోయినందున ప్రక్రియను వేగవంతం చేసి ఈ వేసవి సెలవుల్లోనే ప్రక్రియను ముగించాలని విజ్ఞప్తి చేశారు. మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేయాలని, ఆయా పాఠశాలలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఎన్నో పోరాటాలు చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటవ తేదీన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రామ్ నాయక్ , సీనియర్ నాయకులు మల్లికార్జున్, తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ ఈశ్వరా చారి , నాయకులు సంపత్ ,రాజు ,సదయ్య ,వందన తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే గొప్పస్థాయికి ఎదిగిన అంబేద్కర్

- మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్



చదువుతోనే అంబేద్కర్ గొప్పస్థాయికి ఎదిగారని మాజీ డిప్యూటీ సీఎం , ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. గురువారం నియోజక వర్గ కేంద్రంలో అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున అంబేద్కర్ 125 అడుగుల ఎత్తు విగ్రహావిష్కరణకు తరలివెళ్ళే క్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఏర్పాటుకు రూ.146 కోట్ల 50 లక్ష ఖర్చు అవుతుందని,మొత్తంగా 11 ఎకరాల 8 గంటల విస్తీర్ణంలో అంబేద్కర్ గారి స్మృతి వనాన్ని నిర్మిస్తూ, రెండు ఎకరాల విస్తీర్ణంలో అంబేద్కర్ స్థూపం , పీఠం 125 అడుగుల విగ్రహం ఏర్పాటైందని అన్నారు. 791 టన్నుల ఉక్కు , 96 మెట్రిక్ టన్నుల ఇత్తడి ఉపయోగించి దేశీయ పరిజ్ఞానంతో నిర్మించడం జరిగిందని తెలిపారు. 1978 నుంచి నియో జకవర్గం 44 ఏండ్లుగా ఎస్సీ రిజర్వుడుగా ఉందని, 1996 వరకు నియోజక వర్గంలో ఎక్కడ కూడా అంబేద్కర్ విగ్రహాలు పెట్టబడలేదనీ అన్నారు. నాడు స్థానిక దళిత నాయకులందరం కలిసి ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన స్ఫూర్తిగా సీఎం కేసీఆర్ అలుపెరుగని పోరాట పటిమతో 36 రాజకీయ పార్టీలను ఒప్పించి, రాజ్యాంగం కల్పించిన అవకాశం మేరకు ఆర్టికల్-3 ద్వారా స్వరాష్ట్రాన్ని సాధించామన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి ఏకగ్రీవ ఆమోదమే గాకుండా, సచివాలయానికి అంబేడ్కర్ పేరుతో పాటు 125అడుగుల విగ్రహం ఏర్పాటు చరిత్రలో నిలుస్తాయని అన్నారు. రాజ్యాంగంలో దళితుల, నిమ్న వర్గాల బహుజనులకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్స్ కల్పించారని తెలిపారు. విద్యను వజ్రాయుధంగా మలుచుకుని ఆర్థిక స్వావలంబన సాధించడం, ఆత్మగౌరవంతో బ్రతకడానికి కృషి చేయడమే ఆయనకు సమర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు రేఖ, సుదర్శన్, జడ్పీటిసిలు బేబీ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్ , మేజర్ జీపి సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, బెల్లపు వెంకటస్వామి, గుర్రం రాజు , మల్లేష్, రాజు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ 10కే వాక్ ఫర్ సోషల్ జస్టిస్

- కుల వివక్షను అంతం చేద్దాం
- సామాజిక న్యాయాన్ని సాధిద్దాం
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

నవతెలంగాణ-సుబేదారి







సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏప్రిల్ ఆరవ తేదీ నుండి 14వ తేదీ వరకు సామాజిక వారోత్సవాలను సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం 10కె వాక్ ఫర్ సోషల్ జస్టిస్ నినాదంతో హనుమకొండ లోని గోపాల్ పూర్ నుండి ప్రారంభమైన పాదయాత్ర కాకతీయ యూనివర్సిటీ, నయీమ్ నగర్, పబ్లిక్ గార్డెన్, అంబేద్కర్ సెంటర్, నక్కలగుట్ట ,అదాలత్, సుబేదారి మీదుగా కలెక్టరేట్ వరకు వందలాది మందితో సామాజిక న్యాయం కోసం పాదయాత్ర నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నేడు తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటున్నదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలో అనేక సవరణలకు కోరుకుంటున్నదని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం నేడు కార్మిక వర్గంపై ఉందన్నారు. వాజ్ పాయ్ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో రాజ్యాంగాన్ని సమీక్షించేందుకు ఒక కమిషన్ నియమించారని, నేడు మోడీ ప్రభుత్వం రాజ్యాంగం పనికిరాదని నిర్వీర్య కుట్ర పన్నుతున్నారన్నారు. మనస్మృతిని రాజ్యాంగం స్థానంలో తీసుకొచ్చేందుకు బీజేపీ ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కార్మిక వర్గం ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక పోరాటాలు జమిలిగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకు కట్టబెడుతూ ప్రజాసంపదలను మోడీ ప్రభుత్వం లూటీ చేస్తుందని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని దుయ్యబట్టారు. జీవించే హక్కు మాట్లాడే స్వేచ్ఛ ప్రశ్నించే హక్కు లేకుండా మోడీ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తోందన్నారు. రాబోవు కాలంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. నేటికీ అంటరానితనం కుల వివక్ష పెద్ద ఎత్తున ఉందని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ గాదె ప్రభాకర్ రెడ్డి ,బొట్ల చక్రపాణి ,వేల్పుల సారంగపాణి ,మెట్టు రవి ,వుల్ల అశోక్, బొల్లారం సంపత్, బి మహేష్ ,ఎన్ రజిత,ఎన్ కుమార్ ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వి వీరన్న, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్ దీప పాల్గొన్నారు.

దేశాన్ని రక్షించుకుందాం : సీఐటీయూ

జనగామ : జనగామ: దేశాన్ని రక్షించుకుందాం రాజ్యాంగాన్ని కాపాడుకుందాం సామాజిక అసమానతలు లేని సమాజం కోసం పోరాడుదామని నినదిస్తూ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైల్వే స్టేషన్ నుండి కలెక్టరేట్ వరకు సామాజిక న్యాయ పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో మన్సూర్ కి అందజేశారు. జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 6 నుండి 14వ తేదీ వరకు సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణదీవే వర్ధంతి నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సామాజిక న్యాయం, భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం, కుల వివక్షత నిర్మూలన కోసం, మనుషులంతా సమానం,అంటరానితనం నిర్మూలన కోసం, ప్రభుత్వ రంగాల పరిరక్షణ కోసం, కనీస వేతనాలు అమలు కోసం, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, రిజర్వేషన్ల సాధన కోసం ఈ పాదయాత్ర నిర్వహించామన్నారు. సామాజిక న్యాయం, సంపద, విద్య వైద్యం అనేక రంగాల్లో సమభాగాల్లో ఉండాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ఉపాధి అందరికీ లభించాలని, చట్టాలు పాలకుల వరకే పరిమితం కాకుండా ప్రజలందరికీ ఉపయోగపడాలన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక హక్కుల సాధన కోసమే సీఐటీయూ పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ జిల్లా కోశాధికారి సుంచు విజయేందర్, జిల్లా ఉపాధ్యక్షులు అన్నేబోయిన రాజు, జిల్లా సహాయ కార్యదర్శులు చిట్యాల సోమన్న, కోడెపాక యాకయ్య జిల్లా నాయకులు పొదల నాగరాజు, వడ్డేపల్లి బ్లెస్సింగ్ టన్, బూడిది ప్రశాంత్, బైరగోని బాలరాజు గౌడ్ కడారి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం పాదయాత్ర

తాడ్వాయి : బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి, మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బీజీ రనదివే వర్ధంతి సందర్భంగా ఏప్రిల్ 6 నుండి 14 వరకు జరుగు సామాజిక న్యాయ వారోత్సవాలు జరుపాలనే సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాటాపూర్‌లో గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ పాదయాత్ర నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండి దావుద్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సామాజిక న్యాయం, భారత రాజ్యాంగం పరిరక్షణ, కుల వివక్షత నిర్మూలన, తదితర వాటికోసం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మతం పేరుతో ప్రజలు, కార్మికుల్లో చిచ్చు పెడుతున్నదని, దళితులు గిరిజనులు, మైనార్టీలు, మహిళలపై విచ్చలవిడిగా దాడులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దళిత, గిరిజన బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు బిజెపి గండి కొడుతున్నదని తెలిపారు. నూతన విద్యా విధానం పేరుతో మను వాద సిద్ధాంతాన్ని విద్యా విధానంలోకి చొప్పించి అమలు చేస్తుందని అన్నాడు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చివేస్తున్నారని తెలిపారు. ఈ దుర్మార్గ విధానాలను ప్రతిఘటిస్తున్న ప్రజలు కార్మికులు, ఐక్యం కాకుండా మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నదన్నారు. అన్ని రకాల దోపిడీల నుండి సంపూర్ణ విముక్తి కోసం సీఐటీయూ పోరాటం చేస్తుందని అన్నారు. గిరిజన సంఘం జిల్లా నాయకులు దుగ్గి చిరంజీవి, సీఐటీయూ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు చిట్టినేని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నామని శంకర్, సత్యానారాయణ, నర్సింగ రావు, సమ్మక్క, రమా దేవి, సుధా రాణి, ఎట్టి నరేష్, నిర్మల, కష్ట, కవిత, యాకయ్య పాల్గొన్నారు.

ఆన్‌లైన్ గేమ్స్ బెట్టింగ్ గ్యాంగ్ అరెస్ట్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ఆన్‌లైన్ గేమ్స్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఆరుగురు సభ్యులు గల ముఠాను మిల్స్‌కాలనీ పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం ఈ మేరకు పోలీసు కమిషనరేట్‌లో సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి ఈ కేసు వివరాలను వివరించారు. నిందితుల నుండి రూ.10 లక్షల విలువైన మూడు ల్యాప్ టాప్‌లు, 13 సెల్‌ఫోన్లు, రూ.1.90 లక్షల నగదు, ఒక ద్విచక్ర వాహనం, వివిధ బ్యాంకుల డెబిట్, క్రెడిట్ కార్డులు, చెక్కు బుక్కులను స్వాధీనం చేసుకున్నారు. ఛత్తీస్‌ఘడ్ రాయ్‌చూర్‌కు చెందిన పఠాన్‌షా (23), పటాన్ ఖాసింఖాన్ (28), ఒడిషాకు చెందిన చాందిని నాగ్ (27),తోపాటు సయ్యద్ సల్మాబేగ్ (26), ఖమ్మానికి చెందిన మొగల్ మున్నా (19), గుంజ కళ్యాణ్ (20) ముఠాగా ఏర్పడి సులభంగా డబ్బు సంపాదించాలనుకొని ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా బెట్టింగ్‌ను ప్రారంభించార న్నారు. ఆన్‌లైన్‌లోనే ఈ ముఠా ముందుగా కొంత మొత్తంలో డబ్బు డిపాజిట్ చేయాల్సి వుంటుంద న్నారు. డబ్బును డిపాజిట్ చేసిన వ్యక్తులకు ఈ బెట్టింగ్‌నిర్వాహకులు యూజర్ నేమ్‌తోపాటు పాస్ వర్డ్ ఇస్తారన్నారు. దీని ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యవహారం కొనసాగుతుందని చెప్పారు. గత కొద్ది రోజుల క్రితం ఇండియన్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం కావడంతో ఈ బెట్టింగ్ ముఠా ఐపిఎల్ క్రికెట్‌పై జోరుగా బెట్టింగ్ నిర్వహించిందన్నారు. అందులో గెలిచిన వారికి రెండింతల డబ్బును అందచేసేవారన్నారు. ఈ ముఠా గతంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కూడా బెట్టింగ్ నిర్వహించిందన్నారు. వరంగల్ ఓసిటి కేంద్రంగా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లుగా సమాచారం రావడంతో మిల్స్ కాలనీ పోలీసులు బుధవారం సాయంత్రం బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో మిల్స్ కాలనీ పోలీసులు బుధవారం సాయంత్రం బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇంటిపై దాడి చేసి ఈ ముఠాను అదుపులోకి తీసుకొని వారి నుండి ల్యాప్‌టాప్‌లు, డబ్బులు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన వరంగల్ ఎసిపి బోనాల కిషన్, మిల్స్ కాలనీ, సైబర్ క్రైమ్స్ ఇన్స్‌పెక్టర్లు ముస్కా శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, సైబర్ క్రైమ్ ఏఏఓ ప్రశాంత్, మిల్స్ కాలనీ ఎస్సై కుమార్, ఎఎస్సై స్వరూప, కానిస్టేబుళ్లు భావుసింగ్, వీరన్న, హోంగార్డు నాగేశ్వర్‌రావును డిసిపి అభినందించారు.



పెండింగ్ తునికాకు బోనస్ చెల్లించాకే
ఆకు సేకరణ చేపట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- వాజేడు

రాష్ట్రవ్యాప్తంగా తునికాకు కార్మికులకు 2016 నుంచి 2021 వరకు 200 కోట్ల రూపాయలు బోనస్ పెండింగ్ ఉందని, పెండింగ్ డబ్బులు తునికాకు కార్మికులకు చెల్లించిన తరువాతే ఆకు సేకరణ చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం వాజేడు మండల కేంద్రంలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడారు. తునికాకు కార్మికులు మండుటెండను సైతం లెక్కచేయకుండా చెమటోడ్చి సేకరించిన తునికాకుకు కాంట్రాక్టులు ఇచ్చే డబ్బులు మాత్రమే చెల్లించి ప్రభుత్వం నుంచి ఇవ్వాల్సిన బోనస్ పెండింగ్ పెట్టారన్నారు. 2016 నుంచి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని కార్మికులకు రావాల్సిన రూ.200 కోట్లు ఫారెస్ట్ అధికారుల వద్ద పెట్టుకొని చోద్యం చూస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం సహకారంతో బోనస్ డబ్బులు మంజూరు చేసుకున్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు మాత్రం చెల్లింపులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తిగా చెల్లిస్తామని సిసిఫ్ హామీ ఇచ్చినప్పటికీ ఏప్రిల్ వచ్చినా ఇప్పటివరకు ఎక్కడ కూడా చెల్లింపులు చేపట్టలేదని అన్నారు. బోనస్ చెల్లించకుండానే తునికాకు సేకరణకు మళ్లీ సిద్ధమవుతున్నారని, ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వం ఇంకెంతకాలం పెండింగ్లో పెడతారని బోనస్ చెల్లించకుండా తునికాకు సేకరణ చేపట్టాలని చూస్తే ప్రతిఘటిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కష్టారెడ్డి,జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి,జిల్లా నాయకులు దబ్బకట్ల లక్ష్మయ్య,పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు బచ్చల కష్ణబాబు, జజ్జరి దామోదర్, బచ్చల సౌమ్య,వాదం పోతురాజు, ఆదినారాయణ,రామయ్య , కౌసల్య, సీత,కుమారి,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్ర

నవతెలంగాణ- కోల్‌బెల్ట్/భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పలు కాలనీలలో గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మహనీయుల జయంతుల మాసం సందర్భంగా వారి ఆశయాల ప్రచారం కోసం పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్ర బైకు ర్యాలీ ఈనెల ఆరవ తేదీన కాటారం మండల కేంద్రంలో ప్రారంభమై మహాదేవపూర్ మహాముత్తారం, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, చిట్యాల, రేగొండ, ఘనపూర్ మండల కేంద్రాల వివిధ గ్రామాల మీదుగా గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొనసాగింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ మాట్లాడుతూ... సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ, ఆర్థిక అసమానత్వం రూపుమాపడానికి మహనీయులు జగ్జీవన్ రామ్, జ్యోతిబా పూలే, అంబేద్కర్ పోరాటాలు చేశారన్నారు. నేటికీ మహనీయులు కలలు కన్న సమసమాజం సిద్ధించక పోగా అణిచివేత దాడులు పెరుగుతున్నాయన్నారు. రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ హక్కులన్నీ హరించి వేస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని మనువాద శక్తులు కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాల కొనసాగింపుగా రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అన్నారు. నేటి ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు రంగానికి దారాధత్తం చేస్తూ, దళిత,బడుగు, బలహీన వర్గాలకు విద్యా,ఉద్యోగ, ఉపాధి లను దూరం చేస్తున్నాయని దుయ్యబట్టారు. రిజర్వేషన్లను సరైన రీతిలో అమలు చేయకుండా అగ్రవర్ణాలకు అవకాశాలు, అధికారాలు కట్టబెడుతూ...అత్యధికంగా ఉన్న జనాభాకు రిజర్వేషన్ ఫలాలు అందని ద్రాక్షాలా నేటి పాలకులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో జరిగే రక్తదాన సేవా కార్యక్రమం చేపడుతున్నామన్నారు. నాయకులు, కార్యకర్తలు, సామాజిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్ , నాయకులు శ్రీధర్, మహేష్, రాజేందర్, రాజు, సదన్న, సారన్న శ్రీనివాస్, రమేష్, మల్లేష్, నరసన్న పుల్ల సజన్ తదితరులు పాల్గొన్నారు..

బ్రాహ్మణీయ పాలనలో అంబేద్కర్‌ను బీసీలు దోషిగా చూసిండ్రు

- కొమురంబీం విగ్రహాన్నిపోలీస్‌స్టేషన్‌లో పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దే
- అంబేద్కర్ విగ్రహావిష్కరణలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



నాడు బ్రాహ్మణీయ పాలనలో వారు చెప్పిన మాటలు విని బీఆర్ అంబేద్కర్‌ను బీసీలు దోషిగా చూశారని, బీసీలకు అంబేద్కర్ ద్రోహం చేసిండని చెప్పితే నమ్మారని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ వివరించారు. మహదేవ్‌పూర్ మండలం పల్గుల గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి ఆయన గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. భవిష్యత్‌తరాల కోసం నాడు ఎంతోమంది మహనీయులు పోరాటం చేశారని, అనేక త్యాగాలు చేశారని గుర్తు చేశారు. అనేక వాస్తవ విషయాలు తెలుసుకోకపోవడానికి బ్రాహ్మణీయ పాలన కారణం కాదా అని అన్నారు. నాడు కాంగ్రెస్ హయాంలో ఇక్కడ ఎమ్మెల్యే అధికారంలో ఉండి మంథనిలో దళిత బిడ్డ ఎంపీ సుగుణకుమారి అంబేద్కర్ విగ్రహాన్నిఏర్పాటు చేస్తే ఆవిష్కరణకు 144సెక్షన్ విధించిన చరిత్ర ఉందని అన్నారు. కాటారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు రాకుండా 144సెక్షన్ అమలు చేశారని గుర్తు చేశారు. మహదేవ్‌పూర్, మహాము త్తారంలో కొమురం భీం విగ్రహం పెట్టకుండా అడ్డుకు న్నారని అన్నారు. నాడు విగ్రహావిష్కరణకు వచ్చి కవితక్కను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కొమురం భీం విగ్రహాన్ని పోలీస్‌స్టేషన్‌లో పెట్టించిన ఘనత కాంగ్రెస్ పాలకులకే దక్కిందన్నారు. బీసీ బిడ్డగా తాను ఎమ్మెల్యేగా అయిన తర్వాత నియోజకవర్గంలో మహనీయుల విగ్రహాలను నెలకొల్పి వారి చరిత్రను చాటి చెప్తున్నానని అన్నారు. అంబేద్కర్, పూలే లాంటి మహనీయుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. బీసీలు ఎస్సీలు కలిసి విగ్రహ ఆవిష్కరణ చేసుకోవడం అభినందనీయమని అన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితోనే రాష్ట్ర అభివృద్ధి

అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే నాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, అన్ని రంగాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయని భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ అన్నారు. రాజ్యాంగం ద్వారానే తనతో పాటు ఎంతో మంది అనేక పదవుల్లో ఉన్నారని గుర్తు చేశారు. గిరిజన బిడ్డ ద్రౌపతి ముర్మును దేశ ప్రధానిగా చేసిన రాజ్యాంగం ఎంతో గొప్పదన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున 125అడుగుల బారీ విగ్రహాన్ని ఆవిష్కరించు కోబోతున్నామని చెప్పారు. మహనీయుల చరిత్ర తెలుసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎంపీపీ రాణి బాయ్, జెడ్పిటిసి గూడాల అరుణ, అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, సర్పంచ్ మానం లసమయ్య, ఉపసర్పంచ్ మచ్చ వెంకటేష్ అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు వడ్లకొండ సమ్మయ్య, ఉపాధ్యక్షులు నిట్టూర్ శంకరయ్య, పోతల శ్యామ్, సర్పంచ్ శ్రీపతి బాబు, మంథని నియోజకవర్గ బీసీ మహిళా అధ్యక్షురాలు గీత గీతా బాయ్,పలిమెల అధ్యక్షులుజవ్వాజి తిరుపతి, కాళేశ్వరం ఎంపీటీసీ మమత నాగరాజు, సర్పంచ్ వసంతం మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



టైం టేబుల్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలి

- డీసీఈబీ సెక్రెటరీ చంద్రశేఖర్

నవతెలంగాణ-చిట్యాల

టైం టేబుల్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలని టిసి సెక్రెటరీ ఓ చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని ఆదర్శ పాఠశాల, కాకతీయ హై స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా డీసీఈబీ సెక్రెటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ టైం టేబుల్ ప్రకారంగా పరీక్షలు నిర్వహించాలని, రోజువారిగా సబ్జెక్టును పరిశీలించి విద్యార్థులకు అందజేయాలన్నారు. సమయ పాలన పాటించాలని, ఎలాంటి అవకతవకలకు తావు ఇవ్వరాదని తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్య రీతిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అవకతవకలు జరిగితే హెడ్మాస్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రైవేటు స్కూలు అయితే పాఠశాల అనుమతి రద్దు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య ప్రిన్సిపాల్ శేఖర్, ప్రధానోపాధ్యాయులు ఎస్.రఘుపతి, రాజు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.